ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం 23.07.2025 | సంపుటి :12 సంచిక : 04 | పేజీలు :12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370

సామాన్యుని స్వరం




తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

## ఉపరాష్ట్రపతి రాజీనామాపై అనుమానాలు

**ధన్‌ఖడ్ అనూహ్య నిర్ణయంపై ఏవో లోతైన కారణాలుండొచ్చు : కాంగ్రెస్**

**కేంద్రం పూర్తి క్లారిటీ ఇవ్వాలి..ఆప్ డిమాండ్**



న్యూఢిల్లీ(జనంసాక్షి): ఉపరాష్ట్రపతిపదవికి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాపై రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఎవరికి తోచిన విధంగా వారు విశ్లేషణలు చేస్తున్నారు. ఇంత సడన్‌గా ఎందుకు రాజీనామా నిర్ణయం తీసుకున్నారని ఆరా తీస్తున్నారు. ధన్‌ఖడ్ అనూహ్య రాజీనామాపై ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ అనుమానాలు వ్యక్తం చేసింది. అనారోగ్య కారణాలతో వైదొలుగుతున్నట్లు ఆయన చెప్పినప్పటికీ.. అది కారణం కాకపోవచ్చని ఆ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఈ మేరకు మిగతా 3లో..

### ధన్‌ఖడ్ రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం

- ఆయురారోగ్యాలతో ఉండాలని మోదీ ఆకాంక్ష
- రాష్ట్రపతిని కలిసిన డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్
- మర్యాదపూర్వక భేటీ అంటూ ప్రకటన విడుదల

వార్త 2 లో

**సంక్షేమ పథకాలను అర్హులకు చేర్చే**

## బాధ్యత కలెక్టర్లదే..

**ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరేలా కృషి చేయాలి**

- అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు పేదలకు చేరాలి
- పథకాల ఫలితాలు అందేలా క్షేత్రస్థాయి చర్యలు
- కలెక్టర్లకు మంత్రులు పొంగులేటి, పొన్నం, అడ్లూరి ఆదేశం

హైదరాబాద్(జనంసాక్షి):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలని, ఆయా సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం ఉదయం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు,కార్యదర్శులు, విభాగాధిపతులతో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, వివిధ రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వనమహోత్సవంలో మొక్కలు నాటడం, మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై సమీక్ష చేశారు. రాష్ట్ర మంత్రులు మిగతా 2లో..



### చేసిన పనులను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించాలి

- కొండంత చేసినా.. గోరంత చెప్పుకోలేకపోతున్నాం
- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- పెద్దఎత్తున కార్యక్రమాలపై ప్రచారం చేయాలి
- సమాచారశాఖ అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష

2 లో




## పహల్గాంపై అట్టుడికిన పార్లమెంట్

వర్షాకాల పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఉభయసభల్లో పలు అంశాలపై చర్చకు నిరాకరిస్తున్న కేంద్రం తీరుకు నిరసనగా పార్లమెంట్‌భవనం ఎదుట ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసనలకు దిగిన విపక్ష ఎంపీలు

- చర్చకు విపక్షాల పట్టు
- కొనసాగిన వాయిదాల పర్వం
- ఉభయసభలు నేటికి వాయిదా
- పార్లమెంట్ భవనం ఎదుట విపక్ష ఎంపీల నిరసన

న్యూఢిల్లీ(జనంసాక్షి):పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా రెండోరోజూ ఎలాంటి చర్చ లేకుండా తుడిచిపెట్టుకుపోయాయి. బీహార్ లో కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివ్యూ పేరుతో ఓటర్ల జాబితాను సవరిస్తుండటాన్ని వ్యతిరేకిస్తూ ప్రతి పక్షాలు ఆందోళన చేస్తున్నాయి. లోక్‌సభలో, రాజ్యసభలో ప్రతిపక్ష ఎంపీలు ఎస్‌ఐఆర్‌కు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. పరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీప్ దధ్ఖర్ ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేసిన తర్వాత మిగతా 2లో..





### టెట్ ఫలితాలు విడుదల

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ ఫలితాలు రిలీజ్ అయ్యాయి. విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా సచివాలయంలో ఫలితాలను విడుదల చేశారు. జూన్ 18 నుంచి మిగతా 2లో..

### తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన దాశరథి

- తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అక్షరాన్ని ఆయుధంగా మలిచిన మహానుభావుడు
- కవి, దాశరథి కృష్ణమాచార్య శత జయంతి సందర్భంగా సీఎం రేవంత్, కేసీఆర్ తదితరుల నివాళులు

2 లో



### నాలుగు జిల్లాలకు రెడ్ అలర్ట్

- మరికొన్ని ప్రాంతాలకు ఆరెంజ్ హెచ్చరికలు
- తెలంగాణలో మూడు రోజుల పాటు భారీ వర్షాలు

హైదరాబాద్(జనంసాక్షి):రాష్ట్రంలో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఇవాళ రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులు, ఈదురు గాలులతో కూడిన అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సంచాలకులు డా.నాగరత్న తెలిపారు. ఇవాళ కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి జిల్లాల్లో అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు వాతావరణ శాఖ సంచాలకులు డాక్టర్ మిగతా 2లో..

### బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌ది మోసపూరిత వైఖరి

- కులగణన, ఆర్డినెన్స్ నాటకాలు ఆడుతోంది
- ఆమోదం పొందదని తెలిసీ కూడా బీసీలను మోసం చేస్తోంది
- ఇప్పుడు కోర్టుల పేరుతో తప్పించుకోవడానికి రంగం సిద్ధం చేస్తోంది
- మీడియా సమావేశంలో భారాస నేత కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్(జనంసాక్షి): బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్‌ది మోసపూరిత వైఖరి అని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. కులగణన, ఆర్డినెన్స్ పేరిట బీసీలను ఆ పార్టీ మోసం చేస్తోందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పట్ల కాంగ్రెస్ తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. "బీసీలను మోసం చేసేందుకే స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామంటోంది. బీసీల సంఖ్య తగ్గించి చూపడంలోనే కాంగ్రెస్ దురుద్దేశం తెలుస్తోంది. చట్టం ఆమోదం పొందదని తెలిసీ.. బీసీలను మోసం చేస్తోంది. ఇప్పుడు కోర్టుల పేరుతో తప్పించుకోవడానికి రంగం మిగతా 2లో..



**బీసీ 42% రిజర్వేషన్లకు**

## సహకరించండి

- చేతకాకపోతే భాజపా ఎంపీలు రాజీనామా చేయండి
- రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం వెనకడుగు వేయదు




- ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోనేందుకు సిద్ధం
- అవసరమైతే న్యాయపోరాటానికి కూడా వెనకాడం
- కేంద్రం దీనిని వెంటనే ఆమోదించి చిత్తశుద్ధి చాటాలి
- రామచంద్రరావు లీగల్ నోటీసులకు జడిసేది లేదు
- మీడియాతో డిప్యూటీ సీఎం సిఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్(జనంసాక్షి):బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై న్యాయపరమైన సమస్యలు వస్తే ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలంగాణ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. కులగణన సర్వే ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. సచివాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. బిసి రిజర్వేషన్లలో వెనక్కి పోయే ప్రసక్తి లేదని అన్నారు. కులగణన అవసరం లేదని భాజపా మొదట మాట్లాడింది. తెలంగాణ ప్రభుత్వం, రాహుల్ గాంధీ ఒత్తిడితో జనగణనలో కులగణన చేరుస్తామని ప్రధాని మోదీ ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది. ఈ బిల్లుకు పార్లమెంట్‌లో అన్ని పార్టీల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తాం. కులగణనను క్యాబినెట్‌లో, శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదించాం. అసెంబ్లీలో మద్దతు తెలిపిన పార్టీలు పార్లమెంట్‌లోనూ మద్దతు తెలపాలి. ఆర్డినెన్స్ గవర్నర్ ఆమోదం పొందగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ముందుకెళ్తాం అని అన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. గవర్నర్ ఆర్డినెన్స్ జారీ చేయగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ముందకెళ్తామని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో కొన్ని పార్టీలు మిగతా 2లో..

### మొదటి నుంచీ బీజేపీది బీసీ వ్యతిరేక వైఖరే..

- రిజర్వేషన్లు అసాధ్యం అనడం ఆ పార్టీ అసలు స్వరూపాన్ని బయటపెడుతోంది
- అందుకే వ్యతిరేకిస్తోంది మంత్రి పొన్నం ప్రభాకర్

వార్త 2 లో

### బీసీ రిజర్వేషన్లకు కాంగ్రెస్, భాజపా మోకాలడ్డు

మతం రంగు పులిమి బిల్లును కేంద్రం ప్రభుత్వం రాష్ట్రపతి వద్దకు పంపలేదు:కవిత

వార్త 12 లో

**ఒక్క ఏడాదిలో**

## రూ.22,845 కోట్లు కాజేశారు



**రోజు రోజుకీ రెచ్చిపోతున్న సైబర్ నేరగాళ్లు**

- ప్రభుత్వాలు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నా కొత్త పంథాలో సొమ్ము కొల్లగొడుతున్న వైనం
- మోసపోయిన వారిలో ఫిర్యాదు చేసేది కొందరే..
- మౌనంగా ఉన్న బాధితులు వేల సంఖ్యలోనే..

*న్యూఢిల్లీ(జనంసాక్షి): సైబర్ నేరాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ప్రభుత్వాలు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నా.. మరోవైపు కొత్త పంథాలో సైబర్ నేరగాళ్లు అమాయకులను మోసం చేస్తున్నారు. అలా గతేడాది (2024) కాలంలో దేశవ్యాప్తంగా ప్రజలు రూ. 22,845.73 కోట్లను సైబర్ నేరగాళ్లు కొళ్లగొట్టారని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే ఈ మొత్తం ఇది దాదాపు 206 శాతం పెరిగింది. "నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ సిటిజన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్ రిపోర్టింగ్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ప్రకారం.. దేశవ్యాప్తంగా 2024లో సైబర్ మోసాల కారణంగా ప్రజలు రూ. 22,845.73 కోట్లు నష్టపోయారు. 2023లో ఈ నష్టం రూ. 7,465.18 కోట్లుగా ఉంది" అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మంగళవారం* మిగతా 2లో..

### ఎగిరే యుద్ధ ట్యాంకులు

- భారత సైన్యం అమ్ములపొదిలో చేరిన సరికొత్త అస్త్రాలు
- హిండన్ ఎయిర్‌బేస్‌కు చేరుకున్న అత్యాధునిక ఏహెచ్-64ఈ అపాచీ హెలికాప్టర్లు
- జోధ్‌పూర్ స్థావరంలో మోహరించనున్న ఇండియన్ ఆర్మీ




### భారత ఆర్థిక వ్యవస్థను కూల్చేస్తాం

- రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటే ఊరుకునేది లేదు
- చైనా, బ్రెజిల్ వంటి దేశాలకు కూడా ఇదే పరిస్థితి
- అమెరికా సెనేటర్ వార్నింగ్



వాషింగ్టన్(జనంసాక్షి):ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యాను ఆర్థికంగా దెబ్బకొట్టేందుకు అమెరికా ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. ఇందులో భాగంగా అమెరికా కాంగ్రెస్ (పార్లమెంటు) సభ్యుడు లిండ్సే గ్రాహం భారత్, చైనాతో పాటు ఇతర దేశాలకు హెచ్చరికలు జారీ చేశారు.ధర తక్కువగా ఉందని రష్యా వద్ద క్రూడాయిల్‌ను కొనుగోలు చేయాలని చూస్తే మీ ఆర్థిక వ్యవస్థను నిట్ట నిలువునా కూల్చేస్తామని ఆయా దేశాలకు వార్నింగ్ ఇచ్చారు.ఇంతకు ముందు గ్రాహం రష్యా నుంచి మిగతా 2లో..

### భారతీయులకు ఇంధన భద్రత కల్పించి తీరుతాం

- మా ప్రజల అవసరాలే ముఖ్యం
- ఏమేం చేయాలో అన్నీ చేస్తాం
- బెదిరింపులకు భయపడేది లేదు
- ఈయూ ఆంక్షలపై కేంద్రం ప్రకటన



న్యూఢిల్లీ(జనంసాక్షి):రష్యా నుంచి ముడి చమురును కొనుగోలు చేయడంతో పశ్చిమ దేశాలు ఒత్తిడి పెంచుతున్న వేళ భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రి కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశ ఇంధన అవసరాలే కేంద్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్య అంశమని ఆయన స్పష్టం చేశారు. ఇందుకోసం ఏమేం చేయాలో అవన్నీ తప్పకుండా చేస్తామని తేల్చి చెప్పారు. దేశ ప్రజలకు ఇంధన భద్రతను కల్పించి తీరుతామన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జులై 23 నుంచి 26 వరకు మిగతా 2లో..

### బిల్లుల పెండింగ్‌పై గవర్నర్, రాష్ట్రపతికి కోర్టులు గడువు విధించొచ్చా?

- అభిప్రాయాలు తెలియజేయండి
- కేంద్ర, రాష్ట్రాలకు సుప్రీం నోటీసులు

న్యూఢిల్లీ(జనంసాక్షి):శాసనసభలు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు, రాష్ట్రపతి నిర్దిష్ట గడువులోగా ఆమోదించాలంటూ కోర్టులు వారిని నిర్దేశించవచ్చా అనే అంశంపై మంగళవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. దీనిపై అభిప్రాయాలు తెలియజేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అత్యున్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది.ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ మిగతా 9లో..



జనంసాక్షి www.janamsakshi.org | బుధవారం 23.07.2025

## పహల్గాంపై అట్టుకుడిన పార్లమెంట్

మరు సటి రోజు పార్లమెంట్ సమావేశాల్లో గందరగోళం నెలకొంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుగుతున్న సమయంలో ఉపాధ్యక్షుడు జగదీప్ ధంఖర్ రాజీనామాపై కాంగ్రెస్ నేతలు, బీజేపీ ఎంపీలపై ఆరోపణలు గుప్పించారు. సోమవారం పార్లమెంట్‌లో జరిగిన సీన్ మళ్లీ రెండో రోజు రిపీట్ అయింది. వాయిదా తీర్మానాలపై చర్చకు విపక్ష సభ్యులు పట్టుబట్టారు. అయితే స్పీకర్, చైర్మన్ సభలను వాయిదా వేస్తూ వచ్చారు. సభలో బయట సభ్యులు నిరసనకు దిగడంతో ఉభయసభలు రేపటికి వాయిదా పడ్డాయి.అంతకు ముందు రెండో రోజు లోక్ సభ సమావేశాలు ప్రారంభమైన కాసేపటికే వాయిదా పడింది. రైతు సమస్యలపై చర్చించాలని విపక్ష సభ్యులు నినాదాలు చేశారు. అయితే విపక్షాలు అదే అంశంపై పట్టుపడ్డటంతో సభలో గందరగోళం నెలకొంది. దీంతో స్పీకర్ ఓం బిర్లా లోక్ సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. అటు రాజ్యసభలో కూడా అదే పరిస్థితి నెలకొనడంతో సమావేశాలను గంట పాటు వాయిదా వేశారు. దీంతో రెండో ఉభయసభలు వాయిదా పడ్డాయి. వాయిదా తర్వాత ప్రారంభమైన పార్లమెంట్ ఉభయసభలు. సమావేశాల్లో భాగంగా రాజ్యసభ, లోక్ సభలో మళ్లీ విపక్ష సభ్యుల నినాదాలతో దద్దరిల్లడంతో రాజ్యసభను మధ్యాహ్నం 2గంటలకు వాయిదా వేశారు. బీహార్ ఓటర్ల జాబితా అత్యవసర సవరణ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని విపక్ష ఎంపీల డిమాండ్ చేశారు. దీంతో రాజ్యసభ మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడింది. ఇక లోక్ సభలో కూడా ఇదే తంతు కొనసాగుతోంది.పార్లమెంట్ భవనం ముందు విపక్ష సభ్యులు నిరసన చేపట్టారు. బీహార్ ఓటర్ల అత్యవసర సవరణ జాబితా నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు

## ధన్‌ఖడ్ రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా సమర్పించగా.. మంగళవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము దానికి ఆమోదం తెలిపారు. ఈ సమాచారాన్ని రాష్ట్రపతి కార్యాలయం హోంమంత్రిత్వ శాఖకు తెలియజేసింది. అలాగే దీనికి సంబంధించి త్వరలో నోటిఫికేషన్ జారీ కానుంది. అనారోగ్య కారణాలతో ధన్‌ఖడ్ రాజీనామా చేస్తున్నాట్లుగా ప్రకటించారు. అయితే ఆయన రాజీనామాపై ఎలాంటి అనుమానాలు ప్రభుత్వం పక్షాన వ్యక్తం కాలేదు. సరికదా ఆయన ఆయురారోగ్యా లతో ఉండాలని కోరుకుంటున్నానని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఉప రాష్ట్రపతి పదవితో సహా వివిధ హోదాల్లో ధన్‌ఖడ్ దేశానికి సేవలు అందించారని అన్నారు. రాజ్యసభ ఛైర్మన్ హోదాలో పార్లమెంటు- వర్షాకాల సమావేశాల తొలిరోజున కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ధన్‌ఖడ్.. రాత్రి కల్లా అనూహ్యంగా రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పంపారు. అనారోగ్య కారణాల వల్లే తాను పదవి నుంచి వైదొలుగుతున్నట్లు- అందులో పేర్కొన్నారు. వైద్యుల సూచనల మేరకు ఆరోగ్యానికి ప్రాధాన్యమిస్తూ.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(ఏ)కు అనుగుణంగా నేను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నా. బాధ్యతల నిర్వహణలో నాకు అండగా నిలిచిన రాష్ట్రపతికి కృతజ్ఞతలు. పదవీకాలంలో మేం చాలా ప్రశాంతమైన, అద్భుతమైన వర్కింగ్ రిలేషన్‌ను కొనసాగించాం. ప్రధాన మంత్రి, మంత్రి మండలికీ హృదయపూర్వక కృతజ్ఞతలు అని ధన్యవాదాలు చెప్పారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే ఆయన వైదొలగాలని నిర్ణయించుకున్నారు. దేశ 14వ ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వర్తించిన ఆయన సోమవారం సాయంత్రం వరకూ ఆరోగ్యంగా కనిపించినప్పటికీ రాత్రికి అదే కారణంతో రాజీనామా చేయడం అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. ధన్‌ఖడ్ రాజీనామా ఊహించని పరిణామమని కాంగ్రెస్ వ్యాఖ్యానించింది. ఆరోగ్య అంశం కంటికి కనిపిస్తున్నా కనిపించనివి ఏవో దీనివెనక ఉండి ఉంటాయని అనుమానం వ్యక్తంచేసింది.

**రాష్ట్రపతి ముర్ముతో డిప్యూటి ఛైర్మన్ హరివంశ్ భేటీ**

రాజ్యసభ డిప్యూటీ- చైర్మన్ హరివంశ్ మంగళవారం రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిశారు. సోమవారం సాయంత్రం జగదీప్ ధన్‌ఖర్ ఉప రాష్ట్రపతిగా రాజీనామా చేయగా మంగళశార్ రాష్ట్రపతి దానిని ఆమోదించారు. ఈ నేపథ్యంలో హరివంశ్ రాష్ట్రపతిని కలువడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రపతి భవన్ 'ఎక్స్' పోస్ట్‌లో భేటీకి సంబంధించిన చిత్రాన్ని షేర్ చేసింది. రాజ్యసభ డిప్యూటీ- చైర్మన్ హరివంశ్ రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మర్యాదపూర్వకంగా కలిసినట్లు- తెలిపింది. జగదీప్ ధన్‌ఖర్ పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే పదవికి రాజీనామా చేసి అందరికీ షాక్ ఇచ్చారు. మంగళవారం రాజ్యసభలో ఉదయం హరివంశ్ సభకు అధ్యక్షత వహించారు. అయితే, విపక్షాల ఆందోళనలతో ప్రారంభమైన కొద్దిసేపటికే రాజ్యసభ కార్యకలాపాలు బుధవారానికి వాయిదాపడ్డాయి. ఉపరాష్ట్రపతి రాజీనామా కారణంగా రాజ్యసభ చైర్మన్ పదవి సైతం ఆటోమేటిక్‌గా ఖాళీ అయ్యింది. ఉపరాష్ట్రపతి ఎగువ సభకు ఎక్స్-అఫిషియో చైర్మన్. ఈ పరిస్థితుల్లో ఆయన రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం తెలుపడంతో వర్షాకాల సమావేశాల్లో రాజ్యసభ కార్యకలాపాలు మొత్తం డిప్యూటీ- చైర్మన్ హరివంశ్ చూసుకోనున్నారు. పార్లమెంట్ సమావేశాల తొలిరోజున జగదీప్ ధన్‌ఖర్ చురుగ్గానే కనిపించారు. ఉదయం సభలో సానుకూలంగా చర్చలు జరపాలని ఆయన సభ్యులకు సూచించారు. జస్టిస్ యశ్వంత్ వర్మపై అభిశంసన తీర్మాన నోటీసును అంగీకరించిన ఆయన.. పక్రియను వివరించారు. జస్టిస్ శేఖర్ యాదవ్‌పై సమర్పించిన అభిశంసన నోటీసులో ఒక ఎంపీ డబుల్ సంతకంపై విచారణను చేయనున్నట్లు- తెలిపారు. అయితే, ఆరోగ్య కారణాలు పేర్కొంటు- ఆయన తక్షణం అమలులోకి వచ్చేలా ఆయన పదవికి రాజీనామా చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపిన రాజీనామా లేఖలో వైద్యుల సూచన మేరకు ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యం ఇచ్చేందుకు రాజీనామా చేస్తున్నట్లు- ఆయన వెల్లడించారు.ఆయన మార్చిలో ఎయిమ్స్‌లో చేరారు. ఆ తర్వాత వైద్యులు ఆయనను ఢిల్లీ వెలుపలకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. జూన్‌లో ఉత్తరాఖండ్‌లోని కుమావున్ విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన వేదికపైనే స్పృహ కోల్పోయారు. ఆ రోజు వేడి పరిస్థితులు ఉన్నట్లుగా అధికారులు తెలిపారు. ఈ నెల ప్రారంభంలో ఆయన కేరళలో పర్యటించారు. ఈ సమయంలో ఆరోగ్యం క్షీణించగా.. భార్య ఆయనకు అండగా ఉన్నారు. జులై 17న ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో స్వల్పంగా అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఆయన భార్య మంచినీళ్లు తీసుకువచ్చి ఇవ్వగా పరిస్థితి మెరుగైంది. ఈ క్రమంలోనే ఆయన ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వైద్యుల సూచనల మేరకు కీలక బాధ్యతల నుంచి తప్పుకున్నట్లు- తెలుస్తున్నది.

## తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన దాశరథి

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ రైతాంగ సాయధ పోరాటంలో అక్షరాన్ని ఆయుధంగా మలిచి.. నిజాం నిరంకుశ పాలనపై ధిక్కార స్వరం వినిపించిన మహోనీయుడు ఉద్యమ వైతాళికుడు, మహాకవి శ్రీ దాశరథి కృష్ణమాచార్యులు గారి శత జయంతి సందర్భంగా తెలంగాణకు, సాహిత్య రంగానికి ఆయన చేసిన సేవలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్మరించుకున్నారు. తెలంగాణ ప్రజల కన్నీళ్లను అగ్నిధారగా మలిచి నిరంకుశ పాలన మీదికి ఎక్కు పెట్టిన మహాకవి దాశరథి కృష్ణమాచార్యులు అన్నారు. పద్యాన్ని పదునైన ఆయుధంగా చేసుకుని తెలంగాణ కోసం ఉద్యమించిన దాశరథి చిరస్మరణీయుడని కొనియాడారు. ప్రజల్లో చైతన్యం నింపిన ధిశాలి. తెలంగాణ కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి. అనునిత్యం సమ సమాజం కోసం తపించిన గొప్ప వ్యక్తి దాశరథి అన్నారు. కథలు, నాటికలు, సినిమా పాటల రచనల ద్వారా తెలుగు భాషకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలోనూ విశేషంగా కృషి చేశారన్నారు. తెలుగు సినిమా సాహిత్యంలోను విశిష్ఠ స్థానం సంపాదించారన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో దశారథి రచించిన పద్యాలు, పాటలు ఇప్పటికీ ప్రజలందరికీ ఉత్తేజాన్ని, స్ఫూర్తిని కలిగిస్తాయన్నారు.

# సంక్షేమ ఫలాలు అర్హులకు చేర్చే బాధ్యత కలెక్టర్లదే..



వివిధ అంశాల వారీగా జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు కలెక్టర్లు, అధికారులు నిర్విరామంగా కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు పొంగులేటి తదితరులు మాట్లాడుతూ ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఈ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని,క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, దానికగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణం సాంఘిక, బిసి, మైనారిటీ- సంక్షేమ హాస్టల్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, హాస్టళ్లలో నిర్వాహణపై ఎప్పుటికప్పుడు తనిఖీలు నిర్వహించి వారంలో ఒక్కరోజు అధికారులందరూ ఆ హాస్టళ్లలో బస చేయాలని కలెక్టర్లను మంత్రులు ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లకు వీటి నిర్వాహణపై పలు సూచనలు చేశారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు శ్రీ పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమారులు జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతల్లో భాగంగా శానిటేషన్‌ను చేపట్టాలని, అన్ని జిల్లాల్లో ఎగ్ టెండర్స్ పక్రియను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నెలకోసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లను ఏర్పాటు- చేయాలని సూచించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగా 97 బస్సు డిపోలు, 321 బస్‌స్టేషన్లలో వేడుకలను నిర్వహించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ లక్ష్యాల మేరకు అర్హు÷నై ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణంలో ఇసుక కొరత లేకుండా కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాలని, ఇసుక రవాణాలో లబ్ధిదారుడినికి ఉచితంగా అందజేయాలని, ఇసుక రవాణా విషయంలో లబ్ధిదారునికి ఎలాంటి భారం కలుగకుండా చూడాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. ప్రతి వారం దీనిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రగతిని సమీక్షిస్తానని మంత్రి తెలిపారు. భూభారతిలో నమ్మో÷నై దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యకార్యదర్శులు నదీమ్, ఎన్. శ్రీధర్, దానకిషోర్, నవీన్‌మిట్టల్, యోగితారాణా, క్రిస్టినా చొంగ్తూ, కార్యదర్శులు లోకేశ్‌కుమార్, జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్, విపి గౌతమ్, పిసిసిఎఫ్ సువర్ణ, ఇ.శ్రీధర్, సృజన, అధికారులు పాల్గొన్నారు.

## చేసిన పనులను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించాలి

**హైదరాబాద్(జనంసాక్షి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఏడాదిన్నర కాలంలో ఎన్నోసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ ముందుకు సాగుతున్నదని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అయితే ఎన్ని మంచి పనులు చేసినప్పటికీ చేసిన మంచి పనులను సవివరంగా ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోతున్నామని అభిప్రాయపడ్డారు. నేడు ప్రతిపక్షంలో ఉన్న పార్టీ పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో చెయ్యనివాటిని చేసినట్లుగా గోబెల్స్ ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టిందని, ప్రతిపక్షంలో కూడా అదే ఒరవడిని కొనసాగిస్తూ ప్రజల కళ్లకు గంతలు కడుతోందని విమర్శించారు. తమ ప్రభుత్వం చేసినదాన్ని కూడా పూర్తిగా చెప్పుకోలేకపోతున్నామని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఐ అండ్ పిఆర్ స్పెషల్ కమీషనర్ సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి ప్రజాసంబంధాల అధికారి జి. మల్సూర్‌తో కలిసి మంగళవారం జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రి ఆలోచనలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం ఏడాదిన్నరలో ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు ఎంతోచేసినప్పటికీ ఆశించిన రీతిలో ప్రజలకు వివరించలేకపోతున్నామని అన్నారు. ఇచ్చిన హామీలనే గాక ఇతర అంశాలలో ప్రజోపయోగపనులు చేపట్టామనిఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, డైట్ ఛార్జీలు 40 శాతం పెంపు,ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల పంపిణీ ఇలా రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి ఎంతో చేశామన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలలో చేయలేనిది ఏడాదిన్నరలో చేసి చూపించాం. పది సంవత్సరాలలో పేదలకు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఆలోచన కూడా చేయలేదు. ఉన్న రేషన్ కార్డులలో పేర్లు కూడా నమోదు చేయలేదు. గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డుల్లో పేరునమోదు కోసం ఎదురు చూస్తున్న 15 లక్షల మంది పేదల పేర్లను రేషన్ కార్డులలో నమోదు చేశాం. కొత్తగా 7 లక్షల రేషన్ కార్డులిచ్చాం. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చాం. ఆర్థికంగా ఎంతో ఇబ్బంది ఉన్నాకూడా పేదల సంక్షేమం విషయంలో ఈ ప్రభుత్వం రాజీ పడడం లేదన్నారు. ఈ ప్రభుత్వం తీసుకున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత జిల్లాస్థాయిలో పౌరసంబంధాల శాఖ అధికారులదేనని ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జాయింట్ డైరెక్టర్ జగన్ డిప్యూటీ డైరెక్టర్ మధు పాల్గొన్నారు.

## టెట్ ఫలితాలు విడుదల

30వ తేదీల మధ్య ఆన్‌లైన్ మోడ్‌లో పరీక్షలు జరిగాయి. టెట్ పరీక్షకు మొత్తం 1,37,429 మంది హాజరయ్యారు. కాగా, కేవలం 33.98 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. 30,649 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.

## నాలుగు జిల్లాలకు రెడ్‌అలర్ట్

నాగరత్న తెలిపారు. ఆదిలాబాద్, నిజామాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసినట్లు చెప్పారు పలు జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో రోడ్లపై అక్కడక్కడా ట్రాఫిక్? జామ్ సమస్య తలెత్తింది. పలు ప్రాంతాల్లో విద్యుత్ సరాఫరాను నిలిపివేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 7 సెంటి మీటర్ల వర్షపాతం నమోదైంది. సూర్యాపేట జిల్లాలోని మునగాల, నడిగూడెం, కోదాడ మండలాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. రాబోయే రోజుల్లో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణశాఖ సూచించింది. అత్యవసరమైతేనే బయటకు వెళ్లాలని హెచ్చరించింది. కుమురంభీం ఆసిఫాబాద్? 71.3 మిల్లీమీటర్లు, వరంగల్? 64, సంగారెడ్డి 61, మంచిర్యాల 52 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదైంది.వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో భారీ వర్షం కురిసింది. గంట పాటు ఏకదాటిగా కురిసిన భారీ వర్షానికి బీసీ కాలనీలోకి వరద నీరు మోకాలి లోతులో ప్రవహించింది. నేషనల్ హైవేపై భారీగా వరద నీరు నిలవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బీసీ కాలనీలోని వాహనదారులు భయంతో తమ వాహనాలను ఎక్కడ మునిగిపోతాయోననిఎత్తైన ప్రదేశాలకు తీసుకువెళ్లారు. బీసీ కాలనీలో ఇది 5వ సారి కావడంతో కాలనీవాసులు అసంతృప్తి వ్యక్తం చేశారు.గతంలో గ్రామపంచాయతీ, మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా కూడా సమస్య తీరలేదని వాపోతున్నారు.

## ఎగిరే యుద్ధ ట్యాంకులు

న్యూఢిల్లీ(జనంసాక్షి):ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన అపాచీ హెలికాప్టర్లు భారత సైన్యం అమ్ములపొదిలో చేరాయి. అమెరికా నుంచి రావాల్సిన అత్యాధునిక ఏహెచ్-64ఈ అపాచీ హెలికాప్టర్లు ఇవాళ వాయుసేనకు అందాయి. తొలివిడతలో భాగంగా మూడు అపాచీ హెలికాప్టర్లు ఉత్తర్‌ప్రదేశ్‌లోని హిండన్ ఎయిర్‌బేస్‌కు చేరుకున్నాయి. యూఎస్ అంతరిక్ష సంస్థ బోయింగ్ అమెరికా నుంచి రవాణా విమానంలో వీటిని భారత్‌కు చేర్చింది. ఈ హెలికాప్టర్లను దేశ పశ్చిమ సరిహద్దులకు చేరువలోని రాజస్థాన్‌లోని జోథ్‌పూర్‌లో మోహరించనున్నారు. అపాచీ హెలికాప్టర్ల రాక ఇప్పటికే 15 నెలలు ఆలస్యం కాగా, ఈ ఏడాది చివరిలోగా మరో మూడు రానున్నాయి. గగనతలం నుంచి శత్రుమూకపై ఉరుము లేని పిడుగులా నిప్పులు కురిపించే ఈ హెలికాప్టర్ల చేరికతో భారత రక్షణ వ్యవస్థ మరింత బలోపేతం కానుంది.అమెరికన్ మేడ్ అపాచీ హెలికాప్టర్లు చేరికను భారత సైన్యం ఒక మైలు రాయిగా అభివర్ణించింది. ఇది భారత సైన్యం కార్యాచారణ సామర్థ్యాలను గణనీయంగా పెంచుతుందని ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టింది.ఎగిరే యుద్ధట్యాంకుగా పేరుపొందిన ఈ అపాచీ హెలికాప్టర్లు నింగిలో అద్భుత విన్యాసాలు చేస్తూ ప్రత్యర్థులను తికమక పెట్టగలవు. వీటిలో అధునాతన కమ్యూనికేషన్లు, నేవిగేషన్, సెన్సర్, ఆయుధ వ్యవస్థలు ఉన్నాయి. శత్రువుపై గురితప్పకుండా ఆయుధ ప్రయోగం చేసేందుకు మోడర్నైజ్ టార్గెట్ అక్విజీషన్ డిజి గ్నేషన్ సిస్టమ్ దీనిలో ఉంది.

## భారత్ ఆర్థిక వ్యవస్థ కూల్చేస్తాం

ఆయా ఉత్పత్తుల్ని కొనుగోలు చేస్తున్న దేశాలపై 500 శాతం టారిఫ్ విధించాలనే ప్రతిపాదనలు తెచ్చారు. ఈ క్రమంలో మరోసారి టారిఫ్ ధరల్ని ప్రస్తావిస్తూ ఆయా దేశాలపై విమర్శలు గుప్పించారు.ఫాక్స్ మీడియాతో మాట్లాడుతూ.. 'రష్యా వద్ద తక్కువ ధరకే ఆయిల్ దొరుకుతుందని కొనుగోలు చేస్తున్న బ్రెజిల్,చైనాతో పాటు భారత్‌కు నేను చెప్తున్నది ఒకటే. కీవ్ వద్ద ఆయిల్ కొనుగోలు చేస్తున్న దేశాలతో ఈ యుద్ధం(టారిఫ్) కొనసాగుతుంది. ఈ యుద్ధంలో సంబంధిత దేశాల్ని చీల్చి చెండాడుతాం. ఆర్థిక వ్యవస్థను కూల్చేస్తామని పునరుద్ఘాటించారు.మీరు (భారత్,చైనా, బ్రెజిల్) చేస్తున్నది రక్తపాతం. ఎవరైనా అతన్ని ఆపే వరకు అతను (పుతిన్) ఆగడు అంటూనే.. రష్యాపై ప్రత్యక్షంగా బెదిరింపులకు దిగారు. ట్రంప్‌తో ఆటలాడుకోవాలని చూస్తే ప్రమాదాన్ని ఏరికోరి తెచ్చుకున్నట్లే. మీ చేష్టల ఫలితంగా మీ దేశ ఆర్థిక వ్యవస్థకే నష్టం వాటిల్లుతుందని ధ్వజమెత్తారు.కాగా, ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యా తీరును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తప్పుబడుతూ వస్తున్నారు. ఈ క్రమంలో యుద్ధాన్ని ఆపేలా చర్చలకు రావాలని ట్రంప్.. పుతిన్‌ను ఆదేశించా ు. ఈ బెదిరింపుల్ని రష్యా ఖండించింది. అమెరికా మాపై ఎలాంటి ఆంక్షలు విధించినా ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేసింది.

## భారతీయులకు ఇంధన భద్రత కల్పించి తీరుతాం

బ్రిటన్‌లో పర్యటించనున్న నేపథ్యంలో విక్రమ్ మిస్రి వ్యాఖ్యలు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి. మంగళవారం విలేకరుల సమావేశంలో ఈ వివరాలను ఆయన వెల్లడించారు.ఇంధన భద్రత విషయంలో యూరోపియన్ యూనియన్ (ఈయూ) దేశాలు ద్వంద్వ ప్రమాణాలను పాటిస్తున్నాయని విక్రమ్ మిస్రి విమర్శించారు. దీనివల్ల ప్రపంచ ఇంధన మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఐరోపా దేశాలు ప్రస్తుతం భద్రతా సవాళ్లను ఎదుర్కొంటున్నాయని తమకు తెలుసని, ఇక ఇదే సమయంలో ఇతర దేశాలూ విభిన్న సవాళ్లను ఎదుర్కొంటున్న విషయాన్ని ఈయూ గుర్తించాలని ఆయన సూచించారు. ఇతర దేశాల ఉనికితో ముడిపడిన అంశాలపై చర్చించే క్రమంలో సమతూకంగా, స్పష్టమైన విధానంతో ముందుకు సాగాలన్నారు.భారత్, తుర్కియే (టర్కీ), యూఏఈ లాంటి దేశాలు రష్యా ముడి చమురును శుద్ధి చేసి ఐరోపా దేశాలకు పెట్రోలు, డీజిల్, విమాన ఇంధనాలను సప్లై చేస్తుంటాయి. ఇటీవలే రష్యాపై యూరోపియన్ యూనియన్ (ఈయూ) విధించిన ఆంక్షల ప్రభావం ఈ దేశాల్లోని రిఫైనరీల కార్యకలాపాలపైనా పడనుంది. రష్యా ప్రభుత్వానికి చెందిన రోస్‌నెఫ్ట్ కంపెనీకి గుజరాత్‌లోని నయారా ఎనర్జీలో 49.13 శాతం వాటా ఉంది. ఇంకా రష్యా నుంచి దేశాలు కొనే ముడి చమురు రేటును ఈయూ తగ్గించింది. గత కొన్నేళ్లుగా రష్యా, ఉక్రెయిన్ యుద్ధం జరుగుతోంది. ఇందులో ఉక్రెయిన్‌కు ఈయూ దేశాలు సైనిక, ఆర్థిక సాయాన్ని అందిస్తున్నాయి. ముడి చమురు ఎగుమతి వ్యాపారం నుంచి లభించే ఆదాయపు దన్నుతో యుద్ధాన్ని రష్యా కంటిన్యూ చేస్తోంది.

# బీసీ 42 శాతం రిజర్వేషన్లకు సహకరించండి

మద్దతు ఇచ్చాయని, అసెంబ్లీలో మద్దతు తెలిపిన పార్టీలు పార్లమెంట్లో కూడా పోరాటం చేయాలని కోరారు. ఈ బిల్లు త్వరగా ఆమోదం పొందే ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కుల గణన చేపడతామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని.. ఆయన చెప్పిన మాట ప్రకారమే రాష్ట్రంలో అధికారంలోకి రాగానే కుల గణన నిర్వహించామని గుర్తు చేశారు. జాతీయ స్థాయిలో కులగణన అంశం తెరపైకి రావడంలో తెలంగాణ రాష్ట్రానిది కీలక పాత్ర అని పేర్కొన్నారు. తెలంగాణలో కులగణన చేసిన తర్వాతే దీనిపై దేశవ్యాప్తంగా చర్చ మొదలైందన్నారు. కులగణన సర్వేను చాలా పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించామని అందుకే తెలంగాణను చూసి కేంద్ర ప్రభుత్వం కూడా కుల గణన చేస్తామని ప్రకటించిందన్నారు. తెలంగాణ జరిగిన విధానమే రేపు దేశవ్యాప్తంగా అమలు కానుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కులగణన, జనగణన చేయడానికి ఇంకా చాలా సమయం ఉందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ఏవైనా న్యాయపరమైన సమస్యలు వస్తే ఎదుర్కొవడానికి కూడా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.తెలంగాణ ప్రభుత్వం చేసిన కులగణన సర్వే దేశానికి మార్గదర్శకంగా నిలుస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు.భారత రాష్ట్ర సమితి ప్రజలను మభ్యపెట్టింది. అందరూ అలాగే చేస్తారని ఆ పార్టీ నేతలు అనుకుంటున్నారేమో. కులగణన సర్వేను చాలా పకడ్బందీగా, పారదర్శకంగా చేపట్టాం. అందుకే తెలంగాణను చూసి కేంద్రం కూడా కులగణనను ప్రకటించిందని భట్టి అన్నారు. రాష్ట్ర భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావుకు బీసీలంటే చిన్నచూపు ఉన్నట్లుంది. ఆయన పంపిన లీగల్ నోటీసులకు ఎలా సమాధానం చెప్పాలో నాకు తెలుసు. నోటీ-సులకు భయపడేది లేదని కౌంటర్ ఇచ్చారు. నోటీసులు అందిన తరువాత ఏవిధంగా సమాధానం చెప్పాలో తనకు తెలుసన్నారు. రామచందర్ రావుకి దళితులన్నా బడుగు బహీన వర్గాలన్నా చిన్న చూపని విమర్శించారు. రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకోవడానికి రామచందర్ రావు కూడా కారణమంటూ ఇటీవల భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. రివార్డుగా బీజేపీ అధిష్టానం ఆయనకు తెలంగాణ చీఫ్ పదవి ఇచ్చిందని ఆరోపించారు. రామచందర్ రావుకు తెలంగాణ చీఫ్ పదవి ఇవ్వడంపై బీజేపీ అధిష్టానం ఒకసారి పునరాలోచించాలని భట్టి అన్నారు. భట్టి వ్యాఖ్యలను తప్పుబట్టిన రామచందర్ రావు తన న్యాయవాదితో లీగల్ నోటీ-సులు పంపించారు. మూడు రోజుల్లో బేషరతుగా క్షమాపణ చెప్పాలని.. లేకపోతే రూ.25 కోట్ల పరువు నష్టం దావా వేస్తానని రామచందర్ రావు నోటీ-సుల్లో హెచ్చరించారు.

## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌ది మోసపూరిత వైఖరి

సిద్ధం చేస్తోంది"అని కేటీఆర్ విమర్శించారు. మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి మోసపూరిత వైఖరినే అనుసరిస్తుందని బిఆర్‌ఎస్ పార్టీ అభిప్రాయపడింది. కుల గణన నుండి ప్రారంభించి, ప్రస్తుత ప్రభుత్వం తీసుకువస్తున్న ఆర్డినెన్స్ వరకు అన్ని స్థాయిల్లోనూ బీసీలను మోసం చేయడమే కాంగ్రెస్ అసలైన లక్ష్యంగా ఉందని విమర్శించింది. బోనాల పండుగ సందర్భంగా మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఇంట్లో అందుబాటులో ఉన్న బీసీ ప్రజాప్రతినిధులతో జరిగిన సమావేశంలో బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ద్రోహపూరిత కార్యక్రమాల పైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కేవలం బీసీలను మోసం చేయాలన్న దురుద్దేశంతోనే స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల కల్పన అంశంలో, ప్రతి సందర్భంలో చిత్తశుద్ధి లేకుండా వ్యవహరించిందని బీసీ నేతలు అభిప్రాయపడ్డారు. తాము తీసుకువచ్చిన చట్టం ఆమోదం పొందదని తెలిసినా, మరోసారి ఆర్డినెన్స్ పేరుతో కొత్త నాటకానికి కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడుతోందని వారు పేర్కొన్నారు. కుల గణన జీవో నుండి గణన ప్రక్రియ వరకు బీసీల సంఖ్యను తగ్గించి చూపడంలో కాంగ్రెస్ దురుద్దేశం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలు చేయకుండా బీసీలకు తీవ్రమైన అన్యాయం చేస్తుందన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలన్న అంశంలో కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి చిత్తశుద్ధి లేకుండా వ్యవహరించిందన్నారు. తాము చేపట్టిన ప్రతి ప్రక్రియలో ఉన్న లోపాలు లొసుగులు ముందే తెలిసినా, బీసీలను మోసం చేయాలన్న దురాలోచనతో ఇప్పుడు కోర్టుల పేరుతో, చట్టపరమైన నిబంధనలు చూపిస్తూ తప్పించుకోవడానికి కాంగ్రెస్ రంగం సిద్ధం చేస్తున్నదన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కులగనన మరింత శాస్త్రీయంగా జరగాలని చెప్పే కాంగ్రెస్ పార్టీ అత్యంత లోప బూహిష్టంగా దురుద్దేశపూర్వకంగా నిర్వహించిన కుల గణన సర్వేను జాతీయ రోల్ మోడల్‌గా చెప్పడం ద్వారా తెలంగాణ ప్రజల్ని మోసం చేయడమే కాకుండా, జాతీయ వేదికలపై అబద్ధాలు చెబుతున్నదని నేతలు మండిపడ్డారు. ఒకవైపు 42% రిజర్వేషన్ల అంశంలో బీసీలను మోసం చేస్తూనే%% బీసీ డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన ఏ ఒక్క హామీనీ కూడా కాంగ్రెస్ అమలు చేయకుండా బీసీలను మభ్యపెడుతుందని బీసీ నేతలు అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల కోసం ప్రారంభించిన పథకాలను రద్దు చేసి కొత్త పథకాలు ప్రారంభించకపోవడం ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీ వారికి చేస్తున్న ద్రోహమే అన్నారు.

## మొదటి నుంచీ బీజేపీది బీసీ వ్యతిరేక వైఖరే..

**హైదరాబాద్(జనంసాక్షి):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం అసాధ్యం అనడం బీజేపీ అసలు స్వరూపాన్ని బయటపెడుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. బిజెపి మాట్లాడుతున్న తీరు దాని బిసి వత్యిరేకతను బయటపెట్టిందన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. గతంలో పక్క రాష్ట్రం తమిళనాడులో ఇదే విధమైన రిజర్వేషన్లు అమలు అయ్యాయి. సుప్రీంకోర్టు ఇందిరా సహానీ కేసులో స్పష్టంగా చెప్పింది రాష్ట్ర ప్రభుత్వాల వద్ద ప్రమాణితమైన సమాచారం, ఎంపెరికల్ డేటా ఉంటే వారు రిజర్వేషన్ నిర్ణయం తీసుకోవచ్చని అన్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రభుత్వం సర్వే చేసింది, కేబినెట్ ఆమోదం తీసుకుంది, శాసనసభ ఆమోదం పొందింది. గవర్నర్ ఆమోదంతో అది ఇప్పుడు ఢిల్లీలో ఉంది. కాబట్టి కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చాల్సిన బాధ్యత ఉందని ఆయన అన్నారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు రిజర్వేషన్ల కోసం రాజీనామా చేయాలి. నిజంగా బీసీల పక్షాన నిలబడాలని ఉంటే, రిజర్వేషన్లు అమలయ్యేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి చూపాలి. లేకపోతే బీసీల పట్ల కుట్ర చేస్తూ ఉంటారని భావించాలని మంత్రి ఘాటుగా వ్యాఖ్యానించారు. అనాడు మండల కమిషన్‌ను వ్యతిరేకించింది బీజేపీయే. ఇప్పుడు మళ్లీ బీసీల రిజర్వేషన్లపై వక్రబుద్ధిని చూపిస్తోంది అని అన్నారు

## ఒక్క ఏడాదిలో రూ.22,845 కోట్లు కాజేశారు

లోక్‌సభలో లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో పేర్కొన్నారు. సైబర్ నేరాలకు సంబంధించి 2022లో 10,29,026 కేసులు, 2023లో 15,96,493, 2024లో 22,68,346 కేసులు నమోదయ్యాయని కేంద్రమంత్రి తెలిపారు. ఆర్థిక మోసాలను వెంటనే నివేదించడానికి, సైబర్ నేరాలను అరికట్టడానికి 2021లో సెక్షన్ ఐ4సీ కింద సీఎఫ్‌సీఎఫ్ఆర్ఎమ్‌సీని ప్రారంభించినట్లు బండి సంజయ్ తెలిపారు. ఇప్పటివరకు 17.82 లక్షలకు పైగా ఫిర్యాదులు అందగా.. రూ.5,489 కోట్లకు పైగా మొత్తాన్ని రికవర్ చేసినట్టు తెలిపారు. నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో నమోదైన కేసులను ఎఫ్ఐఆర్‌గా నమోదు చేసి, ఛార్జిషీట్లు వేయడం, అరెస్టులు, అనంతర చర్యలు తీసుకోవడం రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పోలీసు శాఖల పరిధిలోకి వస్తాయని మంత్రి స్పష్టంచేశారు.ఇప్పటివరకు 9.42 లక్షలకు పైగా సిమ్ కార్డులు, 2,63,348 ఐఎమ్ఈఐలను కేంద్రం బ్లాక్ చేసిందని చెప్పారు. సైబర్ నేరగాళ్లను గుర్తించేందుకు బ్యాంకులు, ఆర్థిక సంస్థల సహకారంతో గతేడాది సెప్టెంబరు 10న సస్పెక్ట్ రిజిస్ట్రీని ప్రారంభించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి 11 లక్షల సస్పెక్ట్ డేటా, 24 లక్షల మ్యూల్ అకౌంట్ల వివరాలను సేకరించినట్లు చెప్పారు. వీటితో పాటు రూ.4,631 కోట్ల వరకు నష్టాన్ని నివారించినట్లు ఆయన వెల్లడించారు. నేరస్థుల లోకేషన్ గుర్తించేందుకు తీసుకొచ్చిన 'ప్రతిబింబ్' ద్వారా 10,599 మంది నిందితులను అరెస్టు చేసినట్లు మంత్రి చెప్పారు..

# గ్రంథాలయాలు సరస్వతీ నిలయాలు

- నిరుద్యోగ యువత అన్ని రకాల పుస్తకాలు చదివి ఉద్యోగ అవకాశాలు పొందాలి
- ములుగు జిల్లాలో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా
- మంత్రి ధనసరి అనసూయ సీతక్క



**ములుగు ప్రతినిధి, జులై 22(జనంసాక్షి) :** నిరుద్యోగ యువతీ యువకులు జ్ఞానాన్ని పెంపొందించుకొని ఉద్యోగ అవకాశాలు పొందేందుకు గ్రంథాలయాలు ఎంతగానో దోహద పడతాయని, గ్రంథాలయాలు సరస్వతి నిలయాలని రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్, ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, అదనపు కలెక్టర్ మహేందర్ జీ లతో కలిసి జిల్లా కేంద్రంలో 25 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన జిల్లా గ్రంథాలయ భవనం ను, లైబ్రరీ బిల్డింగ్ లోపల 16.50 లక్షలతో గ్రౌండ్ లెవెలింగ్, కొత్త గా నిర్మించిన టాయిలెట్ బ్లాక్, కాంపౌండ్ వాల్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికి కూడు, గూడు, గుడ్డ ఎంత ముఖ్యమో జ్ఞానం పెంపొందించుకోవడం అంతే ముఖ్యమని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయానికి చేరుకొని పుస్తక పఠన చేసుకునే అలవాటు అలవర్చుకోవాలని సూచించారు. ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు పొందేందుకు విద్యాలయాలు, లైబ్రరీలు ఎంతగానో దోహదపడతాయని, జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో ఆరుబయట పుస్తక పఠనం చేయడానికి 10 లక్షల రూపాయలతో పలు రకాల చెట్లను పెంచడం, సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టుట జరుగుతుందని తెలిపారు. ములుగు జిల్లాలు అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందని, జిల్లా కేంద్రంలోని రోడ్లను విస్తరణ పరచడానికి చర్యలు తీసుకోవడంతో పాటు కోటి రూపాయలతో కూరగాయల మార్కెట్ ఆధునికరణ పనులను త్వరతగతిన పూర్తి చేస్తామని తెలిపారు. గ్రంథాలయాలలో పుస్తక పఠన చేసి ఉద్యోగాలు పొందిన ప్రతి ఒక్కరు ఏదైనా ఒక రూపంలో సహకరించి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేయ్యాలని, పోటీ పరీక్షల సమయంలో మధ్యాహ్న భోజనం అందించడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిరుద్యోగులు నైపుణ్యం పెంపొందించుకోవడానికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం కొనసాగుతున్నదని, ఇప్పటికే ఒక ఐటీ రంగం ములుగులో ఏర్పాటు కాగా మరో రెండు ఐటి రంగాలను ఏర్పాటు చేయడానికి నాలుగు కోట్ల రూపాయలతో భవన నిర్మాణాలను పూర్తి చేస్తామని అన్నారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాల వివరాలు పర్యాటకులు తెలిసే విధంగా జిల్లా కేంద్రానికి సమీపంలోని గట్టమ్మ వద్ద జంక్షన్ ఏర్పాటు చేసి పొందుపరిస్తామని, ములుగును ప్రేమిస్తున్నా అనే నినాదాన్ని వెలుగులోకి తేవడం జరుగుతుందని అన్నారు. జిల్లా కేంద్రంలో నూతన హంగులతో ఏర్పాటు చేయనున్న నూతన బస్టాండ్ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని, పలు రకాల అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న రియాజ్ మాట్లాడుతూ పుస్తక పఠన ద్వారానే ప్రతి ఒక్కరికి అన్ని విషయాలు తెలుస్తాయని, ములుగు జిల్లా అటవీ ప్రాంతం, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందడానికి మంత్రి సీతక్క తీసుకున్న చర్యలు ఎంతో గొప్పవని అన్నారు. ఎంతో చరిత్ర కలిగిన ములుగు జిల్లా నేడు ఇంత అభివృద్ధి చెందడానికి విద్యనే కారణమని అన్నారు. అనంతరం జిల్లా కేంద్రం లో డిసిసి బ్యాంకు ములుగు బ్రాంచి నూతన ప్రాంగణ ప్రవేశం ను తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు(టెస్కాబ్) చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి యం అలివేలు, మున్సిపల్ కమిషనర్ సంపత్, డిసిఓ సర్దార్ సింగ్, డీసీసీబ్యాంక్ మేనేజర్ ఇంజపెల్లి తిరుపతి, తహసిల్దార్ విజయ భాస్కర్, డీసీసీబ్యాంక్ పాలక వర్గ సభ్యులు మాడుగుల రమేష్, పోలేపాక శ్రీనివాస్, కక్కిరాల హరిప్రసాద్, దొంగల రమేష్, కొండ నరేందర్, లోకల్ పాక్స్ చైర్మన్స్ బొక్క సత్తి రెడ్డి, కాసర్ల కుమార స్వామి, పన్నాల ఎల్లారెడ్డి, డీసీసీ బ్యాంక్ ఆఫీసర్స్, బ్యాంక్ సీఈఓ ఎండీ వజీర్ సుల్తాన్, డీజీఎం జంపాల అశోక్, ఏజిఎం/నోడల్ ఆఫీసర్ గంప స్రవంతి, బ్రాంచ్ సిబ్బంది అసిస్టెంట్ మేనేజర్ బాలకృష్ణ, వివిధ శాఖల అధికారులు, గ్రంథాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ ఎస్ నిఖిల్, గ్రంథ పాలకులు బి సమ్మక్క, ప్రజా ప్రతినిధులు, యువత, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా ఎప్పుడిస్తారు?

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ



**హైదరాబాద్ (జనంసాక్షి) :** గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా ఎప్పుడిస్తారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ప్రశ్నించారు. మంగళవారం హైదరాబాద్‌లో విడుదల చేసిన ఒక ప్రకటనలో రాష్ట్రంలో కల్లుగీత కార్మికులు తీవ్రమైన ఇబ్బందులకు గురౌతున్నారని పేర్కొన్నారు. వృత్తిలో భాగంగా అనేక విధాలా ప్రమాదాలకు గురౌతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం వీరిని ఆదుకునే పరిస్థితి లేదు. ప్రభుత్వానికి మొర పెట్టుకుంటున్నా హామీలే ఇస్తున్నారు తప్ప అమలు చేయడం లేదని, ప్రమాదాలకు గురైన వారికి తక్షణమే రాష్ట్రప్రభుత్వం బాధితులకు ఎక్స్‌గ్రేషియా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కాలంలో దాదాపు 710 మంది వృత్తిదారులు ప్రమాదాలకు గురైతే 130 మంది చనిపోయారని, 120 మంది శాశ్వత వికలాంగులయ్యారని, సుమారు 460 మంది వికలాంగులయ్యారని, వీరికి 12కోట్ల 96 లక్షల రూపాయల నిధులు విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తున్నదని తెలిపారు. ఎక్స్‌గ్రేషియా నిధులు విడుదల చేయాలని గీత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అనేక రూపాల్లో ఆందోళనలు, నిరాహార దీక్షలు జరిగాయి.ప్రభుత్వ అధికారులను కలిశారని, 2024 జూలై 14 న లస్కర్‌గూడలో జరిగిన కాటమయ్య రక్షణ కవచం పథకం ప్రారంభ సభలో ఎక్స్‌గ్రేషియా విషయం సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా అదే సభలో ఈ రోజే డబ్బులు విడుదల చేస్తామని నాడు ప్రకటించారని, సంవత్సరం గడిచినా ఇప్పటికీ అమలు కాలేదని తెలిపారు. తక్షణమే ముఖ్యమంత్రి స్పందించి గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## పాఠ్యాంశాల్లో చరిత్రను తొలిగిస్తే
# చరిత్ర హీనులుగా మిగులుతారు

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** చరిత్ర అధ్యయనం లేకపోతే సమాజం గతం నుండి నేర్చుకున్న విలువల్ని కోల్పోతామని, చారిత్రాక జ్ఞానమే లేకపోతే భవిష్యత్తు ఒక అంధకారమవుతుందని, చరిత్రను తొలగిస్తే చరిత్రహీనులుగా మిగులుతారని తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు అన్నారు. టీపీఎస్కే, టీపీటీఎల్ఎఫ్, ఎస్ఎఫ్ఐ సంయుక్తంగా పత్రిక విలేఖరుల సమావేశం మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం టిపిఎస్‌కే హాల్లో జరిగింది. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చిన్నపిల్లలకు అబద్ధాలు బోధించి విష పూరితమైన ఆ సత్యాలను జోడించి తోటి మనుషులను శత్రువులు గా పరిగణించేలా చెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశంలోని సీబీఎస్ఈ, ఎన్‌సీఆర్‌టీ చరిత్ర సిలబస్ లో కొన్ని పాఠాలను తొలగించి మతపరమైన హిందూ జాతీయ వాద కథనాన్ని ప్రోత్సహించడం అహేతుకమైన చర్యలుగా విమర్శించారు. ప్రముఖ ప్రాంతాలు కట్టడాలకున్న చరిత్రను నెహ్రూ, ఇందిరా గాంధీ పేర్లను తొలగించడం ఘోరమైన తప్పిదమని అన్నారు. 800 ఏళ్ల మొఘలుల పాలన చరిత్రను పుస్తకాల నుండి తొలగించారని, గాడ్సే మహా దేశభక్తుడని ముస్లిం లీగ్ గాంధి మహాత్ముడి ని హతమార్చిందని ఈ హత్యా నేరంలో అమాయకుడైన గాడ్సేను ఇరికించారని చరిత్రను తిరగ రాస్తున్నారని, అబద్దాలను బోధించడాన్ని ప్రోత్సహిస్తున్న విద్యా విధానం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. టిపిటిఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు విజయ్ అయిత మాట్లాడుతూ.. నిప్పులాంటి నికార్సైన చరిత్రను సైతం మతతత్వ వాదులు చెదలు పట్టిస్తున్నారని అన్నారు. విద్వేషాలు రెచ్చగొట్టడమే పనిగా పెట్టుకుని ప్రచారం చేస్తున్న హింసోన్మాదులు తెలంగాణ తెహజీబ్ ను సరిగా అర్థం చేసుకోలేదని అన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ సిలబస్ నుండి చరిత్ర పాఠాలు తొలగిస్తే విద్యార్థి సంఘాలు ఊరుకోవని మొగల్ చరిత్ర, గుజరాత్ అల్లర్లు, సామాజిక ఉద్యమాలు, కుల వివక్ష పోరాటాలు, మహనీయుల చరిత్రలని తిరగరాసే ప్రయత్నం చేస్తే చరిత్రను వక్రీకరించి అసత్యాలు అబద్ధాలు పిల్లల్లో విద్వేషాన్ని నింపితే భవిష్యత్తులో విద్యార్థి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎల్ఎఫ్ నాయకుడు కొమ్ము విజయ్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు రజనీ కాంత్, ఉపాధ్యక్షులు మమత, హైద్రాబాద్ జిల్లా కార్యదర్శి అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు సిబిఐకి అప్పగించాలి

మంత్రుల ఫోన్లూ ట్యాప్ అవుతున్నాయి
బిఆర్ఎస్ నేత ప్రవీణ్ కుమార్ డిమాండ్



**హైదరాబాద్, జులై 22 (జనంసాక్షి) :** ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ విచారణ పారదర్శకంగా నడుస్తుందన్న నమ్మకం లేదని, ఈ కేసును సీబీఐకి అప్పగించాలని బిఆర్ఎస్ తరపున కోరుతున్నట్లు ఆ పార్టీ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ విషయమై గవర్నర్‌ను కలిసి విజ్ఞప్తి చేస్తామని.. హైకోర్టుకు నివేదిస్తామని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలందరినీ అభద్రతాభావంలోకి నెట్టేశారని, భారత రాష్ట్ర సమితి కీలక నేతలతోపాటు- రాష్ట్ర మంత్రుల ఫోన్లనూ ట్యాప్ చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ప్రవీణ్‌కుమార్ మీడియాతో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఉల్టా చోర్ కొత్వాల్ కో ధాంటే అన్నట్టుగా సీఎం రేవంత్ రెడ్డి వ్యవహారం ఉందని ప్రవీణ్‌కుమార్ అన్నారు. బీఆర్ఎస్ కీలక నేతలతో పాటు.. తన మంత్రివర్గ సభ్యుల ఫోన్లు కూడా రేవంత్ రెడ్డి ట్యాపింగ్ చేయిస్తున్నారని తెలిపారు. మంత్రుల ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి సౌత్‌ఫస్ట్ పత్రిక నిజాలు బయటపెట్టిందని పేర్కొన్నారు. ఇద్దరు మంత్రులు సరదాగా చేసుకున్న సంభాషణను సీఎం రేవంత్ రెడ్డి ట్యాపింగ్ ద్వారా తెలుసుకున్నారని అన్నారు. ఈ క్రమంలోనే ఆ సంభాషణకు సంబంధించి ఓ మంత్రిని పిలిపించుకుని క్లాస్ తీసుకున్నారని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ చేస్తూనే రేవంత్‌రెడ్డి ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారు. దీనికి భాజపా కూడా మద్దతిస్తోంది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రజలకు ప్రైవసీ లేకుండా పోయింది. సీఎం అక్రమ ఆదేశాలు, మెప్పు కోసం రాజ్యాంగ హక్కులను హరించేలా వ్యవహరిస్తున్న పోలీసు అధికారుల్ని వదలబోం. కేసీఆర్, కేటీఆర్ కాదు.. ప్రజల స్వేచ్ఛను హరిస్తున్న రేవంత్‌రెడ్డి ముందు జైలుకు వెళ్తారు. సిట్‌కు ఇప్పటికే నేను సమాధానం పంపించాను. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఒక్క అధికారినే పదే పదే విచారణకు పిలవడం సరికాదు. ఇతర అధికారులను కూడా పిలిచి విచారించాలని ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు.

# సూపరింటెండెంట్‌ను సస్పెండ్ చేయాలి

తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డు పర్సన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి




**హైదరాబాద్ (జనంసాక్షి) :** బేగంపేట సిజిహెచ్ఎస్ హాస్పిటల్ సూపరింటెండెంట్ పెన్షనర్ల పట్ల వ్యవహరిస్తున్న తీరుని వ్యతిరేకిస్తూ ఆయనను వెంటనే సస్పెండ్ చేయాలని ఆసుపత్రి ఆవరణలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డు పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డు పర్సన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి మాట్లాడుతూ జోనల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు అని చూడకుండా గోపాల్ రెడ్డి గారిని "గెట్ అవుట్" అంటూ మాట్లాడడాన్ని తూర్పార బట్టారు. వివిధ అవసరాల నిమిత్తం ఆసుపత్రికి వచ్చే పెన్షనర్ల పట్ల ఆయన అసహనంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎంఎన్ రెడ్డి, ప్రభాకర్ నాయర్, సోమయ్య, కృష్ణమోహన్, డా ఎల్ అరుణ, పి. శివలింగం, ఎన్ రమేశ కొండల్ రావు, అశోక్ శంకర్ రావు, రాధాకృష్ణ, నాగేశ్వర్ రావు, అశోక్, ఎన్ బ్రహ్మచారి, రాజన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

## 25న ఢిల్లీలో ఓబిసి భాగీదారీ న్యాయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి విజ్ఞప్తి



**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఎఐసిసి ఓబిసి విభాగం అధ్వర్యంలో ఈనెల 25న ఢిల్లీలోని తల్కటోరా ఆడిటోరియంలో ' ఓబిసి భాగీదారీ న్యాయ సమ్మెళనం ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా ఓబీసీలకు ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ రంగాల్లో తగినంత ప్రాతినిధ్యం లభించడం లేదనీ, ఇందుకుగాను ఒక ఉద్యమాన్ని నిర్వహించాలన్న ఆలోచనతో కాంగ్రెస్ పార్టీ ఓబిసి విభాగం జాతీయ చైర్మన్ డాక్టర్ అనీల్ జైహింద్ అధ్వర్యంలో నిర్వహించే ఓబిసి భాగీదారీ న్యాయ మహా సమ్మెళనానికి ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు హాజరవుతున్నట్లు శేర్ నర్సారెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డెలిగేట్ ప్రతినిధిగా జిల్లా లేదా రాష్ట్ర యూనిట్ ద్వారా పాల్గొనాలనుకునే వారు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నాయకత్వంలో ఈనెల 25న ఢిల్లీలోని తల్కటోరా ఆడిటోరియంలో జరుగనున్న ఓబిసి భాగీదారీ న్యాయ సమ్మెళనం కార్యక్రమానికి టిపిసిసి అధ్యక్షుడు బి.మహేష్ కుమార్ గౌడ్ అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం నుండి ఓబిసి ప్రతినిధులు భారీగా హాజరై విజయవంతం చేయాలని టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఉపరాష్ట్రపతి రాజీనామాపై అనుమానాలు

ధన్‌ఖడ్ అనూహ్య నిర్ణయంపై ఏవో లోతైన కారణాలుండొచ్చు: కాంగ్రెస్
కేంద్రం పూర్తి క్లారిటీ ఇవ్వాలి..ఆప్ డిమాండ్

మంగళవారం ఆయన ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. 'ధన్‌ఖడ్ సోమవారం మధ్యాహ్నం 12.30 గంటలకు బిజినెస్ అడ్వైజరీ కమిటీకి అధ్యక్షత వహించారు. భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్రమంత్రి కిరణ్ రిజిజుతో సహా పలువురు దీనికి హాజరయ్యారు. చర్చ అనంతరం సాయంత్రం 4.30కు మళ్లీ సమావేశం కావాలని నిర్ణయించుకున్నారు. అయితే, మరోసారి భేటీకి రిజిజు, నడ్డా రాలేదు. దీంతో ఆగ్రహం వ్యక్తంచేసిన ధన్‌ఖఢ్ మంగళవారం మధ్యాహ్నానికి వాయిదా వేశారు. దీన్ని బట్టి సోమవారం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 4.30 మధ్య ఏదో పెద్ద విషయమే జరిగిందని జ్కైరామ్ రమేశ్ అనుమానం వ్యక్తం చేశారు. రిజిజు, నడ్డా ఉద్దేశపూర్వకంగానే సమావేశానికి గైర్హాజరయ్యారు. ఈక్రమంలోనే ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నట్లు ధన్‌ఖఢ్ ప్రకటించారు. ఆరోగ్య కారణాల దృష్ట్యా ఇలా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దాన్ని మనం గౌరవించాలి. కానీ, అందుకు చాలా లోతైన కారణాలు ఉన్నట్లు తెలుస్తోందని రమేశ్ రాసుకొచ్చారు. తన పదవీకాలంలో రైతుల సంక్షేమంపై ధన్‌ఖఢ్ నిర్భయంగా మాట్లాడేవారని రమేశ్ పేర్కొన్నారు. ప్రజాజీవితంలో న్యాయపరమైన జవాబుదారీతనం, సంయమనం గురించి గట్టిగా మాట్లాడారన్నారు. ఆయన నిబంధనలు, ప్రొటోకాల్‌కు కట్టుబడి ఉన్నారన్నారు. సోమవారం పార్లమెంటు వర్షాకాల సమావేశాలు మొదలైన సంగతి తెలిసిందే. తొలి రోజు కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ధన్‌ఖఢ్ రాత్రి అనూహ్యంగా రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పంపారు. అనారోగ్య కారణాల వల్లే తాను పదవి నుంచి వైదొలుగుతున్నట్లు అందులో పేర్కొన్నారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. ఈ క్రమంలోనే ఆయన వైదొలగాలని నిర్ణయించుకోవడం అనుమానాలను కలిగిస్తోంది. ధన్‌ఖఢ్ రాజీనామాతో రాజ్యసభ సమావేశాలను ప్రస్తుతానికి డిప్యూటీ- ఛైర్మన్‌గా ఉన్న జేడీయూ నేత హరివంశ్ నడిపించనున్నారు.ఉదయం నుంచి ఎగువసభను సజావుగా నడిపించిన ఆయన రాత్రికి తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ముర్ముకు పంపారు. దీంతో ఆయన రాజీనామాపై ప్రస్తుతం తీవ్రంగా చర్చ నడుస్తోంది. అనారోగ్య కారణాలతో పదవి నుంచి దిగిపోతున్నట్లు- ధన్‌ఖడ్ చెప్పినప్పటికీ.. ఆయన రాజీనామాపై ప్రతిపక్ష పార్టీలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. ఆరోగ్య కారణాలతోనే పదవి నుంచి దిగిపోతున్నట్లు- చెప్పారని.. దాన్ని మనం గౌరవించాలని జ్కైరాం రమేష్ వ్యాఖ్యానించారు. ఏది ఏమైనా ఆయన రాజీనామా వెనుక ఏదో లోతైన కారణమే ఉందని అనుమానం వ్యక్తం చేశారు.

### ఉపరాష్ట్రపతి 'అనూహ్య రాజీనామా'పై కేంద్రం క్లారిటీ ఇవ్వాలి: ఆప్ డిమాండ్

ఇంకా దాదాపు రెండేళ్లకు పైగా పదవీ కాలం ఉండగానే ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖఢ రాజీనామా చేయడం దేశ రాజకీయాల్లో సంచలనం సృష్టించింది. అనారోగ్య కారణాలతోనే తాను రాజీనామా చేసినట్లుగా ఆయన పేర్కొన్నప్పటికీ విపక్షాలు మాత్రం పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. ఉపరాష్ట్రపతి అకస్మాత్తుగా రాజీనామా చేయడంపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన వివరణ ఇవ్వాలని ఆప్ డిమాండ్ చేసింది. ఇది చాలా తీవ్రమైన అంశంగా పేర్కొంది. ఈ మేరకు ఆప్ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ దిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వ మౌనం, ప్రధాని నరేంద్ర మోదీ ఆలస్యంగా స్పందించడంపై పలు సందేహాలు లేవనెత్తారు. "రాజీనామా చేసిన తర్వాత చాలా సేపటికి ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్'లో పోస్టు పెట్టడం అంతా చూశాం. ఈ జాప్యం ధన్‌ఖడ్ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని ఒప్పించే ప్రయత్నం జరగలేదని సూచిస్తోంది. ఇంత ఉన్నతమైన రాజ్యాంగ పదవి నుంచి అకస్మాత్తుగా వైదొలగడం సమాధానం లేని ఎన్నో ప్రశ్నలు లేవనెత్తుతోంది" అని సంజయ్ సింగ్ అన్నారు. వైద్య పరమైన కారణాలను పేర్కొంటూ ధన్‌ఖడ్ తన ఉప రాష్ట్రపతి పదవికి సోమవారం రాత్రి రాజీనామా చేయడంపై అనేక ఊహాగానాలు చెలరేగుతున్న విషయం తెలిసిందే.

"ఉపరాష్ట్రపతి ఆరోగ్య కారణాల వల్ల రాజీనామా చేయడం బాధాకరం. అయితే వర్షాకాల సమావేశాల మొదటి రోజు ఆయన రాజీనామా చేయడం ఆశ్చర్యకరంగా ఉంది. ఈ ప్రభుత్వంలో ఏమి జరుగుతోంది? రాజీమానాకు ఆరోగ్యమే కారణం అయితే వర్షాకాల సమావేశానికి కొన్ని రోజుల ముందు లేదా తర్వాత రాజీనామా ఇవ్వవచ్చు" అని శివసేన (యూటీబీ) నాయకుడు ఆనంద్ దూబే అన్నారు."ఈ పరిణామం పూర్తిగా ఊహించనిది. భారత రాష్ట్రపతి దీనిని అంగీకరిస్తారని నేను అనుకోను. కొన్ని పరిణామాల పట్ల ఆయన అసంతృప్తిగా ఉండవచ్చు" అని సీపీఐ ఎంపీ పి.సంతోష్ కుమార్ అన్నారు.

నాకు వ్యక్తిగతంగా నచ్చలేదు: సిబల్

రాజ్యసభ ఎంపీ కపిల్ సిబల్ ధన్‌ఖడ్?ను దేశభక్తుడిగా అభివర్ణించారు. రాజీనామా చేయడానికి ధన్‌ఖడ్ ఆరోగ్య కారణాలను చెప్పినట్లు ఆయన గుర్తు చేశారు. ఆరోగ్య కారణాలు నిజమైతే కచ్చితంగా దాన్ని ఆమోదించి ముందుకు సాగాలని, దీనిపై తదుపరి చర్చ ఉండకూడదన్నారు. అయితే ఆయన రాజీనామాతో తాను వ్యక్తిగతంగా సంతోషంగా లేనన్నారు. ఎందుకంటే ఇప్పుడు తాను పార్లమెంటుకు వెళ్లినప్పుడు ఆయన్ను కలవలేను అన్నారు. వ్యక్తిగతంగా ఆయన రాజీనామా నచ్చలేదని చెప్పుకొచ్చారు. 'నాకు ఆయనతో చాలా మంచి సంబంధం ఉంది. ఆయన తన అభిప్రాయాన్నినిక్కచ్చిగా చెప్పేవారు. రాజ్యసభలో మాట్లాడటానికి నేను ఎక్కువ సమయం కోరుకున్నప్పుడు, ఆయన నాకు ఇచ్చేవారు' అని సిబల్ అన్నారు.

# విడాకుల కేసులో ఆసక్తికర పరిణామం

భర్త ఆదాయానికి మించి భరణం కోరడంపై సిజె అభ్యంతరం

**న్యూఢిల్లీ, జులై 22 (జనంసాక్షి) :** సుప్రీంకోర్టులో ఓ విడాకుల కేసులో భరణం చెల్లించే విషయంలో మంగళవారం ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. విడాకుల నేపథ్యంలో భర్త నుంచి భరణాన్ని మహిళ కోరడంతో.. భారత ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భర్త నుంచి విడాకులు తీసుకునే క్రమంలో తనకు ముంబైలో ఇల్లు, రూ. 12 కోట్ల నగదుతోపాటు బీఎండబ్ల్యూ కారు భరణంగా ఇప్పించాలంటూ తన పిటిషన్‌లో ఆమె కోరింది. ఈ పిటిషన్ సీజేఐ బీఆర్ గవాయి ముందుకు వచ్చింది. దీనిని ఆయన పరిశీలించి.. కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆమెతో సీజేఐ బీఆర్ గవాయి మాట్లాడుతూ.. మీరు బాగా చదువుకున్నారు. ఎంబీఏ కూడా చేశారు. ఐటీ- ఉద్యోగం సైతం చేస్తున్నారని.. మీరు బెంగళూరు, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో మీకు మంచి డిమాండ్ ఉందన్నారు. మీరు అక్కడ ఎందుకు ఉద్యోగం చేయకూడదంటూ ఆమెను సూటిగా ప్రశ్నించారు. మీరు కోరుతున్న ఇల్లు కల్పతరువులో ఉందన్నారు. అది కూడా బిల్డర్ చేతిలో ఉందని గుర్తు చేశారు. అదీకాక మీ వివాహమై కేవలం 18 నెలలు మాత్రమే అయిందన్నారు. ఆ క్రమంలో మీరు నెలకు కోటి రూపాయిల నగదు అడుగుతున్నట్లుగా ఉందని పేర్కొన్నారు. సీజేఐ వ్యాఖ్యలపై ఆ మహిళ స్పందిస్తూ.. విడాకులు కోరుతున్న తన భర్త బాగా ధనవంతుడని చెప్పింది. తనకు స్కిజోఫ్రెనియా ఉందని.. అందుకే విడాకులు ఇస్తున్నట్లు అతడు స్పష్టం చేశారన్నారు. అయితే తనకు స్కిజోఫ్రెనియా ఉన్నట్లు- కనిపిస్తుందా? అంటూ సీజేఐను ఈ సందర్భంగా ఆమె ప్రశ్నించింది. ఇంతలో భర్త తరపు న్యాయవాది మాధవి దివాన్ జోక్యం చేసుకున్నారు. ఆమె ఉద్యోగం చేస్తుందన్నారు. ఇలా ప్రతి దానిని డిమాండ్ చేయడం సరికాదని వ్యాఖ్యానించారు. ఆ క్రమంలో సీజేఐ బీఆర్ గవాయి స్పందిస్తూ.. విడాకుల కోసం పిటిషన్ దాఖలు చేసిన నీ భర్త ఆస్తి.. అతడి తండ్రిదని స్పష్టం చేశారు. ఇక ఆ యువతి అందుకు సమాధానమిస్తూ.. తన భర్త బ్యాంక్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తూనే మరోవైపు రెండు వ్యాపారాలు చేస్తున్నారని చెప్పారు. తనకు కుమారుడు ఉన్నాడని.. అతడిని తనకు ఇవ్వాలని కోరినట్లు చెప్పారు. కానీ తనకు స్కిజోఫ్రెనియా ఉందన్నాడని తెలిపారు. అందుకే తన నుంచి విడాకులకు అతడు దరఖాస్తు చేశాడని వివరించారు. ఆ క్రమంలో తన కుమారుడిని తనకు ఇవ్వలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తాను ఉద్యోగం సైతం చేశానని తెలిపారు. అయితే ఆ ఉద్యోగానికి తన భర్త బలవంతంగా రాజీనామా చేయించారని సీజేఐకి ఈ సందర్భంగా వివరించింది. మరోవైపు ఆమె భర్త పన్ను రిటర్న్‌లను కోర్టు పరిశీలించి.. అతడి ఆదాయం తక్కువగా ఉందని గుర్తించింది. ఆ క్రమంలో ఫ్లాట్ తీసుకుని మంచి ఉద్యోగాన్ని వెతుక్కొండంటూ ఆమెకు సూచించారు. అలా కాకుంటే.. రూ. 4 కోట్లు- భరణం తీసుకుని.. పుణె, హైదరాబాద్, బెంగళూరులో మంచి ఐటీ- ఉద్యోగాన్ని సంపాదించాలన్నారు. మీరు బాగా చదువుకుని కూడా.. బతుకు తెరువు కోసం ఇలా అడగడం భావ్యం కాదని భారత ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయి అభిప్రాయపడ్డారు. అనంతరం ఈ కేసులో తీర్పును ఆయన రిజర్వు చేశారు.

# ఈడీ విచారణకు సమయం కావాలి

నేటి విచారణకు హాజరు కాలేనన్న రానా

**హైదరాబాద్, జులై 22 (జనంసాక్షి) :** ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ కేసులో ఇడి విచారణకు సమయం కావాలని నటుడు దగ్గుబాటి రానా కోరారు. ఈడీ జారీ చేసిన సమన్ల ప్రకారం రానా దగ్గుబాటి జూలై 23న విచారణకు హాజరు కావాల్సి ఉంది. అయితే నేటి విచారణకు రానా దగ్గుబాటి హాజరు కావట్లేదు. ఈ విచారణకు మరింత సమయం కావాలని ఈడీని రానా కోరినట్లు సమాచారం. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ టాలీవుడ్‌తో పాటు పలు ఇండస్ట్రీలో ఉన్న సినీ ప్రముఖులకు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నోటీసులు అందుకున్న వారిలో రానా దగ్గుబాటి, ప్రకాష్ రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి తదితరులు ఉన్నారు. వీరికి ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ప్రచారానికి సంబంధించి ఈడీ మనీలాండరింగ్ కోణంలో విచారణ జరుపుతోంది. ఈ యాప్‌ల ద్వారా కోట్లాది రూపాయల అక్రమ లావాదేవీలు జరిగాయని ఈడీ అనుమానిస్తోంది. బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన సినీ సెలబ్రిటీ-లు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై ఈడీ కేసులు నమోదు చేసింది. రానా దగ్గుబాటి గతంలో జంగ్లీ రమ్మీ అనే యాప్‌ను ప్రమోట్ చేశాడని ఆరోపణలు ఉన్నాయి. అయితే, రానా పీఆర్ టీమ్ దీనిపై స్పందిస్తూ.. చట్టబద్ధంగా ప్రభుత్వం ఆమోదించిన గేమింగ్ యాప్‌లకు మాత్రమే రానా బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించాడని ఆ ఒప్పందం 2017లోనే ముగిసిందని అతడి టీమ్ తెలిపింది.

# మానవ హక్కుల సంక్షోభం

## ప్రజాస్వామ్యంపై నీడలు




**మనుషులందరూ సమానమని, సమాన హక్కులతో స్వేచ్ఛగా జన్మించారని ఐక్యరాష్ట్ర సమితి 1948లో ప్రకటించిన మానవ హక్కుల సననామం ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా కాలరాస్తోంది. ప్రజలు రోజువారీ జీవితంలో ఈ సూత్రాలను మరచినా, పరిపాలనలో న్యాయం, సమానత్వం కాపాడాల్సిన పాలకులే వీటిని విస్మరిస్తున్నారు. జాతి, మతం, కులం, లింగం వంటి భేదాలతో వివక్ష, హింస, అణచివేత పెరుగుతున్నాయి. బి.ఎస్. రాములు ఈ దుస్థితిని ప్రశ్నిస్తూ, యుద్ధాలు, మత విద్వేషాలు, అసమానతలు చీల్చివేస్తున్న సమాజంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ఓటు శక్తిని ఉపయోగించాలని, శాంతియుత సహజీవనం కోసం ప్రజలు ఐక్యంగా నిలవాలని ఉద్వేగంతో పిలుపునిస్తున్నారు. అధికార దుర్వినియోగం, ఆయుధ ఉత్పత్తి, ధరల పెరుగుదల, ఉద్యోగ నష్టాల నడుమ ప్రపంచం రెండో ప్రపంచ యుద్ధ ఛాయల వైపు పరుగెత్తుతోంది. ఈ సంక్షోభంలో మేధావులు, కళాకారులు, ప్రజలు కలిసి శాంతి, న్యాయం కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైంది.**


**రోజువారీ** జీవితంలో పడి మనుషులందరు సమానమే , అందరికీ సమాన హక్కులున్నయని మరిచి పోతే ఎట్లా? రోజవారీ జీవితంలో పైరులు మరిచి పోతే అర్థం చేసుకోవచ్చు. కాని పరిపాలనలో ఆచరించాల్సిన పాల కులే మరిచి పోతే ఎట్లా? ఇక వారున్నదెందుకు?? ఈ ప్రశ్న వేసుకోవలసి రావడం పరిస్థితి తీవ్రతను తెలుపుతుంది. ఐక్య రాజ్య సమితిని ఏర్పరచుకొని మనం ఇలా పేర్కొన్నాము. "మనుషులందురు స్వేచ్ఛగా" జన్మించారు. గౌరవ ప్రదంగాసమాన హక్కులను కలిగివున్నారు. ఒకరితో ఒకరు సోదర భావంతో వ్యవహరించాలి. జాతి రంగు లింగ, భాష , మతం, రాజకీయ లేదా ఇతర అభిప్రాయం, జాతీయ లేదా సామాజిక మూలం, ఆస్తి, పుట్టుక, లేదా ఇతర హెూదా వంటొ ఏ విధమైన భేదం లేకుండాఅన్ని హక్కులను స్వేచ్ఛలను ప్రతి ఒక్కరు కలిగి వుండే హక్కు వుంది. ప్రతి ఒక్కరికి జీవించే హక్కు స్వేచ్ఛ, మరియు వ్యక్తిగత భద్రత హక్కు. ఎవరినీ బానిసత్వంతో బంధించకూడదు. ఎవరూ హింసకు, అవమానకరమైన అమానుషమైన హింసకు గురి కాకూడదు. చట్టం ముందు ఒక వ్యక్తిగా ప్రతి చోటా గుర్తింపు పొందే హక్కుం ది. చట్టం ముందు అందరు సమానమే.

దోషిగానిరూపించ బడేవరకు నిర్దోషిగా హక్కులు కలిగి వుంటారు. ఏ ఒక్కరి జాతీయతను ఏక పక్షంగా తొలగించకూడదు. వివాహానికి జీవిత భాగస్వాముల స్వేచ్ఛగా పూర్తి సమ్మతితో మాత్రమే వివాహం జరుగుతుంది. ప్రతి ఒక్కరికీ భావ ప్రకటన స్వేచ్ఛ వుంటుంది. ప్రతి ఒక్కరికీ తన దేశ ప్రభుత్వంలో ప్రత్యక్షంగా లేదా స్వేచ్ఛగా ఎంపిక చేసుకునే ప్రతినిధుల ద్వారా పాల్గొనే హక్కుంది. ప్రతి ఒక్కరికీ సామాజిక భద్రత,ఉపాధి ఎన్నుకునే హక్కు ఉంటుంది. సరైన వేతనం పొందే హక్కు, ట్రేడ్ యూనియన్లు పెట్టుకునే హ క్కు వుంటుంది. మాతృత్వం, బాల్యం ప్రత్యేక శ్రద్ధకు అర్హులు. వివాహం కా కుండా పుట్టినా అందరికి ఒకే సామాజిక రక్షణ ఉంటుంది." ఈ మానవ హక్కుల ప్రకటనను10 డిసెంబర్ 1948లో ఐక్యరాజ్య సమితి జనరల్ అసెం బ్లీ( తీర్మానం 217A ద్వారా ఆమోదించ బడ్డాయి. ఇవి 26 నవంబర్ 194 9న ఆమోదించిన భారత రాజ్యాంగంలో పలు ఆర్టికల్స్‌గా పొందుపరచబడ్డాయి. ఈ రాజ్యాంగం అమలు జరుపుతామని ప్రమాణం చేసి, ఐక్య రాజ్య సమితిలో సభ్యత్వం పొంది మానవ హక్కులను గౌరవించే భారత దేశంలో పాలకులు ప్రజలు బుద్ధిజీవులు వీటి రక్షణకు పూనుకోవడం అవసరం.

నననఎందరో బుద్ధి జీవులు. ఒక రంగానికి జీవితాన్ని అంకితం చేస్తారు. అనుభవాలు సాధిస్తారు. సామాజాన్ని సాహిత్యాన్ని, సైన్సును కొన్ని అడుగులు ముందుకు వేయిస్తారు. సమాజానికి మార్గదర్శులై ముందుకు సాగుతారు. ఇపుడు ప్రపంచ వ్యాప్తంగా ఒక్కటై ముందుకు నడపాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రజల ఓట్లతో నెగ్గి ప్రజలకు అందుబాటులో లేకుండా పోవడం ప్రజాస్వామ్యంలో ఒక దుస్థితి. ప్రజలకు సేవ చేయడానికని ఎన్నుకుంటే ప్రజలపై గుర్రమెక్కడం ఆ ఉన్నంత సేపు నియంతలా మారడం అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంపును చూస్తున్నాం. ప్రపంచ దేశాల మీద హుంకరిస్తున్నాడు. అందరిని శాసిస్తానంటున్నాడు. డాలర్ కు బదులుగా ప్రపంచ విపణిలో వేరే కరెన్సీ పెట్టుకుంటే ప్రపంచాన్నే కుప్ప కూలుస్తానంటున్నాడు. ఆయా దేశాల్లో రాష్ట్రాల్లో జాతుల్లో మతాల్లో కులాల్లో ఎవరి పరిధిలో వాల్లు వాల్ల మాట తీరు మారుతున్నది. ప్రజలను సంబోధించి మాట్లాడడం బదులు ప్రత్యర్థులను సంబోధించి మాట్లాడుతూ హుంకరిస్తు న్నారు. అమెరికా అధ్యక్షుడు అమెరికా ప్రజల గురించి మాట్లాడడం లేదు. వారి చర్యలు అమెరికా ప్రజలకు ఎలా మేలు చేస్తాయో చెప్పడం లేదు. ఆయనను ప్రపంచ దేశాలు ఎన్నుకోలేదు. ప్రపంచ దేశాలు ఎన్నుకున్న ఐక్య రాజ్య సమితి అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి మాట్లాడడం లేదు. హెడ్ మాస్టర్, క్లాస్‌లో లేనపుడు కొట్లాడుకనే పిల్లల్లా ఇరాన్,ఇజ్రాయిల్, గాజా పాలస్తీనా, రష్యా, ఉక్రేయిన్, సిరియా ఆట బంతుల్లా డ్రోన్లు బాంబులు విసురుకుంటున్నారు. రెండో ప్రపంచ యుద్ధం నాటి పరిస్థితులకు పరుగు తీస్తున్నారు. ప్రజలు వీరికి అధికారం ఇచ్చింది ఇందుకేనా?? ప్రశాంతంగా బతకాలనుకుని ఎన్నుకుంటే దేశాల మధ్య చిచ్చులు, మతాల మధ్య చిచ్చులు, వర్గాల మధ్య చిచ్చులు పెడుతున్నారు. ఆయుధాల ఉత్పత్తి పెంచుతున్నారు. ధరలు పెరుగుతున్నాయి. ఉద్యోగాలు పోతున్నాయి. చదువులు ఆగిపోతున్నాయి. దశాబ్దాల కష్టంతో కట్టుకున్న భవనాలను నేల మట్టం చేస్తున్నారు. కని పెంచి పెద్ద జేసిన యువకులను,పసి పిల్లలను చంపుతున్నారు. ప్రజలు అధికారం ఇచ్చింది ఇతర దేశాల ప్రజలను, ఇతర మతాల ప్రజలను చంపడానికా? శాంతియుత సహజీవనం కోసమా?

ఐక్య రాజ్య సమితి పలకదు. ప్రపంచ వ్యాప్తంగా గల మేధావులు, శాస్త్ర వేత్తలు, క్రీడాకారులు, న్యాయ కోవిదులు, సినిమా తారలు, సెలబ్రిటీలు, కళాకారులు, జర్నలిస్టులు, సోషల్ మీడియా కలిసి ఈ స్థిని మార్చాల్సి వుంది. ఒక నాడు శాంతి సహజీవనం కోసం అమెరికా రష్యా , ఫ్రాన్సు, ఇంగ్లాండు చైనా దేశాలు రాజ్య సమితి నిర్మాణం చేయాలని నినదించారు. అలాంటి వారంతా ఇపుడేమయ్యారు? రెండో ప్రపంచ యద్ధ కాలంలో అమెరికా అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ డి రూజ్ వెల్ట్, బ్రటన్, ఫ్రాన్స్, సోవియట్ రష్యా, చైనా చెరవ తో ఏర్పరచిన దృష్టి ఏమై పోయింది? ఇపుడు అమెరికా, ఫ్రాన్సు, యూరప్ దేశాలే స్వయంగా ఆయుధాలు అమ్ముతూ యుద్దాలను ప్రేరేపిస్తుంటే ప్రపంచ పౌరులిపుడేం చేయాలి? ఐక్య రాజ్య సమితి మానవ హక్తుల ప్రకటన, బాలల, మహిళల హక్కుల ప్రకటన, సమానత్వం, యుద్దాల్లో మహిళలపై అత్యాచారాలకు వ్యతిరేకంగా గొప్పగా ప్రకటించుకున్నాము. అదంతా ఇపుడేమై పోయింది? అంతర్జాతీయ న్యాయ స్థానము ఈ లక్ష్యాలు ఆదర్శాలు ఏమైపోయాయి? దండకారణ్యంలో కగార్ పేరిట మనుషరుల్ని చంపేస్తాం అని సాయుధ పోలీసులను సైనికులను ఇతర దేశాల మీద యుద్ధం చేసినట్టుగా తన ప్రజలను తాను చంపడం ఏమిటి? ఇక్కడ బతుకుతూ ఓటు వేసిన వారిని నీవీ దేశ పౌరుడివి గా నిరూపించుకో అని ఓటర్ల లిస్టు నుండి పేర్లు తొలగించడం ఏమిటి? హిందువులు, సిక్కులు, బౌద్ధులకు తప్ప ఇతరులకు రిజర్వేషన్లు వర్తించవు అని ప్రకటించడం ఏమిటి?

రాజ్యాంగాన్ని చదవకుండా పరిపాలన సాగిస్తే, కోర్టుల పరిధికి రాని విషయాలు ఇలా సాగిపోతుంటే, ఎన్నికల ముందు యుద్దాలు, మత విద్వేషాలు, భాష విద్వేషాలు, కులాల చిచ్చు మొదలైనవి పెంచి పోషిస్తే నిజమైన ప్రజాస్వామ్య విలువలు కాపాడు కోవలసింది ప్రజలే.! దుర్మార్గ చట్టాలు పెరిగి పోతున్నాయి. కారణాలు చెప్పకుండా ఏండ్ల తరబడి జైల్లో పెట్టే చట్టాలు తెచ్చారు. బుద్ధి జీవులు ఇపుడు ప్రజలను కదిలించి ప్రపంచాన్ని ముందుకు నడపాల్సిన సమయం ఆసన్నమైంది. ఓటు విలువ తెలిపి ఓటు ద్వారానే వారిని వదిలించుకోవడం, అమెరికా ,ఇద్రాయిల్, ఇండియా తదితర దేశాల అస్తవ్యస్థ పాలకులను వదిలించుకోవడం అవసరం. దేషం, అవమానాలు, యుద్దాలు లేని హింస లేని సమాజాన్ని నిర్మించుకుందాం .



యుగకర్త సామాజిక తత్వవేత్త
**బి ఎస్ రాములు**
తెలంగాణ రాష్ట్ర బీసీ
కమిషన్ తొలి చైర్మన్
8331966987

# బలవంతపు యుద్ధం..

## ఇజ్రాయెల్ సైనికుల బలవన్మరణం



'నేను ఎన్నో మృతదేహాల వాసనను భరించాను. ఇక భరించలేను' ఇది గాజా స్ట్రిప్, లెబనాన్ యుద్ధంలో సైనిక సేవల్లో పాల్గొన్న డానియర్ ఎడ్రీ అనే సైనికుడు తన సూసైడ్ నోట్ లో రాసిన వ్యాఖ్యలివి. ఒక ఏడాది పాటు ఆపరేషనల్ డ్రైవర్ గా పని చేసిన అతను.. తీవ్రమైన మానసిక ఒత్తిడితో 2025లో జూలైలో బిరియా ఫారెస్ట్ లో తనను తాను గన్ తో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గాజాలో యుద్ధ అనుభవాల తర్వాత ఎలిరాన్ మిజ్రాహీ అనే సైనికుడు పోస్ట్-ట్రామాటిక్ స్ట్రెస్ డిజార్డర్ (పీటీఎస్డీ) అనే మానసిక వ్యాధితో బాధపడుతూ.. మళ్లీ యుద్ధానికి పిలిచే ముందు బలవన్మరణానికి పాల్పడ్డాడు. గోలానీ బ్రిగేడ్ కు చెందిన మరో సైనికుడు స్దేతైమన్ సైనిక స్థావరంలో తన సహచరుడి రైఫిల్ తో కాల్చుకొని సూసైడ్ చేసుకున్నాడు. ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. 2023 అక్టోబర్ లో హమాస్-ఇజ్రాయెల్ యుద్ధం ప్రారంభమైన తర్వాత ఎంతో మంది ఇజ్రాయెలీ సైనికులు మానసిక కుంగుబాటుతో ప్రాణాలు తీసుకున్నట్టు అనేక నివేదికల ద్వారా స్పష్టమవుతున్నది.

యుద్ధకాంక్షతో గాజాలో మారణహెూమాన్ని సృష్టించడమే కాకుండా.. లెబనాన్ తోపాటు పలు దేశాలపై తరచూ దాడులకు పాల్పడుతూ సామాన్య ప్రజల ప్రాణాలు తీస్తున్న ఇజ్రాయెల్.. సొంత సైనికుల ప్రాణాల గురించి కూడా పట్టించుకోవడం లేదని స్పష్టమవుతున్నది. గాజాలో 2023 అక్టోబర్ లో యుద్ధం ప్రారంభమైన తర్వాత సుమారు 390 మంది సైనికులు మరణించినట్టు స్వయంగా ఐడీఎఫ్ వెల్లడించింది. అయితే ఇవి దీనికి రెట్టింపు ఉండవచ్చని తెలుస్తున్నది. సైనికుల కొరత కారణంగా ఇజ్రాయెల్ రిజర్విస్టుల పేరుతో లక్షలాది మందిని బలవంతంగా యుద్ధభూమిలోకి పంపిస్తున్నది. గాజాలో యుద్ధాన్ని విస్తరించడానికి ఇజ్రాయెల్ సుమారు మూడు లక్షల మంది రిజర్విస్టులను పిలిచింది. వీరిలో చాలా మందికి యుద్ధంలోకి వెళ్లడానికి ఇష్టం లేకపోయినా.. బలవంతంగా వెళ్లాల్సి వచ్చింది. మానసిక సమస్యలతో బాధపడుతున్న వారిని కూడా యుద్ధంలోకి తిరిగి పంపించినట్లు హారెట్జ్ అనే మీడియా సంస్థ తన నివేదికలో పేర్కొన్నది. 'మా సైనికులు యుద్ధం చేయడానికి నిబద్ధత చూపడం లేదు. అందుకే మేము మానసికంగా అస్థిరంగా ఉన్న వారిని కూడా నియమించుంకోవాల్సి వస్తున్నది' అని ఒక సైనిక అధికారి తమకు చెప్పినట్లు హారెట్జ్ తన నివేదికలో పేర్కొన్నది.

**తీవ్రమైన మానసిక ఒత్తిడి..**

సాధారణ పౌర జీవితంలో ఉన్న వారిని రిజర్విస్టులుగా.. గాజా, లెబనాన్ లో యుద్ధం కోసం ఇజ్రాయెల్ బలవంతంగా పంపించింది. యుద్ధ ఒత్తిడి, ఉద్యోగ, కుటుంబ బాధ్యతలతో ఈ రిజర్విస్టులు తీవ్ర మానసిక ఆరోగ్య సమస్యలకు గురయ్యారు. పదేపదే హింసాత్మక దృశ్యాలు, పౌర మరణాలు చూడడంతోపాటు మృతదేహాల రవాణా వంటి భయానక అనుభవాలను ఎదుర్కోవడంతో వారు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. దీంతో సైనికుల్లో పోస్ట్-ట్రామాటిక్ స్ట్రెస్ డిజార్డర్ (పీటీడీఎస్) బాధితుల సంఖ్య పెరిగినట్టు అనేక నివేదికలు చెబుతున్నాయి.

**పెరుగుతున్న ఆత్మహత్య సంఖ్య..**

బలవంతంగా యుద్ధంలోకి నెట్టడం, మానసిక ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయడంతో ఇజ్రాయెల్ సైనికుల ఆత్మహత్యల సంఖ్య కూడా క్రమంగా పెరుగుతున్నది. ఇజ్రాయెలీ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) ఆత్మహత్యల గురించి అధికారికంగా ప్రకటించకపోయినప్పటికీ.. హారెట్జ్, అల్ మయాదీన్ వంటి మీడియా సంస్థలు పలు అంశాలను వెలుగులోకి తెస్తున్నాయి. గాజాలో యుద్ధం ప్రారంభమైన 2023 అక్టోబర్ నుండి 43 మంది సైనికులు ఆత్మహత్య చేసుకున్నట్లు ఈ సంస్థలు నివేదించాయి. ఈ సంఖ్య 2011 తర్వాత అత్యధికమని పేర్కొన్నాయి. కాగా, ఈ ఆత్మహత్యల్లో ఎక్కువ భాగం రిజర్విస్టులదని, వీరు గాజా, లెబనాన్‌లోని యుద్ధ రంగాల్లో తీవ్రమైన హింసను చూశారని పేర్కొన్నాయి.

**పట్టించుకోని ఇజ్రాయెల్**

యుద్ధంలో ఇజ్రాయెల్ సైనికులు ప్రాణాలు కోల్పోతున్నా.. మానసిక సమస్యలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నా.. ఆ దేశ పాలకులు పట్టించుకోవడం లేదు. సైనికులకు మానసిక ఆరోగ్యం విషయంలో సహాయమందించడానికి 800 మంది మానసిక ఆరోగ్య అధికారులను నియమించినప్పటికీ.. చాలా మంది సైనికులు తగిన సమయంలో సహాయం పొందలేకపోతున్నారు. ఇజ్రాయిల్ రక్షణ మంత్రిత్వ శాఖ లెక్కల ప్రకారమే.. సుమారు పదివేల మంది మంది సైనికులు శారీరక లేదా మానసిక గాయాలతో బాధపడుతున్నారు. వీరిలో 35% మంది తీవ్ర మానసిక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఒక నివేదిక ప్రకారం సుమారు తొమ్మిది వేల మంది సైనికులకు మానసికంగా అశక్తులుగా ఇజ్రాయెల్ వర్గీకరించింది. అయితే ఈ వాస్తవాలన్నింటినీ బహిర్గతం చేయడానికి ఇజ్రాయెల్ భయపడుతున్నది. మరోవైపు ఆత్మహత్య చేసుకున్న సోల్జర్స్ కు సైనిక అంత్యక్రియలు చేయడానికి కూడా నిరాకరిస్తున్నది.



**- మహమ్మద్ ఆరిఫ్**
7013147990



## చీకటి - వెలుగు

అంతా చీకటి
ఒక్క తార కూడా లేదు ఆకాశంలో.
మనసు నిండా నిశ్శబ్దం మాత్రమే.
ప్రశ్నలెన్నో..
జవాబులేమీ లేని వెలితి.
కానీ తెలుసా?
ఈ చీకటి కూడా ఒక దశ.
వెలుగు పుట్టే ముందు
భూమి ఇలానే మౌనంగా ఉంటుంది.
ఎందుకంటే..
వెలుగు రాకముందే
చీకటి గట్టిగా అరిస్తుంది.
ఈ క్షణం కూడా గడుస్తుంది.
వెన్నెల మళ్ళీ వెనక్కి వస్తుంది.
నీ అంతఃకరణం వెలుగుతో నిండుతుంది.
చీకటి ఉన్నదంటే
వెలుగు రావాల్సిందే!

**బాలాజీ పోతుల**
8179283830

## ఎందుకో..!!





ఆ కలం
లిఖించమంటే
సకిలిస్తుంది

వెక్కిరింతలకు
పక్కనే చేరిపోయి
పుక్కిలింతల్ని
స్వీకరిస్తుంది
కావ్యమై రమ్మంటే

పాశాన గీతమై
ఆలపిస్తుంది
శ్రావ్యంగా పాడమంటే
విరహ పల్లవిగా
జ్వలించే రాగం తీస్తుంది
నక్కిన చూపుల వెనుక

కుక్కిన పేనులా వుంటుంది
కొక్కికి చిక్కున్న చొక్కాలా
వేలాడుతూ వుంటుంది
గురివిందలా మారిపోతూ
సమాజాన్ని చుడుతూ
రంగుల్ని చల్లిపోతుంది
నీతిని ప్రదర్శన చేస్తూ
నమ్మకానికి ఉరి బిగిస్తుంది
రాయమంటే
చప్పున రాజుకుంటుంది

కదిలిస్తే నరాలు తెంపేలా
లోతుగా గీసుకుంటుంది
రుతువుకు ఒక రంగును
కాలానికి ఒక హంగును
మారుస్తూ వెళ్తూ
శూన్యంలో కలిసిపోతుంది
నేటి నైజం ఇంతే కాబోలు
ఎందుకో మరి!


**- నరెద్దుల రాజారెడ్డి**
సెల్ : 9666016636

## కాదేదీ కవితకనర్హం

కాలానికి తెలుసా,
జ్ఞాపకమై మిగిలిపోతుందని!
విశ్వానికి తెలుసా,
సృష్టి రహస్యం అంతుచిక్కనిదని!
వర్తమానానికి తెలుసా,
భవిష్యత్తు ఊహకందనిదని!
జీవితానికి తెలుసా,
ప్రయాణం పూలపాన్పు కాదని!
గెలుపుకి తెలుసా,
నడిచే బాట కష్టమైనదని!
గమ్యానికి తెలుసా,
ప్రతీ మలుపు ముఖ్యమైనదని!
చెలిమికి తెలుసా,
స్నేహబంధం విడదీయలేనిదని!
సమయానికి తెలుసా,
గడిచిన క్షణం తిరిగిరాదని!
శాంతికి తెలుసా,
సంధికి ఆరంభమైందని!
ధర్మానికి తెలుసా,
నమ్ముకుంటే నష్టం వాటిల్లదని!
మంచికి తెలుసా,
చరిత్ర పుటల్లో నిలిచిపోతుందని!
మనసుకి తెలుసా,
రెండక్షరాల ప్రేమ అనంతమైనదని!
నదికి తెలుసా,
కడలి ఒడిలో వాలిపోతుందని!
ప్రకృతికి తెలుసా,
ప్రపంచం తనకు దాసోహమైనదని!
కావ్యానికి తెలుసా,
కలానికి అలుపు లేదని!
కవిత్వానికి తెలుసా,
కాదేదీ కవితకనర్హమని!!

- దివిజ

# సత్య శోధనకు సిద్ధం కాని మోడీ-షా ప్రభుత్వం



గత 18 నెలలుగా కార్పొరేట్ల కోసం మోడీ-షా ప్రభుత్వం కొనసాగిస్తున్న ఆదివాసీలపై యుద్ధం మధ్యభారత అడవుల్లోని అన్ని నదులలో నెత్తురును పారిస్తున్నది. దేశం మొత్తం ఆపరేషన్ కగార్‌ను ఆపివేయాలని శాంతి చర్చలు కొనసాగించాలని ఒక బలమైన గొంతుకను వినిపిస్తున్నా, నేను నిర్మూలిస్తాను, అంతమొందిస్తాను అనే ఒక హంతక భాషనే అమిత్‌షా మాట్లాడుతున్నాడు. మనం ఆయనకు సమాధానంగా కాదు గాని, ప్రజాస్వామ్యంలో పాలకులుగా ఉన్నవాళ్ళు అనుసరించాల్సిన మార్గం కాదు, మాట్లాడాల్సిన భాష కాదని, మనందరం చెబుతున్నాం. ఇది కేవలం కార్పొరేట్ల కోసం మోడీ-షా ప్రభుత్వాలు బంధించి బందూకులతో అంతమొందించి ఎన్‌కౌంటర్‌గా ప్రకటిస్తున్న దుర్మార్గమైన పాలన అని మేధావి వర్గం ఘోషిస్తున్నది. వారి శక్తి కూడా సరిపోకుండా చేయడం కోసమే 2018లో బీమా కొరెగావ్ ఊపా కుట్ర కేసులో అనేక మంది మేధావులను ఇప్పటి వరకు జైలుపాలు చేసింది. ఒకరిద్దరినైతే వ్యవస్థీకృత హత్యకు కూడా గురి చేసింది. 70, 80 ఏళ్ళ వృద్ధులు ఆదివాసీల కోసం ప్రజల కోసం రాజ్యాంగం కల్పించిన హక్కుల కోసం నిరంతరం మాట్లాడినవాళ్ళు, ఉద్యమించిన వాళ్ళు. అందులో ఫాదర్ స్టాన్‌స్వామి, ప్రొఫెసర్ సాయిబాబా ముందు వరుసలో నిలబడ్డారు. నేరస్థుడే కాని పాండునరోటే జైళ్ళోనే అంతమొందించబడ్డాడు. ఇది ఒకవైపున్నటువంటి దేశ సామాజిక పరిస్థితి. మరొక వైపు చట్టం, న్యాయస్థానాలు పేద ప్రజలకు ఉపయోగపడడం లేదని కొంత మంది ఉద్యమకారులు సాయుధ పోరాటలను నమ్ముకొని సాయుధ ఉద్యమాలను కొనసాగిస్తున్నారు. అది ఈశాన్యతూర్పు రాష్ట్రాలలో జాతి సాయుధ ఉద్యమాలుగా కొనసాగుతున్నాయి. అవి ఇప్పటివరకు ఏవి కూడా నిశ్శబ్ధం కాలేక పోయాయి. కానీ మణిపూర్‌లో మాత్రం కూకీ, మైధీ తెగల మధ్య పూడ్చలేని వెలితిని సృష్టించి శతృవులుగా చూపెట్టి ఒకరినొకరు అంతమొందించే స్థితికి డబుల్ ఇంజన్ సర్కార్ మోడీ ప్రభుత్వం చేరిపోయింది. కనీసం అక్కడనైనా సరే కూకీ తెగల సహాయంతో మణిపూర్‌లో కూడా ప్రజస్వామిక హక్కుల సంఘాల సమన్వయం సంస్థ నిజనిర్ధారణ చేయగలిగింది. కానీ మధ్యభారతంలో 18 నెలలుగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్ హత్యాకాండపై ఏ ఒక్క హక్కుల సంఘం కూడా చత్తీస్‌ఘడ్‌లో నిజనిర్ధారణ నిర్వహించలేక పోయింది. నిజమంటే మోడీషాలకు ఎంత భయమో అర్థం చేసుకోవచ్చు. ఏ ప్రభుత్వమైనా తన పాలనా కాలంలో జరిగిన అన్ని ఘటనలపై ప్రజల వైపు నుంచి కూడా సత్యశోధనకు సిద్ధపడ్డప్పుడే ఆ పాలనలో ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ విలువలు నిలబడి ఉంటాయి. అందరినీ, అన్ని సంస్థలను నిశ్శబ్దం చేసి పాలకుడుగా ఆదివాసీల రక్తాన్ని పారిస్తూ నరసంహారాన్ని కొనసాగించడం అమిత్‌షా లాంటి పోలీసు మంత్రులే కాదు ఎవరైనా చేయగలుగుతారు. కానీ విలువలకు నిజాయితీకి నిలబడి ఉండడమే ప్రజాస్వామిక వాదులుగా వారి కర్తవ్యం. దేశాధినేతలుగా ఉన్నందుకు వారి నియంత్రణలో అన్ని సాయుధ సైనిక బలగాలన్ని వారి ఆధీనంలో ఉంటాయి. కానీ అలా అనుకొనే 1975లో ఇందిరాగాంధీ కూడా ఎమర్జెన్సీ విధించి ప్రజల వ్యతిరేకతను మూటకట్టుకోవడంలో ముందుంది. అంతే కాక అపరేషన్ బ్లూస్టార్ విషయంలో తాను కొనసాగించిన హత్యాకాండతో రక్షక అనుచరుడే హంతకుడుగా మారాడు. ఇవి చరిత్రలో జరిగిన కొన్ని సత్యాలు. కానీ నేడు మోడీ అమిత్‌సాలు కొనసాగిస్తున్న మారణ హోమం నరసంహారం వెలుగుచూడడం లేదు. మీడియా మొత్తం మోడీ నియంత్రణలోకి వెళ్ళిపోయింది. వెళ్ళని మీడియా ముఖేష్ చంద్రాకర్ జర్నలిస్టులాగా హత్యగావించబడింది.

దేశంలో ప్రశ్నించడానికి మేధావులను లేకుండా చేయడమే ఊపా నిర్బంధ కాండ బలంగా కొనసాగించాయి. దేశంలో ఉద్యమించే ప్రజాసంఘాలు ఏవీ లేకుండా అన్ని సంఘాల నాయకత్వాలను ఊపా కేసులలో ఇరికించి ఎన్‌ఐఎతో దాడులు చేయించి ఒక భయానక వాతావరణాన్ని సృష్టించారు. మహారాష్ట్ర ప్రభుత్వమైతే ఒక అడుగు ముందుకేసి అర్బన్ నక్సల్స్‌పై ఒక నిర్బంధ చట్టాన్నే తీసుకువచ్చారు. ఉద్యమించిన రైతాంగానికి కూడా నిర్బంధంలోభాగంగా హత్యలు చేసి ఆ ఉద్యమాన్ని అణచలేక తాను ప్రవేశ పెట్టిన మూడు రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోగలిగారు. దేశంలో కాశ్మీర్ నుంచి కేరళ వరకు అన్ని నిర్బంధ చట్టాల అమలు తప్ప మరొకటి జరగడం లేదు. మొత్తంగా 2014 నుంచి మోడీ ప్రభుత్వం అమలులోకి వచ్చిన కాలం నుంచి ప్రజాస్వామ్యం పూర్తిగా కనుమరుగైపోతున్నది. ప్రజల మధ్య కుల మత ద్వేశాలను విపరీతంగా పెంచి పోషిస్తున్నారు. ప్రధానమైన ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ అంశాలను ఉనికిలోకి రాకుండా చేసి ప్రభుత్వాలు తమ బాధ్యత నుండి పూర్తిగా తప్పుకున్నాయి. విద్యా వైద్యం ఉద్యోగ కల్పన అన్ని కూడా ప్రైవేటు రంగం చేతికి వెళ్ళిపోతున్నాయి. ప్రతీ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలన్ని కూడా తమ ప్రత్యర్థుల వైఫల్యాలను దుర్మార్గాలను బయటికి తీయడంలోనే తమ కాలాన్ని వెచ్చిస్తున్నాయి. మన రాష్ట్రం కూడా అందుకు మినహాయింపు కాదు. తెలంగాణ రాకముందు మనకున్న ఆకాంక్షల్లో ఏ ఒక్క ఆకాంక్ష కూడా నెరవేరడం లేదు. ఐడిపిఎల్ ప్రాగాటూల్స్‌తో పాటు మూతబడ్డ ఏ పరిశ్రమ కూడా తెరవబడడం లేదు. యూనివర్సిటీలు కూడా ప్రైవేటీకరించబడ్డాయి. ఉద్యమించిన విద్యార్థి సంఘాలను, యువజన సంఘాలను, వామపక్ష పార్టీలను అర్బన్ నక్సల్ పేరుతో అణచివేతకు గురి చేస్తున్నాయి. ఇది మన రాష్ట్రంలో కూడా కొనసాగుతున్నది. మన రాష్ట్రంలో కూడా ఆపరేషన్ కగార్ హత్యాకాండ కొనసాగింది. అది దామరతోగ్, కరకగూడం, చల్పాక ఎన్‌కౌంటర్ల రూపంలో కొనసాగింది. 14 మంది రాష్ట్ర పరిధిలో ఎన్‌కౌంటర్ హత్యకు గురయ్యారు. ఇందులో చల్పాక ఎన్‌కౌంటర్ మాత్రమే నిజనిర్ధారణ చేయగలిగింది. కరకుగూడెం నిజనిర్ధారణకు బయలుదేరిన 16 మంది సభ్యుల బృందాన్ని అశ్వారావుపేట పోలీస్ స్టేషన్‌లో నిర్బందించారు. ప్రజా ఉద్యమాల మూలంగా చివరికి చల్పాక ఎన్‌కౌంటర్ మాత్రం నిజనిర్ధారణ చేయగలిగింది. కానీ చత్తీస్‌ఘడ్‌లో జరిగిన 50కి పైగా ఎన్‌కౌంటర్లలోఏ ఒక్క ఎన్‌కౌంటర్‌పై కూడా ఇంత వరకు నిజనిర్ధారణ చేయడానికి ప్రభుత్వం అవకాశం కల్పించలేదు, అంత సాహసం చేయలేకపోతున్నది. ఒక రకంగా జరిగినవన్నీ బూటకపు ఎన్‌కౌంటర్లే. చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో హక్కుల సంఘాల నేతలుగా ప్రజాస్వామిక వాదులుగా ఉన్నటువంటి బేలాబాటియా, మాళిని సుబ్రహ్మణ్యం, సోని సోరీలను కూడా నిజనిర్ధారణ చేయలేని నిరంకుశమైన నిర్బంధాన్ని కొనసాగిస్తున్నారు. ప్రభుత్వాలు మాత్రం నిజమైన ఎన్‌కౌంటర్లుగా ప్రచారం చేస్తున్నాయి. లొంగిపోతే తప్ప మీకు జీవించే హక్కుల ఏదన్నట్లుగా నిరంతరం హత్యాకాండను కొనసాగిస్తున్నది. దానికి కోవర్టులను ఇన్ఫార్మర్లను విరివిగా ఉపయోగిస్తూ చట్టఉల్లంఘనకు పాల్పడుతున్నాయి. నిజంగా మోడీషా ప్రభుత్వాలు రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైనట్లుగా ప్రకటించుకున్నాయి తప్ప రాజ్యాంగ బద్ధంగా పరిపాలన చేయడం లేదన్నది మనందరం గుర్తిస్తున్న ఒక సత్యం. 70 ఇంచుల ఛాతిగల మోడీ 40 ఇంచుల ఛాతిగల ఆదివాసీలకు ఎందుకు భయపడుతున్నాడు. మోడీనే రాజ్యాంగబద్ధంగా నడుచుకున్నట్లయితే ఎందుకు నిజనిర్ధారణకు సత్యశోధనకు అవకాశం ఇవ్వడం లేదు. ఒక రకంగా ప్రభుత్వం కొనసాగుతున్న హత్యాకాండ కాబట్టే నిజాలు బయటికి వస్తే మోడీషాలు వారి వెనక ఉన్న కార్పొరేట్ల బండారం బయటికి వస్తుందని భయపడుతున్నది. కానీ పాలకులు ఎప్పటికైనా గుర్తుంచుకోవలసింది ప్రభుత్వాలు అధికారం ఉన్నప్పుడు బలంగా ఉండవచ్చు. కానీ అధికారం శాశ్వతం కాదు. కనుక మీరు ప్రతిపక్షంలోకి వచ్చినప్పుడు ప్రజల్లోకి వచ్చినపుడు ప్రజలు మిమ్మల్ని నిలదీయడంలో వెనుకంజ వేయరు. అది ప్రజలకు ఉన్నటువంటి ఒక హక్కు. అధికారంలో ఉన్నంత మాత్రాన నేనేం చేసినా చెల్లుతుందనే అహంకారాన్ని అధికారం దిగిపోయాకనైనా సరే ప్రశ్నించగలుగుతారు. ముద్దాయిగా సమాజం ముందు నిలబడతారు. అప్పుడు ప్రజలు వేసిన శిక్షను తప్పించుకోవడం ఎవరి తరం కాదు. ఇప్పటికైనా పౌర హక్కుల సంఘంగా పాలకులకు తెలియజేబుతున్నది ప్రజాస్వామిక బద్ధంగా రాజ్యాంగ బద్ధంగా ప్రాథమిక హక్కులను ప్రజలందరికీ అమలుపరిచే విధంగా మీరు పాలన చేయాలి. కేవలం కార్పొరేట్లకోసమే పాలన చేయాలి అనుకుంటే ఇది కార్పొరేట్ల దేశం కాదు. 90% పేద మధ్యతరగతి ప్రజలు ఉన్న భారత దేశం. దాన్ని దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా కొనసాగిస్తున్న ఆపరేషన్ కగార్ యుద్ధాన్ని వెనక్కి తీసుకోవాలని అణచివేతకు గురవుతున్న పత్రికా స్వేచ్ఛను భావప్రకటనా స్వేచ్ఛకు అవకాశాలు కల్పించాలని అదే ప్రజాస్వామ్యానికి ఉన్న మౌళిక లక్షణమని దాన్ని గుర్తించడమే మీ యొక్క కనీస బాధ్యతగా మరొకసారి గుర్తుచేస్తున్నాను.ఇప్పటికైనా జరిగిన అన్ని ఎన్‌కౌంటర్ హత్యాకాండలపై హక్కుల సంఘాలతో పాటు సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జిచే న్యాయవిచారణ జరిపించి నిజానిజాలను ప్రజల ముందుకు ప్రపంచం ముందుకు తీసుకురావల్సిన బాధ్యత కూడా మీపైనే ఉందని ఆ బాధ్యతను ఖచ్చితంగా నిర్వర్తించాలని పౌరహక్కుల సంఘంగా మోడీ-షా ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నది. ఒకవైపు లొంగుబాట్లు, మరొక వైపు హత్యాకాండతో ఉద్యమాన్ని అణచివేసానని మార్చి 30, 2026 మహూర్తం తేది కల్లా ముగిసిపోతుందని మరీ మరీ ప్రకటనలు చేస్తున్నారు. కానీ ఉద్యమాలకున్న స్వభావం ఆ విధంగా ఉండచకపోవచ్చు, ఎందుకంటే నక్సల్బరీని నిశ్శబ్దం చేస్తే జగిత్యాల-సిరిసిల్లా పోరాటాలు పుట్టుకొచ్చాయి. ఉత్తర తెలంగాణను నిశ్శబ్దం చేస్తే నల్లమల్ల విస్తరించింది. నల్లమల్లపై ఉక్కుపాదం మోపితే దండకారణ్యం దండుకట్టింది. ఆ దండుపై భారత సైనిక దండు దాడి చేస్తున్నది. దండకారణ్యం కూడా నిశ్శబ్దం కావచ్చేమో కానీ స్వేచ్ఛ, సమానత్వం హక్కుల అమలు లేనంత కాలం ఉద్యమాలు పుడుతూనే ఉంటాయి, అవసరం మేరకు వాటికి అవసరమైన రూపాల్లో కొనసాగుతూనే ఉంటాయి. పోరాటాలను, ఉద్యమాలను ముహూర్త తేదీలు నిర్ణయించి నిశ్శబ్దం చేయలేరనేది ఒక సత్యంగా మీరు ప్రభుత్వాలు గుర్తుంచుకోవాలి. ప్రజాస్వామ్య విలువలు రాజ్యాంగం అమలైతే సగం ఉద్యమాలు ఉద్భవించడమే జరగదు. అణచివేత లోంచే ఉద్యమాలు పుడుతున్నాయనే సత్యాన్ని తెలుసుకొని పాలకులు తమ పాలనను సరిదిద్దుకోవాల్సిందిగా హక్కుల సంఘంగా ప్రభుత్వాల దృష్టికి తీసుకువస్తున్నాం.



**ఎన్. నారాయణ రావు**
ప్రధాన కార్యదర్శి
పౌరహక్కుల సంఘం

## బిజెపిలో కుట్రలు చేస్తూ..

# బీసీలను ఒక్కొక్కరిని సాగనంపుతుండ్రు

- రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్న చరిత్ర రామచంద్రరావుది
- 9వ షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్లు చేర్చమని చెప్పడం బీసీల విద్రోహ చర్య
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్



**హైదరాబాద్ జూలై 22(జనంసాక్షి):** బీసీ రిజర్వేషన్ 42 శాతం పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం పంపిం చిన బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చడం కుదరదని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చంద్రరావు నిన్న ఢిల్లీలో ప్రకటించడానికి బీసీలంతా ముక్తకంఠంతో ఖండిస్తున్నామని, బీసీ రిజర్వేషన్లు పెంచకపోతే బిజెపి బీసీల ద్రోహుల పార్టీగా చరిత్రలో నిలిచిపోతుందని బీసీ సంక్షేమ సం ఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. దోమలగూడలో ఉన్న బీసీ భవ న్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఇతర బీసీ సంఘాల నేతలతో కలిసి శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. విద్యార్థిగా ఉన్నప్పుడే ప్రస్తుత బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్న చరిత్ర ఆయనకు ఉందని, ఇప్పుడు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు అయిన తర్వాత తొలిసారి చేపట్టిన ఢిల్లీ పర్యటనలో సామా జిక రిజర్వేషన్లపై తనకున్న వ్యతిరేక భావాన్ని, బీసీ రిజర్వేషన్లపై లేనిపో ని అబద్ధాలు చెబు తూ తనకున్న విషం వెళ్లగక్కాడని శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు 50 శాతం సీలింగు విధించిందని చెబుతున్న రామచంద్రరావు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు విషయంలో పరిమితి దాటి 60 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తు న్న విషయం స్వతగా న్యాయవాది అయిన ఆయనకు తెలవద? అని ప్రశ్నించారు. బిజెపి పార్టీలో బీసీ నేతలను పార్టీ నుండి పొమ్మనకుండా పొగ పెట్టి గెంటివేసే కుట్ర జరుగుతుం దని, అందుకు బీసీ సామాజిక వర్గానికి చెందిన ఉపరాష్ట్రపతి జనదేవ్ దన్కర్ చేత రాజీనా మా చేయించారని, హర్యానా గవర్నర్ దత్తాత్రేయను పదవి నుండి తొలగించారని, బీసీ సీఎం నినాదంతో ఎన్నికలకు వెళ్ళిన బిజెపి కనీసం ప్రతిపక్ష నేత కూడా అత్యంత సీనియర్ అయిన నాలుగు సార్లు శాసనసభ సభ్యులు ఎన్నికైన రాజా సింగ్ ఇవ్వకుండా అవమానించి పార్టీలో నుండి గెంటివేశారని, అలాగే బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా బీసీలకు ఇస్తామని నమ్మించి ఇవ్వకుండా మోసం చేశారని, శ్రీనివాస్ గౌడ్ బిజెపిపై మండిపడ్డారు. బిజెపి బీసీలను పంపించడం ఉపరాష్ట్రపతితో ఆగదని, భవిష్యత్తులో బీసీ ప్రధాని అయిన నరేంద్ర మోడీని కూడా ప్రధాని పీఠం నుండి దించి వేయడానికి కుట్రలు చేస్తున్నారని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# దత్తత పట్ల అపోహలు తొలగించేలా

- సన్ ఫీస్ట్ మామ్స్ మేజిక్ అడాప్షన్ ఇన్ ఇండియా

**ఖైరతాబాద్ , జూలై 22 (జనంసాక్షి) :** ఎన్నో ఏళ్లుగా ఐటీసీ వారి ప్రియతమ కుకీ బ్రాండ్ సన్ ఫీస్ట్ మామ్స్ మేజిక్ కేవలం రుచికరమైన కుకీస్ కోసం మాత్రమే కాకుండా మాతృత్వపు సారాంశా న్ని కూడా సంబరం చేసింది. ప్రతి చిన్నారి జీవితం లో 'వార్మెస్ట్ సూపర్ పవర్'గా అమ్మలను గౌరవిస్తోంది. ఈ నమ్మకానికి విధేయతగా, ఈ ఏడాది మామ్స్ మేజిక్ 'అడాప్షన్ ఇన్ ఇండియా'కు చైతన్యం కలిగించి, ప్రోత్సహించే గొప్ప లక్ష్యాన్ని చేపట్టింది. 'నో మోర్ మిస్డ్ కాల్స్', 'హగ్‌హర్ మోర్', 'విల్ ఆఫ్ ఛేంజ్' వంటి శక్తివంతమైన కాంపైన్స్ ను నిర్వహి ంచిన తరువాత, బ్రాండ్ దత్తత స్వీకారం చేసిన అమ్మల పట్ల ఉన్న సామాజిక పక్షపాతంపై శక్తివం తమైన లక్ష్యాన్ని కొనసా గిస్తోంది. వారికి అర్హత గల గౌరవం పొంది, సమానమైన ఆమోదం లభించేలా నిర్ధారించడానికి కృషి చేస్తోంది. చైతన్యం పెరుగు తున్నా, భారత దేశంలో దత్తత అనేది ముఖ్యంగా దత్తత స్వీకరించిన అమ్మలను సమానంగా గుర్తిం చడంలో కళంకం, భావోద్వేగమైన పక్షపాతాలను కలిగి ఉంది. భౌతి కమైన బంధాల అంశంగానే చాలామంది మాతృత్వాన్ని నిం ర్ణయించడం కొనసా గుతోంది. ఎంతోమంది పిల్లలు, మహిళల కు బేషర తు ప్రేమను తిరస్కరిస్తోంది. ప్రతి చిన్నారికి జన్య పరమైన అనుబంధంతో సంబంధం లేకుండా అ మ్మ ప్రేమకు అర్హత ఉందని కాబట్టి దతత్త గురించి ఉన్న అపోహలు, అడ్డం




కులను తొలగించడం కీల కం అని బ్రాండ్ స్థిరంగా విశ్వసి స్తుంది. ఈ విషయా నికి ప్రాధాన్యత ఇవ్వడానికి, 'నార్మలైజి ంగ్, ఎంకరే జింగ్ అడాప్షన్ ఇన్ ఇండియా'పై మామ్స్ మేజిక్ సోమవారం కొల్ కత్తాలో ఆలోచనను కలిగించే ప్యానల్ చర్చను నిర్వహించింది. ఈ విశిష్టమైన ప్యానల్‌లో సౌమేత మెధోర, ద ఇండియన్ సొసైటీ ఫర్‌స్పాన్సర్ షిప్, అడాప్షన్ (ఐఎస్ఎస్ఏ) ప్రతినిధి నటి మందిర బేడీ, ఐటీసీ ఫుడ్స్ ఛీఫ్ డిజిటల్ మార్కెటింగ్ ఆఫీసర్ షువదీప్ బెనర్జీ, ప్రసిద్ధి చెంది న చిత్ర నిర్మాత అనిరుద్ధ రాయ్ చౌదరి, రాబోతున్న మూవీ డియర్ మా డైరక్టర్, మూవీలో ప్రకముఖ పాత్ర పోషించిన ప్రసిద్ధి చెందిన నటుడు జయ అహ్సన్‌లు ఉన్నారు. మొత్తంగా, దత్తతను, వ్యక్తి గత అనుభవాలు, ఆసక్తికరమైన సంఘటన లను సమన్వయం చేయడంలో మూస పద్ధతిపై హృదయ పూర్వకమైన సంభాషణను, సమగ్రతను చేర్చడం, అధికారు లు, ఎన్జీవోల పాత్రను గురించి సంభాషించారు.

# ఉప్పల్ భగాయత్‌కు మహర్ధశ

- రూ.30 కోట్లతో అభివృద్ధి పనులు
- పారిశుధ్యం, ఫాగింగ్‌కు కోసం ప్రత్యేక చర్యలు

**ఉప్పల్ జూలై 22 (జనంసాక్షి):** ఉప్పల్ భగాయత్‌లోని హెచ్ఎండీఏ లే అవుట్‌లో సమస్యలు తీరనున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో ప్రభుత్వ యంత్రాంగం కదిలింది. అని ఇందుకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఉప్పల్ కార్పొ రేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక చొరవతో మంగళ వారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ సమక్షంలో పరమేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్లు దర్పల్లి రాజశేఖ ర్‌రెడ్డి, మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి, ఉప్పల్ భగాయ త్ రైతు సంఘం, ప్లాట్ల యజమానులతో సమావేశం ఏర్పా టు చేశారు. లే అవుట్‌లో ఉన్న సమస్యలను జిల్లా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లిన విషయం తెలిసిందే. ఇదే సమస్యలను సైతం ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి జడ్‌సీకి వివరించారు. జడ్‌సీ ప్రతి సమస్యపై సానుకూలంగా స్పందించారు. అని తెలిపారు. అన్ని రకాల సమస్యల పరి ష్కారానికి కృషి చేస్తామన్నారు. ఇందుకు రూ.30 కోట్ల నిధు లను సైతం కేటాయించనున్నట్టుగా తెలిపారు. అవుట్‌లో పారిశుధ్య సమస్యకు సత్వర చర్యలను చేపట్టనున్నట్టుగా జడ్‌సీ తెలిపారు. దోమల సమస్య పరిష్కారానికి సైతం ప్రత్యే



కంగా ఫాగింగ్ యంత్రాన్ని దీనికే కేటాయించ నున్నట్టు గా చెప్పారు. వీధి దీపాలు, రోడ్లపై పడిన గుంతలను పూడ్చ డం, డ్రైనేజీ, ఇతర అన్ని రకాల సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపడుతామన్నారు. ముఖ్యంగా లే అవుట్‌లోని ఖాళీ స్థలాల పరిరక్షణకు చుట్టూ గోడలను నిర్మించనున్నట్టుగా చెప్పారు. కార్యక్రమంలో ఎస్ ఈ అశోక్ రెడ్డి ,ఈఈ హరి కృష్ణ ,డిఈ వెనల్ గౌడ్ ,ఏఈ రాజ్ కుమార్,రైతు సంఘం నాయకులు దుబ్బ నరసింహారెడ్డి , మేకల హనుమంత్ రెడ్డి , గోనె అర్జున్ రెడ్డి , గోనె ప్రభాకర్ రెడ్డి . ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూదన్ రెడ్డి , సభ్యులు: వక్కంటి శ్రీనివాస్ రావు, వినోద్ ,పాల్గొన్నారు.

# తెలంగాణవాది ప్రొఫెసర్ కుంభం మధుసూదన్ రెడ్డి కన్నుమూత

**హైదరాబాద్ జూలై 22 (జనంసాక్షి) :** ఆర్ట్స్ కాలేజీ మాజీ ప్రిన్సిపల్, నిఖార్సయిన తెలంగాణవాది, తెలంగాణ రాష్ట్రం కోసం తపించిన ప్రొఫెసర్ కుంభం మధుసూదన్ రెడ్డి(90) మంగళవారం ఉదయం 11 గం.లకు తన స్వగృహంలో కన్నుమూసారు. ప్రొఫెసర్ మధుసూదన్ రెడ్డి స్వగ్రామం నల్లగొండ జిల్లా, మర్రిగూడ మండలం, శివన్న గూడెం గ్రామం. చిన్న శివారెడ్డి, రంగనాయకమ్మ దంపతులకు 1935లో మధుసూదన్ రెడ్డి జన్మించారు. ఆయన ప్రాథమిక విద్యాభ్యాసం నల్లగొండ జిల్లా శివన్నగూడెంలో, ఇంటర్మీ డియట్ హైదరాబాద్ వి.వి.కళాశాలలో, డిగ్రీ నిజాం కళాశా లలో, ఎం.ఏ పొలిటికల్ సైన్స్ ఆర్ట్స్ కళాశాలలో చదివారు. ఆయన భార్య విమల, ఆయనకు ముగ్గురు కుమార్తెలుబీ నళిని, అరుంధతి, గాయత్రి, ఆయన అల్లుడు జస్టిస్ అభిషేక్ రెడ్డి పాట్నా హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తున్నారు. కుంభం మధుసూదన్ రెడ్డి అంత్యక్రియలు బుధవారం ఉద యం 10 ఫిల్మ్‌నగర్ మహాప్రస్థానంలో జరుగుతాయని కుటు ంబ సభ్యులు తెలిపారు. ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా ఆయన గొప్ప పాలనాధ్యక్షులుగా పని చేశారు. ఆయన ఉస్మానియా యూనివర్సిటి సోషల్ సైన్సస్ డీన్‌గా వ్యవహరించారు. ఆయన రాజనీతి శాస్త్ర భోదకుడుగా గొప్ప పేరున్నవాడు. ఆయన దేశవిదేశాలలో అనేక సెమినార్లలో పాల్గొని పలు అంశాలపై పరిశోధనా వ్యాసాలు ముద్రించారు. ఆనాడు ఆర్ట్స్ కళాశాల, ఉస్మానియా విశ్వవిద్యా లయం అంటే విప్లవో ద్యమ ప్రగతిశీల భావాల, అన్ని జాతీయ విద్యార్థి సంఘాల కేంద్రంగా ఉండేది. ఏబీవీపి నుంచి పీడీయస్‌యు, ఆర్ఎస్ యు, ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యుఐల దగ్గర్నుంచి అనేక విద్యార్థి సంఘాలు శక్తివం తంగా ఉండేవి. ఆర్ట్స్ కళాశాల ను నిర్వహించడం అంటే



కత్తిమీద సాములాంటిది. అలాంటి స మయంలో ఆయన ఎంతో చాతు ర్యంతో, చాకచ క్యంతో ప్రిన్సిప ల్‌గా రాణించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆయన అండగా ఉండేవాడు.

**ఉద్యమంలో క్రియాశీలక పాత్ర :** ఉద్యమకారుల దగ్గర్నుంచి రాజకీయ నాయకుల వరకు అందరితో కలిసి ఆయన స్వరాష్ట్ర ఉద్యమ సాధనలో క్రియాశీలకంగా పాల్గొన్నారు. ఆయన మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటు అని రిటైర్డ్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి, ఉస్మానియా విశ్వవి ద్యాలయ మాజీ వీసీ ప్రొ.సులేమాన్ సిద్ధికి, ప్రముఖ సామాజి కవేత్త ప్రొ.కంచె ఐలయ్య, తెలంగాణ సాహిత్య అకాడమి మాజీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్, రామానందతీర్థ గ్రామీణ విద్యాసంస్థ చైర్మన్ నారా కిషోర్ రెడ్డి, మీడియా అకాడమి మాజీ చైర్మన్ అల్లం నారాయణ, మాజీ వీసీ ప్రొ.వీరారెడ్డి, హైకోర్టు మాజీ అడ్వకేట్ జనరల్ ప్రకాశ్ రెడ్డి, మాజీ అడిషనల్ అడ్వకేట్ జనరల్ రామచందర్‌రావు, ప్రము ఖ పర్యావరణ వేత్త పురుషోత్తం రెడ్డి, తెలంగాణ ఇన్ఫర్మేషన్ సెంటర్ వ్యవస్థాపకులు తెలంగాణ ప్రభాకర్, ప్రొ. వినాయక్ రెడ్డి, ప్రొ.హరనాథ్, జస్టిస్ రాజశేఖర రెడ్డి, ఓపెన్ యూనివ ర్శిటి వైస్‌చాన్సిలర్ ప్రొ.ఘంటా చక్రపాణి, హైయర్ ఎడ్యుకేష న్ కౌన్సిల్ వైస్ చైర్మన్ ప్రొ.పురుషోత్తమ్, ప్రొ.ముత్యం రెడ్డి, స్టాన్లీ, మెథిడిస్ట్ విద్యాసంస్థల సెక్రటరీ కృష్ణారావు, భారత విద్యాసంస్థల అధినేత సి.హెచ్.వేణుగోపాల్ రెడ్డి, జిహెచ్ఎ మ్‌సీ జాయింట్ కమిషన్ తిప్పర్తి యాదయ్య, ప్రముఖ రచ యిత సంగిశెట్టి శ్రీనివాస్‌తో పాటు పలువురు ప్రొఫెసర్లు, పలు విశ్వవిద్యాలయాల మాజీ రిజిస్ట్రార్లు, న్యాయవాదులు, నారాయణగూడలోని మధుసూదన్ రెడ్డి నివాసానికి విచ్చేసి నివాళులు అర్పించారు.

# కరెంట్ షాక్‌తో 50 గొర్లు మృత్యువాత



**మొయినాబాద్ జూలై 22 (జనంసాక్షి):** నాగిరెడ్డి గూడ గ్రామానికి చెందిన కోడిచర్ల కుమార్ యాదవ్ 20 సంవత్సరాలుగా గొర్ల కాపరిగా జీవనం సాగిస్తున్న రైతుకు చెందిన 50 గొర్లు రాత్రి కరెంట్ షాక్ తో మృత్యువాత పడ్డాయి. ఈ విషయం తెలుసుకున్న చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ ఆయన నివాసానికి వెళ్ళి జరిగిన ఘట నపై వివరాలు తెలుసుకొని రైతును పరామర్శించారు. ఆయా సంబంధిత విద్యుత్ అధికారు లుడిఈ, మండల తాసిల్దార్ కి ఫోన్ చేసి తగిన చర్యలు తీసుకొని నష్ట పరిహారం ఇవ్వాలని కోరారు. అందుకు వారు సానుకూలంగా స్పందించి ప్రభుత్వం తరపున సహాయం అంది స్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న మొయినాబాద్ మం డల అధ్యక్షులు మానయ్య గారు వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, ఎంపీటీసీ బాకారం మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, నాగిరెడ్డి గూడ గ్రామానికి చెందిన మాణిక్యం పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులు పంపిణీ



**యాచారం , జూలై 22(జనంసాక్షి):** పేద ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. యాచారం మండలం గున్ గల్,చింతుల్ల, చౌదర పల్లి, మొండిగౌరెల్లి గ్రామాల్లో 94 లక్షల రూపాయలతో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి శంకుస్థాపనలతో పాటు ప్రారంభించారు. రిజర్వ్ ఫారెస్ట్ లో అధికారులతో కలసి వన మహోత్సవంలో భాగంగా ఎమ్మెల్యే మొక్కలు నాటారు. అనంతరం మండల కార్యాలయ కేంద్రంలో 49 మంది లబ్ధిదారులకు 49,05684 రూపాయలతో కళ్యాణి లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని సూచించారు.ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు, గృహలక్ష్మి గృహ జ్యోతి, రైతు భరోసా పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుంద న్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని సూచించారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, అందజేయనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఇలాంటి సమస్యలున్న అధికారులు అందుబాటులో ఉండి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.

భవిష్యత్తు తరాలకు మొక్కలు ఉపయో గిస్తాం గా ఉండేలా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉండా లన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మస్కు నరసిం హ, గులాం అక్బర్,ఎంపీడీవో రాధా రాణి ఎమ్మార్వో అయ్యప్ప, డి ఈ వేణుమాధవ్ రావు,మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు,మాజీ వైస్ ఎంపీ పీలు గజ్జి రామకృష్ణ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బిలకంటి శేఖర్ రెడ్డి, మూదేడ్ల వెంకటరెడ్డి, సురేందర్ రెడ్డి, గిరమోని రవీందర్, అరవింద్ నాయక్,కొనింటి ఈశ్వర్, గౌర శ్రీశైలం, బుగ్గరా ములు, కొమ్ము సురేష్, నాయిని నర్సిరెడ్డి, ఎట్టి లక్ష్మయ్య, గుర్రం రాజేం దర్ రెడ్డి, వరికుప్పల సుధాకర్, మోటే శ్రీశైలం, నర్ర శ్రీశైలం,ఎంపీట శ్రీలత, పంచాయతీరాజ్ ఏఈ సూర్య వంశీ, వ్యవసాయ అధికారి రఘు నాథ్, ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్ రెడ్డి, డిఆర్ఓ కన్న నాయక్, సెక్షన్ ఆఫీసర్ నరసింహ,చంద్రశేఖర్, బీట్ ఆఫీసర్ జంగారావు, మరాటి మహేందర్, అధికారులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందు పవర్‌కు మెరుగైన చికిత్సలు అందించండి

- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు జులై 22 (జనంసాక్షి):** ఇందు పవర్ కు మెరుగైన చికిత్సలు అందించాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఇందుపవర్ తాండూర్ నుండి స్వగ్రామం ఉదండాపూర్‌కు ద్విచక్ర వాహన ంపై వెళ్తుండగా మార్గమధ్యం లోని జిన్ గుర్తి సమీపంలో ద్విచక్ర



వాహనంలోకి చేతి వేళ్ళు ప్రమాద షవత్తు పడడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు గమనించి పట్టణంలోని బాలాజీ నర్సింగ్ హోమ్ కు తరలించారు. ఆస్పత్రి వైద్యులు చికిత్సలు అందిస్తున్నారు ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఆసుపత్రికి చేరుకొని చికిత్స పొందుతున్న ఇందు ఫవర్ ను పరామర్శించారు.మెరుగైన చికిత్సలు అందించాలని ఆస్పత్రి వైద్యులకు సూచించారు త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థించారు అదేవిధంగా కుటుంబసభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, ఆస్పత్రి వైద్యులు డాక్టర్ సంపత్ కుమార్,సాయిపూర్ నర్సింలు , కుటుంబ సభ్యులు మాజీ కౌన్సిలర్ వెంకట్ రామ్ నాయక్,సాయినాథ్ ,మాణిక్ రాథోడ్ బాలు, ఉన్నారు.

# 20 రోజుల వ్యవధిలో 84 మంది బాలల సంరక్షణ

- జిల్లా వ్యాప్తంగా 50 కేసుల నమోదు
- సమిష్టి కృషితో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం పిలుపు
- ఆపరేషన్ ముస్కాన్‌లో అన్నిశాఖల అధికారులతో సమావేశం

**మెదక్ జిల్లా బ్యూరో, జూలై 22 (జనంసాక్షి) :** రాష్ట్ర వ్యాప్తంగా జూలై 1 నుండి ఆపరేషన్ ముస్కాన్ ప్రారం భమైన సందర్భంగా 20 రోజుల వ్యవధిలో మెదక్ జిల్లాలో అన్నిశాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్‌దిగ్విజ యంగా కొనసాగు తుందని, అన్నిశాఖల సమిష్టి కృషితో బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలిద్దా మని జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ఐపీఎస్ పిలుపునిచ్చారు. ఈ సంద ర్భంగా పోలీసు కార్యాల యం నందు ఏర్పాటు చేసిన వివి ధ శాఖల సమన్వయంతో సమావేశంలో జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని సిబ్బందికి పలుసూచనలు చేశారు. జిల్లా లో ముఖ్యంగా హోటల్లు నందు, ఇటుక బట్టీల నందు, నిర్మాణ పనుల నందు, వ్యాపార సముదాయాల నందు పనిచేస్తున్న బాల కార్మికులను గుర్తించి వారిని తల్లిదండ్రులకు గాని సంరక్షణ గృహా లకు కానీ చేర్చి యజమానులపై తగుచర్యలు తీసుకోవాలని సూచిం చారు. ముఖ్యంగా పిల్లల బాల్యంబడులకు అంకితం కావాలని, కార్మికులుగా కర్షకులుగా కొనసాగరాదని సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో 84 మంది బాలలను రక్షించి తల్లిదండ్రులకు సంరక్షణ స్థలాలకు చేర్చ డం జరిగిందని. జిల్లా వ్యాప్తంగా మొత్తం 50 కేసులను నమోదు చేసిన ట్లు, బాల కార్మికులను పనిలో ఉంచుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమం నెల రోజుల పాటు నిర్వహించనున్నట్లు




అన్ని శాఖల సమిష్టి కృషితో కొనసా గాలని ప్రతి రోజు జిల్లాలోని అన్ని మండల కేంద్రాలను గ్రామా లను సందర్శి స్తూ బాల కార్మికులను గుర్తించి తగుచర్యలు తీసుకో వాలని సూచిం చారు. తరవాత ఓపెన్ స్కూల్ సొసైటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాల్ పోస్టర్లు జిల్లా ఎస్పీ గారు ఆవిష్కరించారు. చదువును మధ్యలో మానేసిన విద్యార్థులు సద్వినియోగం.

ఓపెన్ స్కూల్‌లో చదివి న ఎంతో మంది విద్యార్థులు ఉన్నతమైన ఉద్యో గాలు సాధించారాని అన్నారు. రెగ్యులర్ కోర్సుస్‌కు సమానమైన అవకాశాలన్ని కూడా ఓపన్ స్కూల్‌లో చదువు కున్న విద్యార్థులకు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీఎస్ మహేందర్, డిసిపిఓ కరుణ చైల్డ్ వెల్ఫేర్ డిపా ర్టెంట్ చైర్మన్ ఉప్పలయ్య, లేబర్ డిపార్టెంట్, ఎడ్యుకేషన్ డిపార్టె ంట్ రాజు, డిసిఆర్ బి ఇన్స్పెక్టర్ మధు సుధన్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉమ్రా యాత్ర ఓ పుణ్యకార్యం



**ఖమ్మం జులై 22 (జనంసాక్షి) :** ఉమ్రా యాత్ర అనేది ఒక పుణ్య కార్యక్రమమని తవాఫ్ టూర్స్ అండ్ ట్రావెల్స్ హజ్ అండ్ ఉమ్రా సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్ హాఫీజ్ మొహ మ్మద్ జవ్వాద్ అహ్మద్ అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్ర యం నుండి ఉమ్రాకోసం బయలుదేరిన ఒక గ్రూపుకు ఆయన వీడుకోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్రా కోసం ,హజ్ కోసం ముస్లింలు తమ జీవితంలో ఒకసారైనా ప్రయా ణం చేద్దామనుకునే పుణ్య కార్యం అన్నారు. రంజాన్ అనంతరం వచ్చే మొహరం మాసం ముస్లింల కు కొత్త సంవత్సరం ప్రారంభ మాసం అన్నారు. ఈ మొహరం పదవ తేదీ నుండి మరోసారి మక్కా మదీనా లకు యాత్రలు ప్రారంప్రారంభమవుతాయని తెలిపారు. ఈనెల 8,16,21న ఉమ్మడి యాత్రికుల బృందం బయలుదేరాయని పేర్కొన్నా రు. వచ్చే 28వ తేదీన కూడా ఒక బృందం బయలుదేరబోతుందని ప్రకటించారు. హజ్, ఉమ్రా యాత్రల తమ సర్వీసెస్ వ్యాపార ధోరణిలో కాకుండా సేవ దృక్పథంతో పనిచేస్తుం దని, ఉమ్రా మీది సేవలు మావి అనే లక్ష్యం పెట్టుకుని తమ సంస్థ యాత్రికులకు సౌకర్యాల కల్పనలో ఎలాంటి అవాంతరాలు లేకుండా పనిచేస్తుందన్నారు. యాత్రికులు ఈ సందర్భ ంగా గైడ్లైన్స్ ప్రకారం మసులుకోవాలని, అక్కడ మన దేశం కోసం మన తెలంగాణ రాష్ట్రం కోసం ప్రార్థ నలు చేయాలని పిలుపునిచ్చారు.

# యూరియా పక్కదారి పట్టిస్తే పీడీయాక్ట్

- పంటలు సాగుచేసిన రైతులకే యూరియా ఇవ్వాలి
- శివంపేట సొసైటీని సందర్శించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్


**శివ్వంపేట, జూలై 22 (జనంసాక్షి) :** ఎవరైనా యూరియాను పక్కదారి పట్టిస్తే, పై పీడి యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రా జ్ హెచ్చరించారు. మంగళవారం సాయంత్రం ఆయన శివ్వంపేట పిఏసిఎస్ బ్యాంకు ను ఆకస్మికంగా సందర్శించి, యూరియా స్టాక్ ను పరిశీలించారు. యూ రియా స్టాక్ ను ఆన్లైన్ లో తక్కువ చూపించి, యూరియా నిలువ ఎక్కువగా ఉం డం, అదేవిధంగా హమాలీలు బస్తాకు ఐదు రూపాయలు బదులు పది రూపాయ లు తీసుకుంటున్నారని సీఈఓ మధు, హమాలీలపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశా రు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 5వేల మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందుబాటులో ఉందన్నారు. రైతుల కోసం ప్రభుత్వం సబ్సిడీ కింద యూరియా అందజేస్తుందని, ఎవరై నాయూరియాని పక్క దారి పట్టించి రైతుల పేరా కంపెనీలకు, డిజిల్ ఉత్పత్తి కోసం వేరే వాళ్లకు విక్రయి స్తే, అటువంటి వారిపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామన్నారు. రాష్ట్రం లో అన్ని జిల్లాల కన్నా మెదక్ జిల్లాలో పెద్ద మొత్తంలో యూరియా అందుబాటులో ఉందని ఎవరైనా యూరియా కొరత ఉందని తప్పుడు వార్తలు రాసి రైతులనుత ప్పుదోవ పట్టిస్తే కఠినమైన చర్యలు తప్పవన్నారు. యూరియా తక్కువ ఉన్న ప్రాం



తాలను పరిశీలించి సమతూకం చేయాలని ముఖ్యమం త్రి ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేశారన్నారని కలెక్టర్ గుర్తుచేశారు. యూరియా పై ఎవరైనా తప్పుడు ప్రచా రాలు చేసిన ఆ వదంతులు నమ్మవద్దని కలెక్టర్ పేర్కొన్నా రు. ఇక ఎవరైనా వార్త రాసే అగ్రికల్చర్ అధికారులను సంప్రదించి, వాస్తవ పరి స్థితులు తెలుసుకొని రాయాలన్నారు. ఈ సమయంలో అక్కడ పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్ రాంరెడ్డి, స్థానిక వ్యవసాయ అధికారి లావణ్య, సొసైటీ సీ ఈవో మధుయాదవ్, వ్యవసాయ విస్తరణ అధికారి వినీత, సొసైటీ సిబ్బంది ఉన్నారు.

# హరివిల్లు ఫౌండేషన్ సేవలు అభినందనీయం

- ఎంఈఓ విజయ రామారావు
- టీవీవీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్



**బొంరాస్ పేట జూలై 22(జనంసాక్షి):** మండల పరిధిలోని అల్లికన్పల్లి పాఠశాలలో హరివిల్లు ఫౌండేషన్ ఫౌండర్ మురారి ఆధ్వర్యంలో పాఠ శాలలో చదివే 105 విద్యార్థులకు మంగళవా రం మధ్యాహ్న భోజనం చేసేందుకు ప్లేట్లు అం దజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏంఈవో విజయ రామారావు, తెలం గాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్ మాట్లాడుతూ హరివిల్లు ఫౌండే షన్ సేవలు అభినందనీయం అన్నారు. ఈ కార్య క్రమంలో పాఠశాల సిబ్బంది ఉన్నారు.

# విద్యార్థినులకు వేధింపులు

- రాత్రి వేళల్లో గదిలోకి వచ్చి ఫోటోలు తీసిన తాజా మాజీ కౌన్సిలర్
- తన తల్లి వార్డన్ కావడంతో ఆగడాలు
- పోలీస్ స్టేషన్ వరకు విద్యార్థుల భారీ ర్యాలీ
- ఫోక్స్ చట్టం కింద వెంటనే అరెస్టు చేయాలని విద్యార్థినుల డిమాండ్

**నారాయణఖేడ్, జూలై 22 (జనంసాక్షి) :** విద్యార్థులను వేదిస్తున్న తాజా మాజీ కౌన్సిలర్ కర్ర రాజేష్ చౌహాన్ పై కఠిన చర్యలు తీసుకోవాలని హాస్టల్ విద్యార్థులు ముక్తకంఠంతో ఆరోపించారు. నారాయణఖేడ్ మున్సిపాలిటీ మంగల్ పేట్ లోని బస్టాండ్ సమీపంలో బాలికల బిసి వసతి గృహంలో (గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, డిగ్రీ , పాలిటెక్నిక్ డిప్లమా విద్యార్థినిలు చదువుతున్నారు. హాస్టల్ వార్డెన్ కర్ర శారద కుమారుడు, (ర్యాకల్ చల్లగిద్ద తాండ రిటైర్డ్ టీచర్ కర్ర నెహ్రూ నాయక్) కుమారుడు నారాయణఖేడ్ 4వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ కర్ర రాజేష్ చౌహాన్ అమ్మ వాడనుగా విధులు నిర్వహిస్తుండడంతో సిబ్బంది సహాయంతో విద్యార్థులను లైంగిక వేధింపులకు గురి చేస్తూ రాత్రి వేళల్లో ఇబ్బందులు పెడుతున్నట్లు విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఓపిక నశించిన విద్యార్థులు వారి తల్లిదండ్రులకు మంగల్ పేట్ బీసీ హాస్టల్ నుంచి ర్యాలీగా స్థానిక నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించి పోలీస్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ...

హాస్టల్ వార్డెన్ విధులకు రాకుండా వారి కుమారుడు మద్యం తాగి వచ్చి విద్యార్థుల రూమ్ లోకి వెళ్లడం బాలికల పైన చేతులు వేయడం అసభ్యంగా తాకడం, బూతు మాటలతో వారిని తిట్టడం చేస్తున్నారని విద్యార్థులు తెలిపారు. మీ పైన చేతులు వేస్తే ఏమవుతుందని సిబ్బంది వెతికేస్తా రావడం ఏమిటని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. మీకు ఇలాంటి వ్యక్తులు అయితేనే బాగుంటుందని వర్కర్లు రేణుక ,లక్ష్మి అనడంతో వార్డెన్, అతని కుమారుడు ఇస్తున్న డబ్బులకు ఆశపడి ఇలాంటి మాటలు మాట్లాడు తున్నారని విద్యార్థుల ఆరోపిస్తున్నారు. ఉదయం కొద్దిగా ఆలస్యమైతే ఎవరితోని తిరిగి వచ్చినవని వార్డెన్‌తో పాటు అతని కుమారుడు బూతు మాటలు మాట్లాడుతున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపైన వెళ్ళిపోతే మీ గురించి వచ్చాడని, మీరు సిగ్నల్ ఇస్తేనే వస్తున్నారని, ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారని విద్యార్థులు మండిపడుతున్నారు. రాత్రి పండుకున్న తర్వాత



తలుపు కొట్టి డోర్ తీసి ఫోటోలు తీస్తున్నారని విద్యార్థినులు మండిపడుతున్నారు. హాస్టల్ వార్డును పై అధికారులు వస్తేనే హాస్టల్ కు వస్తున్నట్లు తెలిసింది. రోజు వాళ్ల కుమారుడు రాజేష్ గంటల తరబడి హాస్టల్ ముందు కూర్చుని లోపలికి వచ్చి ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్నారన్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మాకు అన్ని అండదండలు ఉన్నాయని, పై అధికారులకు ముడుపులు తమను ఏమన్నా ఊరుకునేది లేదని సదరు మాజీ కౌన్సిలర్ హెచ్చరిస్తున్నట్లు వారు చెప్తున్నారు. నేను చెప్పినట్టు వినండి లేదంటే మీకు వేరే వారితో లైంగిక సంబంధాలు ఉన్నాయని ప్రచారం చేస్తా అని బెదిరించి వారిని తీవ్ర మానసిక వేదనకు, ఇబ్బందులకు గురి చేస్తున్నాడన్నారు. గతంలో కూడా హాస్టల్ వార్డెన్ శారద పెద్దశంకరంపేటలో బాలికల హాస్టల్‌లో ఉన్న రోజుల్లో ఒక విద్యార్థిని హాస్టల్లోనే ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఉందని, అయినప్పటికీ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పుడు తల్లి కుమారుడి తీరు ఎన్ని మార్లు విద్యార్థులు తెలిపిన ఆయనలో మా ర్పు రాలేదన్నారు. నారాయణఖేడ్‌లో బిసి బాలికల వసతి గృహంలో వివిధ జిల్లాలకు చెందిన పాలిటెక్నిక్ డిప్లమా నిరుపేద విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థులను చదువు కొమ్మని పంపిస్తే అన్ని చూసుకోవలసిన వార్డనే కుమారు డు ఇలా చేయడం దారుణం అన్నారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ స్పందించి వార్డెన్ , వర్కర్లపై చర్యలు తీసుకుని వెంటనేని సస్పెండ్ చేయాలని విద్యా ర్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. రాజేష్ నాయ క్ పై ఫోక్స్ చట్టం కింద అరెస్టు చేసి విద్యార్థుల కు న్యాయంచేయవలసిందిగా విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. మంగళవారం విద్యార్థుల తల్లిదండ్రులు హాస్టల్ ముందు ధర్నా చేస్తే పోలీసులు అడ్డుకున్నారు. ఎస్ఐ విద్యా చరణ్ రెడ్డి పోలీస్ సిబ్బందితో వసతి గృహంలో వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. హాస్టల్లో సీసీ కెమెరాలు పరిశీలించడంతో పని చేయడం లేదు.



**వార్డున్, వర్కర్లను వెంటనే సస్పెండ్ చేయాలి**

బిసి వసతి గృహంలో పనిచేస్తున్న వార్డును కర్ర శారదను, వర్కర్లు రేణుక, లక్ష్మిని వెంటనే సస్పెండ్ చేసి కొత్త సిబ్బందిని నియమించాలని, వార్డెన్ కొడుకు ఫోక్స్ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేసి, విద్యార్థులకు న్యాయం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఆనంద్, సిపిఐ నియోజకవర్గ అధ్యక్షులు చిరంజీవి, అంబేద్కర్ పులే నియోజకవర్గ అధ్యక్షులు నర్సింలు, భీమ్ ఆర్మీ నియోజకవర్గ అధ్యక్షులు అనుముల తుకారాం, అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ఉమ్మడి మెదక్ జిల్లా కార్యదర్శి టీంకటి కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొఠారి నర్సింలు, ఏబీవీపీ అనిల్ కుమార్, విజయ్ కుమార్, సిపిఐ అశోక్ డిమాండ్ చేశారు. జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి జగదీష్ మాట్లాడుతూ.. సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తున్నారు. ఈ విషయంపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారన్నారు.

# ఫసల్ బీమా అమలు చేయాలి

- కలెక్టర్‌కు కిసాన్ మోర్చా వినతి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ భీమా యోజనను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బిజెపి కిసాన్ మోర్చ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం నారాయణ పేట జిల్లా కలెక్టరేట్ లో కిసాన్ మోర్చ రాష్ట్ర నాయకులు గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించా రు. ఈ సందర్భంగా మాట్లాడు తూ కేంద్ర ప్రభు త్వం రైతుల కొరకు ప్రతిష్టాత్మ కంగా తీసు కువచ్చిన ఫసల్ భీమా యోజనతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందనారు. అబద్ధపు హామీల తో అధి కారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయ లేదని,అన్నారు.రైతు భరోసా సైతం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మాత్రమే వేసిందని తర్వాత వేయదని అన్నా రు.కేంద్ర ప్రభుత్వం క్రమం తప్పకుండా కిసాన్ సమ్మాన్ నిధి పేరిట ప్రతి సంవత్సరం 3విడుతలు రైతుల అక్కౌంట్ల లోకి డబ్బు లు వేస్తుందని అన్నారు. రైతు లకు ఇస్తామ న్న 500 బోనస్ వెంటనే రైతు లకు చెల్లించాల ని డిమాండ్ చేశారు.రైతుల పై చిత్తశుద్ది ఉంటే రాష్ట్రంలో వెంటనే ఫసల్ భీమా పథకాన్ని అమలు చేయాలని,హామీలు పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాల్ రెడ్డి, నర్సన్ గౌడ్, బలరామ్రెడ్డి,ఉదయబాను,రామచంద్రయ్య,సుంకి ఉమేష్,నాగిరెడ్డి వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# తెలంగాణ నిత్య పోరాట స్ఫూర్తి దాశరథి

**మక్తల్, జూలై 22 (జనంసాక్షి) :** పీడన ఎక్కడుంటుందో అక్కడ దాశరథి పోరాట స్ఫూర్తి ఉంటుందని అందుకనే ఆయన వ్యక్తిత్వం, సాహిత్యం నిత్యం స్మరించుకుంటున్నామని తెలుగు ఉపన్యాసకుడు, సామాజిక వేత్త బిజ్వార్ మహేష్ గౌడ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని జక్లేర్ న్యూ శాంతినికేతన్ పాఠశాలలో మంగళవారం దాశరథి కృష్ణమాచార్య శతజయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిజాం పాలకుల చేతిలో తెలంగాణ ప్రజలు స్వేచ్ఛ, స్వాతంత్రాలు కోల్పోయి జీవచ్ఛావులుగా బతుకుతున్న పరిస్థితుల్లో ఒక ఉద్యమ స్ఫూర్తిని రగిలిస్తూ, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తన కలం, గళంతో యావత్ తెలంగాణ ప్రజానీకాన్ని చైతన్య పరిచిన యోధుడు దాశరథి కృష్ణమాచార్యులు అని తెలిపారు. నిజాం రాజు జన్మ జన్మల బూజు అని నిజాం అధికారాన్ని ధిక్కరించి రుద్రవీణ మీటి అగ్ని ధారణ కురిపించి నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ తెలంగాణ ప్రజల కన్నీళ్లను అగ్నిధారాలుగా మలచి పద్యాన్నే పదునైన ఆయుధంగా చేసుకుని నిగ్గదీసి అడుగు అంటూ తెలంగాణ ప్రజలకు స్ఫూర్తి ఇవ్వడమే కాకుండా



తెలంగాణ విముక్తి కోసం ఉద్యమించి, జైలు శిక్షననుభవించి తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిన గొప్ప కవి, సాహితివేత్త దాశరథి అని కొనియాడారు. దాశరథి మహాకవి, కథకుడు, నాటక రచయిత, అనువాదకులు, వ్యాసకర్త చలనచిత్ర, స్వీయ చరిత్రకారుడని బాల సాహిత్య వేత్త, నిర్మాత, మహా వక్త, విమర్శకుడని వివిధ ప్రక్రియలో 30 దాకా గ్రంథాలు రచించాడని పేర్కొన్నారు. నేటి తరం యువత,విద్యార్థిలోకం మహాకవుల ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# పేట పీఏసీఎస్ గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనంసాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలోని పీఏసీఎస్ గోదాం ను మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.గోదాంలో ఉన్న యూరియా బస్తాల నిల్వను పరిశీలించా రు. ఇంతవరకు పీఏసీఎస్ ద్వారా ఎన్ని మెట్రిక్ టన్నుల యూరియా విక్రయించారని ఆమె ప్రశ్నించగా, 54 వేల మెట్రిక్ టన్నుల యూరియా ను రైతులకు వారి వారి పాస్ బుక్, ఎకరాలను బట్టి ఆధార్ కార్డు ద్వారా ఈ పాస్ మిషన్ ఆన్ లైన్ పద్ధతి ప్రకారం విక్ర యించినట్లు కార్యాలయ అధికారి పళ్ళ అశోక్ కలెక్టర్ కు తెలిపారు. జిల్లా కేంద్రంలో పీఏసీఎస్ కేంద్రంతో పాటు రెండు ప్రైవేటు ఆగ్రో కేంద్రాల్లో నూ యూరియా విక్రయాలు జరుగుతున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ కలెక్టర్‌కు తెలిపారు. మొత్తం జిల్లాలోని దామర గిద్ద, కోస్గి, మద్దూరు, గుండు మల్, ధన్వాడ, మరికల్, తీలేరు, నర్వ, ఉట్కూర్, మక్తల్, మాగనూర్, కృష్ణ మండ లాల్లో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు యూరియా విక్రయ కేంద్రాల వివరాల ను జాన్ సుధాకర్ వివరించారు. ఆయా కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 8 వేల మెట్రిక్ టన్నులను రైతులకు విక్రయించినట్లు ఆయన వెల్లడించారు. అయి తే మక్తల్ నియోజకవర్గంలోనే 2 వేల మెట్రిక్ టన్నుల యూరియా ను రైతులు కొనుగోలు చేశారని, అక్కడ వరి పంట సాగు



ఎక్కువగా ఉంటుందని ఆయన తెలిపారు. ఇంకా ఆయా కేంద్రాలలో యూరియా అందుబాటులో ఉందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవసరమైనంత యూరియా అం దుబాటులో ఉందని, రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. అయితే ఇతర వ్యాపారాలకు వినియోగిస్తున్నట్లు ఆరోపణ లున్నా యని, పక్కదారి పట్టకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకో వాలని, అలాగే సరిహద్దు ప్రాంతాల్లో పోలీసుల సహకా రంతో వ్యవసాయ అధికారులతో విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని జాన్ సుధాకర్ ను ఆదేశించారు.

# ఎన్నిక ఏదైనా గెలుపు బిజెపిదే కావాలి

- స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి
- బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ పిలుపు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :** రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చిన గెలుపు బిజెపిదే కావాలని కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ, జిహెచ్ఎంసి మాజీ మేయర్ బండా కార్తీక, రాష్ట్ర నాయకుడు సుంకినేని వెంకటేశ్వర రావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలన సాధించిన అభివృద్ధిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళి రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా బిజెపి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని అన్నారు. మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగిన బిజెపి వార్యశాల సమావేశం జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ వైఫ ల్యాలను ఎండగట్టి ఏ ఎన్నిక అయినా బిజెపి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలనీ అన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీల గారడితో 6 అబద్ధాలు 66 మోసాలతో అధికారంలోకి వచ్చిందన్నారు.రైతు రుణ మాఫి పూర్తి కాలేదు,ఏడాది అయినా రైతు బరోసా పూర్తిగా లేదని,మహా లక్ష్మి పేరుతో మహిళలను మోసం చేశారని అన్నారు. అలాగే గృహజ్యోతితో మహిళలను మోసం చేశారని ,వృద్దులకు చేయూత అందించలేదని,యువత వికాసం మరిచారని సొంతిల్లు కలగానే మిగిలి పోయిందని కార్యకర్తలకే ఇళ్లు మంజూరు అవుతున్నాయని విమర్శిం చారు.అన్ని వర్గాల ప్రజలు రోడ్డున పడ్డారనీ అన్నారు.బి ఆర్ ఎస్,కాంగ్రెస్ దోచుకోవడంలో ఆ రెండు పార్టీలు ఒక్కటేనని, అంతే కాకుండా పదేళ్లు బిఆర్ఎస్ కే.ట్యాక్స్ ఇప్పుడు కాంగ్రెస్ ఆర్ ఆర్ ట్యాక్స్‌లుల్లిస్తున్నదనివిమర్శించారు.అలాగేప్రజాస్వామ్యాన్ని పాతర వేశారని ప్రజలు వీరి పాలనలో భూమి, ఇళ్లు కోల్పోయారని.రాష్ట్రాన్ని అప్పుల కుప్పలు చేశారని ఆడబిడ్డలు ఆక్రందనలు చెందుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.అలాగే కేంద్ర ప్రభుత్వం సబ్ కావికాస్,సబ్ కా.విశ్వాస్ నినాదంతో చేపట్టిన సంక్షేమ పథకాలను, వక్ఫ్ బోర్డు రద్దుతో ముస్లింలకు ఏమి నష్టం లేదన్న విషయాన్ని ప్రజలకు వివ రించాలని బిజెపి గెలుపుకు పట్టుదలతో కృషి చేయాలని అన్నారు. ఆపరేషన్ సిందూరతో ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్తాన్ కు బుద్ధి చెప్పడమే కాకుండా ప్రపంచ దేశాల్లో ఏకాకిని చేశారని అన్నా రు. కరోనా నాటి నుంచి పేదలు ఆకలితో అలమటించే పరిస్తినిదూరం చేస్తూ ఉచి తంగా ప్రతి ఒక్కరికీ 5 కిలోల బియ్యం పంపిణీ చేస్తున్నా రని అన్నారు. అంతే కాకుండా అనేక రంగాల్లో అభివృద్ధి నీ సాధించారని అన్నారు. వాటిని ప్రజలకు వివరిస్తూ సంస్థగతంగా పార్టీని మరింత పటిష్టం చేయాలనికోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కొండయ్య, పున్నంచంద్, పగుడాకుల శ్రీనివాసులు, ప్రతాప్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, రవికు మార్ రాష్ట్ర, జిల్లా, మండల పదాదికారులు, మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

# వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

- డాక్టర్ స్వరూపరాణి

**మల్దకల్ జులై 22 (జనంసాక్షి):** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సిద్ధప్ప ఆదేశాల మేరకు మంగళవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీజనల్ డిసీస్ దృష్టిలో ఉంచుకొని సబ్ సెంటర్లలో క్షేత్రస్థాయి సిబ్బంది అందుబాటులో ఉండాల నివైద్యాధికారిణి డాక్టర్ స్వరూపరాణి అన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సబ్ సెంటర్ ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వరూప రాణి మాట్లాడుతూ గ్రామంలో ఒక్కరు అంతకంటే ఎక్కువ జ్వరంతో వాంతులు, విరేచనాలు,ఉన్నట్లయితే తక్షణమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సమాచారం ఇవ్వాలని సూచించారు. గ్రామంలో ఫీవర్ సర్వేలు, డయేరియా సర్వే నిర్వహిస్తూ ఆ ప్రాంతంలో క్యాంపులు నిర్వహించాలని సిబ్బంది అందరూవారం లో రెండు రోజులు డ్రైడే, ప్రతిరోజు ఫీవర్ సర్వేలు నిర్వహిస్తూ విధి నిర్వహ ణలో సమ యపాలన పాటిస్తూ ఉండా లని, సెలవులు మంజూరు ఉండవని ప్రజ ల ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.



ఆశా కార్యకర్త లకు ఫ్యామిలీ ప్లానింగ్ పై శిక్షణ ఇచ్చారు. టి బిముక్త్ భారత్ అభియాన్, హైరిస్క్ ఏరి యా దృష్ట్యా, జిల్లా అధికారి డాక్టర్ రాజు ఆయుష్మాన్ ఆరోగ్య హాస్పటల్లో ఉచిత వైద్య శిబిరం టిబి నిర్ధారణ పరీక్షల కొరకు మొబైల్ ఎక్సరే ఆధు నిక గళ్ళ నిర్ధారణ పరిక రంతో జిల్లా బృందం విచ్చేసి ఇక్కడే అనుమానిత పేషెంట్లకు ఎక్రేలు తీసుకొని వ్యాధి ఉంటే నిర్ధారించి తక్షణమేకి ట్రీట్మెం ట్, మందులు కూడా ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్ర మంలో జిల్లా సిహెచ్ఓ వెంకటస్వామి, హెల్త్ సూప ర్వైజర్ శ్రీధర్ సిబ్బంది పాల్గొన్నారు.

# శిక్షణ ద్వారా సిబ్బంది అన్నిరకాలుగా నిష్ణాతులు కావాలి

- అనుమానిత వ్యక్తుల సమాచారం నేరాల నియంత్రణ
- కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం
- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి బ్యూరో జులై 22 (జనంసాక్షి):** ప్రస్తుత కాలానికి అనుగుణంగా వస్తున్న నూతన పద్ధతులను ఉపయోగిస్తూ పోలీస్టేషన్లలో జరుగుతున్నటువంటి నేరాల నియంత్రణకు మరియు కేసులలో కొత్తదనం తీసుకువచ్చి కేసుల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు విభాగాల నిర్వహణలో భాగంగా జిల్లాలోని అన్ని పోలీస్టేషన్లో కానిస్టేబుళ్లకు పోలీస్టేషన్ రైటర్స్, సీసీ టీఎన్ఎస్ రైటర్లు, టెక్ టీం కానిస్టేబుళు ,,కొత్త పోలీసు సిబ్బందికి శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్టేషన్లో కేసులు పెండింగ్ లేకుండా పనిచేయాలని, ఎప్పటికప్పుడు కేసు వివరాలు అంతర్జాలంలో నమోదు చేయాలని కేసుల యొక్క పరిశోధనలో నాణ్యతను పెంచి ఎఫ్.ఐ.ఆర్ నుండి చార్జ్ షీట్ రిపోర్టు వరకు ఉండవలసిన మెలకువలు గురించి అనగా ఎఫ్.ఐ.ఆర్ , పంచనామా , నేరస్తుల ఒప్పుకోలు పంచనామ స్టేట్మెంట్ రికార్డు చేయు విధానము అటువంటి విషయాలను శిక్షణ ద్వారా క్షుణ్ణంగా నేర్చుకోవాలని. నూతన చట్టాలపై అవగాహన కల్పించి జరిగినటువంటి నేరానికి మరియు నేర స్థలానికి జత చేయడం విషయాలను నూతన టెక్నాలజీని వాడుకునే విషయంలో ఏఏ పద్ధతులని వాడవలెను తెలియజేశారు పాత కేసుల యొక్క విచారణలో ఉన్నటువంటి విషయాలు తెలియపరచి చార్జ్ షీట్ రిపోర్టు కోర్టులలో సమర్పించె వరకు ఫారెన్సిక్ సైన్స్ ను వాడుకునే విధివిధానాలను కోర్టులో వేసేచార్జ్ షీట్ తయారుచేసి విధివిధానాలను కూడా తెలియజేయడం జరిగింది. ఇట్టి శిక్షణను మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని తదుపరి స్టేషన్ రైట్స్ సంబంధిత పోలీస్టేషన్లో వెళ్లిన తర్వాత తమ సిబ్బందికి సంబంధిత అధికారికి ఇట్టి శిక్షణ కాలంలో నేర్చుకుంది సవివరంగా వివరించి తెలియజేయాలని తెలియజేశారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కేసులలో పరిపక్వతను సాధించాలని శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందికి అన్ని రకాలుగా శిక్షణ అందజేసి నిష్ణాతులను చేయడం జరుగుతుందని సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిష్ణాతులైన సిబ్బందిచే ప్రత్యేకంగా శిక్షణను అందజేయడం జరుగుతుం దని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని కేసుల దర్యాప్తును త్వరగా పూర్తి చేయాలని అన్నారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని పోలీస్టేషన్ల పరిధి గ్రామాలలో కాలనీలలో కేసుల ఛేదన సమయంలో సీసీ కెమెరాలు సాక్ష్యంగా ఉపయోగపడతాయని రాత్రింబవళ్లు 24 గంట లు ప్రజలకు



రక్షణగా నిలుస్తాయని ప్రతి ఒక్కరూ సిసి కెమెరాల ఏర్పాటు ద్వారా నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని ఎక్కడైనా ఏ చిన్న సంఘ టన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చని, సీసీ కెమెరాలు మరింత భద్రత కల్పిస్తాయని,సీసీ కెమెరాల ద్వారా ఈమధ్య కాలంలో చాలా కేసులు చేదించడం జరిగిందని ఎస్పీ గారు తెలిపారు. జిల్లా అంతట ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు జిల్లా పోలీసు కార్యాలయానికి అనుసంధానం చేసి పోలీస్ కార్యాలయం నుండి కేసులను ఛేదించడానికి మానిటరింగ్ చేస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో డిసిఆర్బి, డిఎస్పీ, ఉమామహేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, ఏహెచ్ టియు ఎస్సై, అంజద్, కోర్ టెక్నికల్ టీం సిబ్బంది, పోలీసు సిబ్బంది, మహిళ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# గొర్రెల మందపై కుక్కలు దాడి

- 30 గొర్రెలు మృతి



**జడ్చర్ల, జులై 22 (జనం సాక్షి):** మండల పరిధిలోని తుప్పు దుగడ్డ తండాకు చెం దిన లష్కరియా నాయక్ గొర్రె ల మందపై మంగళ వారం కుక్కలు దాడి చేశాయి. ఈ దాడిలో 30 గొర్రెలు మృతి చెందగా, 20 గొర్రెలకు గా యాలు అయ్యాయి. విషయం తెలిసిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి వెంటనే స్థానిక బిఆర్ఎస్ నాయకులకు సూచించడంతో వెంటనే స్పందించిన నాయకులు లష్కరియా నాయక్ ను పరామర్శించి, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి అందించిన రూ. 25 వేలను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి లక్ష్మారెడ్డి చరవాణిలో లష్కరియా నాయక్ తో మాట్లాడి ధైర్యం తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, పిఎసిఎస్ చైర్మన్ పాలెం సుదర్శన్ గౌడ్, నాయకులు ప్రణీల్ చందర్, శంకర్ నాయక్, ఇంతియాజ్ పాల్గొన్నారు. కావేరమ్మపేట పశు వైద్యాధికారిని ఆషారాణి మృతి చెందిన గొర్రెలను పరిశీలించి, ధ్రువీకరించారు.

# కబ్జా భూమిని కాపాడండి

- తహశీల్దార్‌కు సాదుల్ నగర్ గ్రామస్తుల వినతి

**హత్నూర, జులై 22 (జనం సాక్షి):** ఇళ్ళ స్థలాల కోసం ప్రభుత్వం పేదలకు కేటాయి ంచిన భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా కబ్జా చేశారని ఆరోపిస్తూ హత్నూర మండలం సాదుల్ నగర్ గ్రామస్తులు మంగళవారం తహశీల్దార్ ఫర్హీన్ షేక్‌కు



వినతి పత్రాన్ని అందజేశారు.మండలంలోని తాహెరా?న్ పేట గ్రామ శివారులో గల సర్వే నెంబర్ 120లో 2.22 గుంటలు, 112లో 1.31 గుంటల భూమిని సాదుల్ నగర్ గ్రామానికి చెందిన నిరుపేదలకు ఎన్నో యేళ్ళ క్రితం ప్రభుత్వం కేటాయించిందని వారన్నారు.ఇళ్ళ స్థలాల కోసం కేటాయి ంచిన భూమిని ఆనుకుని ఉన్న కొందరు పట్టాదారులు ఖాళీగా ఉన్న ఇళ్ళ స్థలాల భూమిని కబ్జా చేశారని వారు ఆరోపించారు.కబ్జాకు గురైన భూమి భూ భారతి పోర్టల్లో ఇళ్ళ స్థలాల కోసం కేటాయించిందిగా రికార్డుల్లో నమోదై ఉందని వారు పేర్కొన్నారు.రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి ఆక్రమ ణకు గురవుతున్న భూమిని స్వాధీనం చేసుకుని ఇళ్లు లేని నిరుపేదలకు ఇవ్వాలని వారు కోరారు.

# పరిశ్రమ నిర్లక్ష్యంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్

**రాజాపూర్ (బాలానగర్) ,జులై22 (జనంసాక్షి) :** బాల్ నగర్ మండలంలోని పెద్దయపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో, జాతీయ రహదారి 44 పై ఉన్న హిందుస్తాన్ ఫుడ్స్ లిమిటెడ్ పరిశ్రమ నుండి వాహనదారులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. దానికి కారణం జాతీయ రహదారిపై రోడ్డు పక్కన పరిశ్రమ ఉండటం వలన బారీ వాహనాలు రోడ్డు పైనే గంటల తరబడి నిలపడంతో వాహన దారులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నట్టు చెబుతున్నారు. పరిశ్రమకు పార్కింగ్ స్థలం ఉన్నా , గేటు దగ్గరే ఎక్కువ సమయం బారీ వాహనాలు నిలపడంతో నిత్యం రద్దీగా ఉండే జాతీయ రహదారిపై వెళ్ళే వాహనదారులు ప్రమాధాలకు గురైయ్యే అవకాశం ఎక్కువగా ఉందని , వాహనాలు ట్రాఫిక్ జామ్‌తో జాతీయ రహదారిపై రాకాపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. రాత్రి వేళ హిందుస్తాన్ ఫుడ్స్ లిమిటెడ్ పరిశ్రమ నుండి వెళ్ళే కార్మికులు ద్విచక్ర వాహనాలు వ్యతిరేక దిశలో వెళ్ళడం వల్ల



చాలా ఇబ్బందికర పరిస్థితి నెలకొందని వాహనదారులు వాపోతున్నారు. ఒక్కొక్కసారి బారీ వాహనాలు సైతం వ్యతిరేకం గా వస్తున్నాయని స్థానిక వాహన చోదకులు తెలిపారు. ఇలాంటి పరిశ్రమలపై పోలీస్ శాఖ, నిఘా పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వ శిఖం భూముల
# అక్రమ కట్టడాలను కూల్చివేత

**సదాశివపేట జూలై 22 (జనంసాక్షి):** పట్టణంలోని ఉబ్బ చెరువు శిఖం భూమిని కొందరు అక్రమార్కులు కబ్జా చేయాలని కుట్రలో భాగంగా సుఖం భూమిలో కాంపౌండ్ వాల్ నిర్మాణాలు చేపట్టడం



తో విషయం తెలుసుకున్న ఎరిగేషన్ రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి అక్రమ కట్టడాలను తొలగించారు. అనంతరం ఇరిగేషన్ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాల్లో ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపడితే వారిపై చట్టరీ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మాయమవుతున్న అటవీ సంపద

- అక్రమార్కులు దర్జాగా లూటీ
- ఏజెన్సీలో జీరో దండ
- చోద్యం చుస్తున్న అధికారులు





**మహబూబాబాద్ ప్రతినిధి, జూలై 22 జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లాలోని ఏజెన్సీ మండలాల్లో గుట్టు చప్పుడు కాకుండా అరుదైన కలప ఇసుక ఎర్రమట్టి మాయం చేస్తున్న అధికారులు ఎవరు...?మహబూబాద్ జిల్లా గూడూరు కొత్తగూడ గంగారం మహబూబాబాద్ మండలల్లో అక్రమ అటవీ కలపను దుండగులు విడతలవారీగా రాత్రిపూట అటవీ సంపదను ట్రాక్టర్ లతో అరుదైన టేకు కలపను రాత్రికి రాత్రి మాయమైపోతున్న పరిస్థితి నెలకొంది. ఫారెస్ట్ అధికారులు చెట్లను పెంచాల్సింది పోయి నిబంధనలు ఉల్లంఘిస్తూ తమఇష్టాను సారంగా చెట్లను కాలగర్భంలో కలిపే విధంగా వారి చర్యలు ఉన్నట్లుగా తెలుస్తుంది. కర్ర కోత మిషన్లు వాడుతూ పట్టణ ప్రాంతానికి తరలిస్తున్న అధికారులు ఎవరు...? గంగారం కొత్తగూడ ఫారెస్ట్ రేంజ్ లో అక్రమ కర్రలను కొట్టింది... తెచ్చింది... ఎవరు అనే సందేహాలు ప్రజల్లో నెలకొన్నాయి. అటవీని రక్షించే అధికారులు మధ్యవర్తి దళరులతో చేతులు కలిపి సహజ వనరులను దొచేస్తుంటే ఎవరిపై కేసు చేస్తారనేది చర్చంశం నెలకొంది. అటవీని రక్షించే అధికారులే భాక్షిస్తుంటే సహజ సిద్ధమైన వనరులకు రక్షణ ఏది అని పలువురు ప్రశ్నిస్తున్నారు. గూడూరు ఫారెస్ట్ రేంజ్ పరిధిలో విచ్చలవిడిగా ఇసుక మట్టి అక్రమ తవ్వకాలు జరుగుతుంటే అధికారులు నిమ్మకు నిరేత్తకుండా ఘుడానిద్రలో అధికారులు ఉన్నారని విమర్శలు వెల్లువత్తుతున్నాయి, అటవీ శాఖ అధికారుల చేతులు తడిపితే చాలు అటవీ సంపదను ఎంతైనా దొచుకోవచ్చని గుసగుసలు వినిపిస్తున్నాయి.

**స్థానిక నాయకుల అండ దండలతో రెచ్చిపోతున్న అక్రమార్కులు**

గూడూరు మండలంలో అటవీ శాఖ అధికారుల కనుసన్నల్లో అక్రమ మట్టిని పదుల సంఖ్యల ట్రాక్టర్ ల సహాయంతో మట్టిని తవ్వి పెద్ద పెద్ద బావులగా బొండాలు తీసి లక్షల రూపాయల మట్టిని అమ్ముకుంటున్నారు, వాగులనుండి సహజ సిద్ధమైన ఇసుకను గ్రామీణ ప్రాంతాల్లో ట్రాక్టర్ ల యాజమాన్యలు అక్రమ ఇసుకను దోచేస్తుంటే అధికారుల పర్యవేక్షణ కరువైందని విమర్శలు వెల్లువేత్తుతున్నాయి. ఇంత జరుగుతున్న పట్టించుకోని ఉన్నంతధికారులు ఇప్పటికైనా అటవీ సంపద ఆక్రమణను ఆపుతారా.. లేదా అనేది వేచించుడాలని పలువురు అభిపాయ పడుతున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, జూలై 22 (జనంసాక్షి) :** ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మాత శిశు ఆసుపత్రిని సందర్శించి చికిత్స పొందుతున్న గిరిజన బాలికల వసతి గృహ విద్యార్థినులకు అందుతున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహంలో విద్యనభ్యసిస్తున్న బి. తరుణి (8వ తరగతి) జ్వరంతో, బి. రేవతి (6వ తరగతి) టాన్సిలైటిస్ తో కూడిన జ్వరంతో బాధపడుతుండగా మాతా శిశు ఆసుపత్రిలో చేర్పించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థినిలు ఇద్దరి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని, వీరితోపాటు మరి కొంత మంది వైద్య సేవలు పొందుతున్నారని తెలిపారు. కొంత మంది ఉద్దేశపూర్వకంగా కలుషిత ఆహారం తినడం వల్ల ఇలా జరిగిందని అవాస్తవాలు ప్రచారం చేసి గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని, మీడియా ప్రతినిధులు ప్రజలకు వాస్తవ సమాచారాన్ని అందించాలని తెలిపారు. విద్యార్థినులకు అందిస్తున్న వైద్య సేవలను ఎ.టి.డి.ఓ., పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. అవాస్తవ, అనాలోచిత చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్, ఆర్. ఎం. ఓ. శ్రీధర్, వైద్యాధికారులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గిగ్ వర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన మంత్రికి కృతజ్ఞతలు

**నస్పూర్(జనంసాక్షి):** రాష్ట్రంలో గిగ్ వర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన రాష్ట్ర కార్మిక ఉపాధి గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి జె నర్సింగ్,మంచేరియాల నియోజక వర్గ అధ్యక్షులు గుమ్మడి శ్రీనివాస్,యూత్ జిల్లా అధ్యక్షులు బింగి సదానందం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.గడ్డం వివేక్ వెంకటస్వామి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత గిగ్ వర్కర్లు వెళ్లి కలిసి వారి యొక్క సమస్యలను మంత్రికి విన్నవించుకున్న అనంతరం అనతి కాలంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గిగ్ వర్కర్ల సమస్యను వివరించగా సంక్షేమ బోర్డు ఏర్పాటు కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు ఇవ్వడం జరిగిందని,పాలసీల వరకు తీసుకొచ్చిన ఘనత మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిది అని వారికి హృదయ పూర్వక ధన్యధాలు తెలుపుతున్నామని అన్నారు.

# పన్ను వసూళ్లలో నిర్లక్ష్యాన్ని వీడండి

- రెవెన్యూ అధికారులతో పన్ను వసూళ్లపై సమీక్ష



**వరంగల్ ఎంజీఎం, జూలై 22(జనంసాక్షి):** పన్ను వసూళ్లలో నిర్లక్ష్యాన్ని విడాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు.మంగళవారం బల్ది ప్రధాన కార్యాలయం లోని కమిషనర్ చాంబర్ లో పన్ను వసూళ్ల పురోగతిపై రెవెన్యూ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ ఆర్ ఐ ల వారిగా పన్ను వసూళ్ల పురోగతినీ సమీక్షించి మాట్లాడుతూ అనుకున్న స్థాయిలో పన్ను వసూళ్లు జరగడంలేదని గత సమావేశం తో పోల్చితే పన్ను వసూళ్లలో పురోగతి కనిపించడం లేదని ఆర్ ఐ ల వారిగా ఇప్పటి వరకు చేసిన పన్ను వసూళ్ల శాతం తో పాటు పి టి ఐ వసూళ్లను కమిషనర్ సమీక్షించి వసూళ్ల తీరు పై అసహనం వ్యక్తం చేశారు.రెవెన్యూ అధికారులు (ఆర్ ఓ)లు క్షేత్రస్థాయిలో పర్యటించి పన్ను వసూళ్ల వృద్ధి ఎందుకు జరగడం లేదో పరిశీలించాలన్నారు బిల్ కలెక్టర్లు కేవలం పన్ను వసూళ్ల కోసం మాత్రమే పని చేస్తున్నారని అయినప్పటికి పన్ను వసూళ్లలో అనుకున్న స్థాయిలో పురోగతి కనిపించడం లేదని కమిషనర్ అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, రవీందర్ పన్నుల అధికారి రామకృష్ణ ఆర్ ఓ లు షహజాది బేగం, యూసుఫోద్దీన్, శ్రీనివాస్ ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.



# మూల మలుపు.. ప్రమాదానికి పిలుపు

**దస్తురాబాద్, జూలై 19 (జనంసాక్షి):** మండలంలోని మున్యాల్ గ్రామంలోని ఉన్న మూల మలుపు ప్రయాణికులకు సవాలుగా మారింది. ఈ మలుపు వద్ద రోడ్డు గుంతలుగా మారి అధ్వానంగా తయారైంది. వర్షాకాలంలో మరింత ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. వాహనాలు వేగంగా వస్తే అదుపు తప్పే ప్రమాదం ఉంది. సంబంధిత అధికారులు రహదారిపై వేగ నిరోధకాలు(స్పీడ్ బ్రేకర్లు)ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి, జూలై 22(జనంసాక్షి):** బీఆర్ఎస్ పార్టీలో కష్టపడే ప్రతీ కార్యకర్తకు గుర్తింపు వుంటుందని మాజీ మంత్రి, పాలకుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.రాయపర్తి మండల కేంద్రంలో మంగళవారం ముఖ్య నాయకులతో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా ఎంపీటీసీ క్లస్టర్ల వారిగా సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ నీళ్ల కోసం పాదయాత్ర చేస్తే కొందరు చిల్లర మాటలు మాట్లాడుతున్నారన్నారు.బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణం ఆపాలని పోరాటం చేసి మహారాష్ట్ర పోలీసులతో దెబ్బలు తిన్నట్లు తెలిపారు.మైలారం రిజర్వాయర్ నిర్మాణం కోసం అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఒప్పించినట్లు తెలిపారు.రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేశానన్నారు.ప్రస్తుతం పంటలు ఎండిపోయే దశకు చేరుకుంటున్న క్రమంలో పాదయాత్రకు పూనుకున్నట్లు తెలిపారు.వారంలోగా నీళ్లు ఇవ్వకుంటే సీఎం రేవంత్ రెడ్డి ఇంటి ఎదుట ధర్నా చేయడం ఖాయం అన్నారు.రైతులు ఇబ్బందులకు గురవుతుంటే పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు నీళ్లు ఇస్తారో చెప్పాలన్నారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని.బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక పుష్కలంగా నీళ్లు అందించి ఆదుకున్నట్లు తెలిపారు.కెసిఆర్ దూరదృష్టి వల్లే రైతులు సుభిక్షంగా ఉన్నారన్నారు.ప్రస్తుతం అధికారంలోకి కాంగ్రెస్ వచ్చాక రైతులకు మళ్లీ కష్టాలు మొదలయ్యాయన్నారు.కాంగ్రెస్ నాయకుల మాయమాటలకు ప్రజలు మోసపోయరన్నారు.ఎన్నో బూటకపు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజల కష్టాలు పట్టించుకోవడం లేదన్నారు.ప్రస్తుతం ప్రజల్లో మార్పు వచ్చిందని మోసపోయామని తెలుసుకున్నారన్నారు.రైతులకు నీళ్లు ఇవ్వకపోగా రైతు భరోసాను సైతం సక్రమంగా అందించలేకపోయారన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రైతు భరోసా నిధులు విడుదల చేశారన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందడం ఖాయమన్నారు.కార్యకర్తలు కష్టపడి బీఆర్ఎస్ బలపర్చిన సర్పంచ్,ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించుకుంటే కాంగ్రెస్ నాయకులే పనుల కోసం మన దగ్గరకు రావలసిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నరసింహనాయక్,మండల ఇన్చార్జి శ్రీనివాస్,మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి,మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఎస్టి యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూక్య సురేందర్ రాథోడ్ నాయక్,మండల నాయకులు కర్ర రవీందర్ రెడ్డి,బందెల బాలరాజు,గారె నర్సయ్య,ఐత రాం చందర్,కోదాటి దయాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# అరక పట్టి.. దుక్కి దున్ని...

- సాగు పనుల్లో మమేకమైన ఎస్సై లింగారెడ్డి

**పాలకుర్తి, జూలై 22 (జనంసాక్షి) :** శాంతి భద్రతల పరిరక్షణలో నిత్యం తలమునకలయ్యే ఆ ఎస్సై అరక పట్టి, పత్తి చేనులో దున్ని ఆదర్శంగా నిలిచాడు. వివరాల్లోకి వెళితే.. మండల పోలీస్టేషన్లో అదనపు ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న మేకల లింగారెడ్డి రోజువారి విధుల్లో భాగంగా గూడూరు గ్రామానికి వెళ్లాడు. తిరిగి పాలకుర్తికి వెళ్తున్న క్రమంలో మార్గం మద్యలో పత్తి చేనులో రైతు అరక దున్నడం చూసి తాను దున్నుతానని రైతుకు చెప్పి అరక అందుకున్నాడు. కాడెద్దులను కదిలిస్తూ వడివడిగా అరక దున్నాడు ఎస్సై లింగారెడ్డి. అలసి పోయేదాక హలం పట్టి సాగుపై తనకున్న మమకారాన్ని చాటుకున్నాడు. ఉద్యోగం రాకముందు తాను రైతునేనని వ్యవసాయం అంటే తనకెంతో ఇష్టమని ఎస్సై చెప్పుకొచ్చాడు. పత్తి సాగుపై రైతుతో కాసేపు ముచ్చటించాడు. రైతుకు నమస్కరించి అక్కడి నుంచి పెట్రోలింగ్ వాహనంలో వెళ్లిపోయాడు,

# డిసిసి బ్యాంక్ నూతన శాఖల ప్రవేశ ప్రాంగణాలను ప్రారంభించిన మంత్రి సీతక్క


- టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు



**ఏటూరునాగారం, జులై 22(జనంసాక్షి) :** ములుగు జిల్లా కేంద్రంలో మరియు ఏటూరునాగారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ యొక్క నూతన శాఖల ప్రవేశ ప్రాంగణాలను రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క మరియు తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులకు, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు వీలుగా ఇక్కడ నూతన భవనం లోకి రావడం సంతోషంగా ఉందని, డిసిసిబి ఏర్పడిన నుండి ఇప్పటివరకు బ్యాంకులను లాభాల బాటలో తీసుకెళ్తున్నామని, 2024- 25 సంవత్సరానికి గాను ఉమ్మడి జిల్లా డిసిసిబి బ్యాంకులు 2వేల 296 కోట్ల రూపాయల పైచిలుకు లాభాలతో ముందుకు వెళ్తున్నామనీ, ములుగు మున్సిపాలిటీ, ఏటూరునాగారం చుట్టుపక్కల ప్రాంతాల ఖాతాదారులకు, రైతులకు వ్యవసాయ రుణాలు, కర్షక మిత్ర రుణాలు, బంగారు రుణాలు, విద్యా రుణాలు ఇస్తున్నామని రాబోయే రోజుల్లో బ్యాంక్ సేవలు మరింత ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటిడిఎ చిత్ర మిశ్రా, డిసిఓ సర్దార్ సింగ్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ రవి చంద్ర, మార్కెట్ చైర్మన్ రేగ కళ్యాణి, సీఈఓ వజీర్ సుల్తాన్, బ్యాంక్ డైరెక్టర్లు మాదుగుల రమేష్, కాకరాల హరిప్రసాద్, దొంగల రమేష్, పోలేపాక శ్రీనివాస్, కొండా నరేందర్, పాక్స్ చైర్మన్లు కునూరు అశోక్, తోట రమేష్, పులి సంపత్, సత్తిరెడ్డి, కుమార స్వామి, ఎల్లారెడ్డి, డిసిసిబి జీఎం ఉషా శ్రీ, డీజీఎం అశోక్, ఏజీఎం స్రవంతి బ్యాంకు సిబ్బంది, సొసైటీ సిబ్బంది, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




**భూపాలపల్లి, జూలై 22 (జనం సాక్షి):** పంటలకు నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. నానో యూరియా వినియోగం, ఎరువులు సక్రమ సరఫరాపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ, సహకార సంఘాల సీఈఓలు, ఇన్పుట్ డీలర్లు తో ఐడిఓసి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల భద్రత, శాస్త్రీయ పద్ధతుల్లో సాగుకు ప్రోత్సాహం కల్పించే క్రమంలో నానో యూరియా వినియోగం పై విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ, ఉద్యానశాఖల అధికారులతో పాటు సహకార సంఘాల సీఈఓలను ఆదేశించారు. నానో యూరియా వాడకం వల్ల మొక్కల పెరుగుదల బాగా ఉంటుందని, కావాల్సిన పోషకాలు అందడంతో పాటు శక్తి పర్యావరణహితమైనదని తెలిపారు. రైతులు దానివల్ల వ్యయాన్ని తగ్గించుకొని అధిక దిగుబడి సాధించగలరని వివరించారు. ప్రతి మండలంలో వ్యవసాయ అధికారులు, ఉద్యాన, సహకార సంఘాల సీఈవోలు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఫీల్డ్ డెమో, గ్రామ సభల ద్వారా నానో యూరియా ప్రయోజనాలు రైతులకు తెలియజేయాలని సూచించారు. పురాతన విధానాలను మరిచి శాస్త్రీయ పద్ధతులను అవలంబించడమే రైతులకు మేలు చేస్తుందని, అందుకే ప్రతి రైతుకు ఈ సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డీలర్లు ప్రతి రోజు ఎరువులు నిల్వలు స్టాకు బోర్డులో వ్రాయాలని తెలిపారు. యూరియా వ్యవసాయానికి కాకుండా ఇతర పనులకు మళ్లీస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలిపారు. రైతులను. ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.

# ఇందిరమ్మ బిల్లులు వచ్చేలా అధికారులు పనిచేయాలి

- ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన ఎమ్మెల్యే కడియం
- ఇండ్ల నిర్మాణంలో తానేదార్పల్లి మొదటి స్థానం
- స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**స్టేషన్ ఘన్పూర్, జూలై 22 ( జనం సాక్షి) :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో ఎలాంటి జాప్యం లేకుం డా వెంట వెంటనే బిల్లులు వచ్చే విధంగా అధికారులు పర్యవేక్షించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.స్టేషన్ ఘనపూర్ మండలం తానేదార్పల్లి గ్రామంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మంగళవారం రోజున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నిర్మాణం జరుగుతున్న ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులను కలిసి మాట్లాడారు. బిల్లులు వస్తున్నాయా లేదా అని అడిగా రు. కొంత మంది బిల్లులు రావడం లేదని తెలపగా వెంటనే అధికారులను వివరణ అడిగారు.అధికారులు బ్యాంక్ సమస్య వల్ల ఆలస్యం అవుతుందని, రెండు రోజుల్లో జమ అవుతాయాని తెలిపారు. మరికొందరికి సాంకేతిక సమస్యల వల్ల ఇబ్బంది ఏర్పడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు.లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది రాకుం డా అధికారులకు సూచించారు. రెండు మూడు రోజు లలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల పై సమీక్షా సమావేశంఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అధికారులు ఈ సమీక్షా సమావేశానికి పూర్తి స్థాయి సమాచారంతో గ్రామాల వారీగా ఎదురవుతున్న సాంకే తిక సమస్యలను నోట్ చేసుకొని రావాలని ఆదేశించా రు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు లబ్ధిదారులకు సహకరించా లని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నియోజక వర్గంలోనే తానేదార్ పల్లి గ్రామం మొదటి స్థానంలో ఉందని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసేందుకు ఇంటింటికి తిరుగుతూ పర్యవేక్షిస్తున్న బిఆర్ఎస్ జిల్లా నాయకుడు, బెలిదె వెంకన్నను అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న,తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో విజయ శ్రీ, ఎంపీఓ నర్సింగరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, నాయకులు శిరీష్ రెడ్డి, బూర్ల శంకర్, ఇనగాల వెంకటేశ్వర్ రెడ్డి,దుంపల పద్మారెడ్డి,మాచర్ల కుమారస్వామి,ఇంద్రారెడ్డి, చంద్రయ్య, సురేష్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తు లు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి www.janamsakshi.org | బుధవారం 23 జూలై 2025

# వరద నీటిలో మునిగిన పంటలకు

## నష్టపరిహారం ఇవ్వాలి

- అందోజు శంకరాచారి



**సంస్థాన్ నారాయణపురం. జులై 22. (జనంసాక్షి):** నారాయణపురం మండల జనగామ గ్రామ పరిధిలో ఆరేగూడెం గ్రామంలోని గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మల్లేరు కుంట నిండడం వలన పట్టా భూములలోకి నీరు చేరి దాదాపు 30 ఎకరాలలో పత్తి పంట మునిగిపోయింది.మంగళవారం రోజున మండల వ్యవసాయ అధికారిని వర్షిత,విస్తరణ అధికారిని అనురాధలతో కలిసి బిఆర్ఎస్ నాయకులు అందోజు శంకరాచారి స్తానిక రైతులతో కలిసి మునిగిన పత్తి పంటను పరిశీలించారు.భూమి దున్నకాలు, విత్తనాలు, అడుగు మందు లకు కలిపి ఎకరాకు పదివేలపైగా పెట్టుబడి పెట్టామని రైతులు వంగూరి శ్రీనివాసులు,ప్రభు, దామోదర్,వంగూరి మల్లేష్,శంకర్, నరసింహ, జోకు లింగస్వామి,వలని రమేష్ విలపించారు.అకాల వర్షంతో మునిగిన పంటకు ప్రభుత్వం తక్షణమే సాయం అందించాలని అధికారులను డిమాండ్ చేశారు.వ్యవసాయ అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి తెలియజేసి సాయం అందేలా చూస్తామని హామీ నిచ్చారు.ఈ రైతు భరోసా కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,సింగిల్ విండో డైరెక్టర్ గడ్డంపెంటయ్య,మాజీ ఉప సర్పంచ్ శ్రీశైలం,మండల యువనాయకులు గడ్డం నరేష్, ముత్యాలు,బచ్చునబోయిన యాదయ్య,వంగూరి మల్లేష్ సుక్క స్వామి పాల్గొన్నారు.

# వార్డు సమస్యల పరిష్కారమే లక్ష్యం



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** 100 రోజుల పట్టణ ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం స్థానిక 43వ వార్డులో నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సిహెచ్.హన్మంతరెడ్డి పాల్గొని మాట్లాడారు.ప్రతి వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారాలే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని పేర్కొంటూ, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, డ్రైనేజీ సమస్యలు, రోడ్ల మరమ్మతులు వంటి అంశాలపై అధికారులను దృష్టిసారించాలని సూచించారు. ప్రజలు ఇచ్చే సూచనలతో మున్సిపాలిటీ అభివృద్ధి మార్గంలో ముందుకు సాగుతుందని అన్నారు. ప్రజల సమస్యలపై సత్వరమే స్పందించాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ సత్యారావు,సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్లశ్రీనివాస్, ఏఈ తిరుమలయ్య, ఎండి.గౌసుద్దీన్, అజీముద్దీన్ , ఇండ్ల మనోజ్ , టీఎంసీ శ్వేత, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ప్లాంటేషన్ కార్మికులకు చెల్లింపులు జరపాలి

- జాయింట్ లేబర్ కమీషనర్‌కు వినతి



**బూర్గంపహాడ్ జూలై 22 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక ఐటీసీ పీఎస్పీడీ కర్మాగారంలో జామాయిల్ ప్లాంటేషన్లో పనిచేస్తున్న మహిళా కార్మికులకు 2018లో ఐటీసీ ప్లాంటేషన్ యూనిట్, జాయింట్ లేబర్ కమీషనర్, కార్మికుల సమక్షంలో జరిగిన ఒప్పదం ప్రకారం చెల్లింపులు చేసి పని నుంచి విరమణ ఇవ్వాలని మహబూబాబాద్ మాజీ ఎంపీ సీతారాంనాయక్, జిల్లా బీజేపీ నాయకులు సీతారాంనాయక్, భూక్యా వెంకట్నాయక్, దోమల రమేష్‌లతో కలిసి జాయింట్ లేబర్ కమీషనర్ రాజేంద్ర ప్రసాద్ ను మంగళవారం వరంగల్లో కలిసి వినతిపత్రం అందజేశారు. అనారోగ్య సమస్యలతో పనిచేయలేకపోతున్నామని, గత ఒప్పందం ప్రకారం చెల్లింపులు చేసి తమకు న్యాయం చేయాలని ఆ వినతిలో కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఆయన సమస్య పరిష్కారానికి సహకరిస్తామని తెలిపినట్లు మహిళా కార్మికులు పేర్కొన్నారు.

## వెన్నెముక సమస్యను

# నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ప్రమాదం

- న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీనివాస్ బోట్ల




**మిర్యాలగూడ,జులై 22 (జనంసాక్షి) :** పని ఒత్తిడి వలన వెన్నుముక సమస్యలు వస్తున్నాయని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ప్రమాదం ఉందని యశోద హాస్పిటల్ ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీనివాస్ బొట్ల తెలిపారు. మంగళవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల కాలంలో మిర్యాలగూడ పట్టణానికి చెందిన గోన సరిత అనే మహిళ గత ఆరు నెలలుగా వెన్నునొప్పితో బాధపడుతూ అశ్రద్ధ చేసిందన్నారు. నొప్పి తీవ్రతరం కావడంతో నడవలేని స్థితిలో ఉన్న ఆ మహిళ హైదరాబాదులోని మలక్పేట్‌లో గల యశోద హాస్పిటల్ ను సంప్రదించిందన్నారు. ఆమెకు వైద్య పరీక్షలను నిర్వహించిన అనంతరం వెన్ను భాగ ములో కణతి ఏర్పడిందని తెలిపారు .అత్యంత ఆధునిక వైద్య సౌకర్యాలతో డాక్టర్ శ్రీని వాస బోట్ల ఐదున్నర గంటల పాటు శ్రమించి ఎలాంటి ఇబ్బంది లేకుండా వెన్నుము కలో ఏర్పడిన కనితిని తొలగించిన కొద్ది రోజుల్లోనే ఆమె యధావిధిగా తన దైనందిన జీవిత పనులను చేసుకుంటుందని తెలిపారు. ముఖ్యంగా మహిళలు వెన్నుముక సమస్యలు వస్తే తక్షణమే చూపించుకోవడం మంచిదని గుర్తు చేశారు. తెలంగాణ మారుమూల జిల్లాలకు చెందిన రోగులకు సైతం అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అధునా తన వైద్య సేవల్ని అందించడంలో హైదరాబాద్ మలక్పేట్ యశోద ఆసుపత్రి ముందు వరుసలో ఉంటుందని అన్నారు .ఆయన వెంటయశోద హాస్పిటల్ సిబ్బంది వాసు కిరణ్ రెడ్డి ఉన్నారు.

# జూలై 31న చలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్

- 411 యాక్టు సవరణ కొరకు..
- విశ్వకర్మల హక్కుల కోసం రౌండ్ టేబుల్ సమావేశం
- స్వర్ణకారుల వృత్తికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడాలి





**కౌడిపల్లి జూలై 22,(జనంసాక్షి):** విశ్వకర్మల హక్కుల సాధన కోసం ఈనెల 31వ తేదీన గురువారం హైదరాబాదులోని ఓం విశ్వకర్మ టీవీ ఛానల్ ఎండి కొండోజు నరసింహచారి, ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బంగారం వృత్తి వ్యాపారం చేసుకుని జీవనాధారం పొందే విశ్వకర్మ స్వర్ణకారుల, బంగారు వ్యాపారంలో ఉన్న ఇతరులను, అక్రమ దొంగ బంగారం కేసుల పేరుతో పోలీసుల వేధింపులు మానుకోవాలని 411 యాక్టులో సవరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ దొంగలు దొంగతనం చేసినట్లయితే ఆ యొక్క దొంగ ఆస్తులు జప్తు చేసి రికవరీ చేయాలని అన్నారు. ఆ దొంగను జీవితాంతం జైల్లో పెట్టాలని అప్పుడే దొంగకు సరైన శిక్ష పడడం జరుగుతుందని మళ్లీ ఎలాంటి దొంగతనాలు జరగకుండా పునరావృతం కాకుండా అవకాశం ఉంటుందని అన్నారు. ఇప్పుడు ఉన్న411 చట్టం దొంగకు శిక్ష లేకపోవడం వలన దొంగ దొరై తిరుగుతున్నాడని వాపోయాదు. వెండి బంగారం వ్యాపారస్తులు దొంగలుగా చిత్రీకరించబడుతున్నారని, కొందరు పోలీసులు స్వర్ణకారులను బంగారం వ్యాపారస్తులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని దొంగ బంగారం కొనని స్వర్ణకారుల వద్ద, బంగారు వ్యాపారస్తుల వద్ద, ముక్కు మోఖం తెలియని దొంగను పోలీసులు పట్టుకువచ్చి ఈ దొంగ వద్ద నువ్వు బంగారం కొన్నావ్ అంటూ బంగారు వ్యాపారస్తున్ని వేధించి బంగారాన్ని రికవరీ చేస్తూన్నారని అన్నారు. అనేక కార్పొరేట్ షాపులు వచ్చి స్వర్ణాకారుల కులవృత్తులు నశించి దుకాణం కిరాయిలు, ఇంటి అద్దె, కిరాయిలు కట్టలేక పిల్లల ఫీజులు కట్టలేక ఆత్మహత్య చేసుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కొరకు ఉద్యమం చేసి ఆత్మ బలిదానం చేసిన తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంతచారి, మా విశ్వకర్మ జాతిబిడ్డే అతని ఆత్మ బలిదానంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినా తర్వాత కూడా ప్రభుత్వం విశ్వకర్మలను గుర్తించిన పాపాన పోలే. అదలా ఉంటే మరోవైపు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని కులవృత్తులు నశించి పోవడానికి కారణమైన బ్రిటిష్ వాళ్ళ కంటే ప్రమాదకరమైన రాజస్థానీ వాళ్లు మన రాష్ట్రాల్లోకి చొరబడి ఐజాక్ చేశారన్నారు. కిరాణా షాపుల్లో వాళ్లే, బట్టల షాపుల్లో వాళ్లే, కార్పెంటర్ షాపులు వాళ్ళవే, హార్డ్వేర్ షాపులు వాళ్ళవే, బంగారం షాపులు వాళ్ళవే, మొబైల్ షాపులు వాళ్ళవే, చెప్పుల షాపులు వాళ్ళవే, స్టీల్ సామాన్ షాపులు వాళ్ళవే, ఎలక్ట్రిక్ షాపుల్లో వాళ్లే, ఇలా అన్ని రకాల కుల వృత్తులలో చేరబడ్డారు. మరో ఉద్యమం తప్పదనిపిస్తోంది లోకల్ వ్యాపారస్తుల జేఏసీ ఏర్పాటు చేసుకోకపోతే, మన వృత్తులు దెబ్బతిన కుండా మన హక్కుల కోసం పోరాటం చేయకపోతే మనతో సన్నిహితంగా ఉన్న కొంత మంది పెద్దమనుషులు, నాయకులు,మనలోనే ఉంటూ మన ఎదుగుదల చూసి ఓర్వలేక, ఇతర రాష్ట్రాల వారిని, మార్వాడి వాళ్లని, పిలిపించి వాళ్లతో చేతులు కలిపి వాళ్ళు ఇచ్చే నెల నెల మామూళ్లకు ఆశపడి మన రాష్ట్రాల్లోకి చొరబడేలా చేస్తున్నారన్నారు. అలాంటి వాళ్లకు ప్రజలంతా ఒకటై సరైన బుద్ధి చెప్పాలని అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న 411 యాక్టును ప్రభుత్వం వెంటనే సవరణ చేసి స్వర్ణకారులకు వెండి బంగారం వ్యాపారస్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేయాలని అన్నారు.

**కార్పొరేట్ మార్వాడి షాపులకు దీటుగా స్వర్ణకారులు బంగారం దుకాణాలను నడిపించుకోవాలి**

రోజురోజుకు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న జువెలరీ, మార్వాడి షాపులకు దీటుగా స్వర్ణకారులు తమ దుకాణాలను నడిపించుకోని జీవనాధారం పొందాలంటే రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి స్వర్ణకారులకి 20 లక్షల నుండి 50 లక్షలు వరకు పావలా వడ్డీకి బ్యాంకు ద్వారా రుణాలు అందించాలని తెలిపారు.

**వెనుకబడిన కార్పెంటర్ వృత్తిదారులకు పావలా వడ్డీకి బ్యాంకు రుణాలు అందించి ఆదుకోవాలి**

అదేవిధంగా వెనుకబడిన వడ్రంగి కార్పెంటర్ వృత్తిదారులకు పావలా వడ్డీకి బ్యాంకు నుండి రుణాలు ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్మెంట్ జడ్జీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్సీలు, బీసీ సంఘాల నాయకులు, ఉద్యమకారులు, విశ్వకర్మ సంఘాల నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొనున్నారని తెలిపారు.

# నల్గొండ జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదు

- ఇతర పనులకు మళ్ళిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




**నల్గొండ బ్యూరో, జులై 22. (జనంసాక్షి):** యూరియాను వ్యవసాయ పనులకు కాకుండా ఇతర పనులకు దారి మళ్లిస్తే సంబంధిత ఎరువుల దుకాణం యజమాని తోపాటు , సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తీవ్రంగా హెచ్చరించా రు. అంతే కాకుండా నల్గొండ జిల్లాలో ఎరువులకు ఎలాంటి కొరత లేదని స్పష్టం చేశారు. మంగళవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఎరువుల పై ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఎరువుల ఫిర్యాదుల కేంద్రాన్ని ,టోల్ ఫ్రీ నెంబర్ (18004251442 ) ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు మొదటి వారంలో నాగార్జునసాగర్, మిర్యాలగూడ నియోజకవర్గాలకు సాగునీరు వస్తున్న పృటికీ, అలాగే జిల్లా వ్యాప్తంగా ముమ్మర వ్యవసాయ సాగు, విత్తనాలు, నాట్లు వేసే సమయంలో సైతం అవసరమైనన్ని ఎరువులను సరఫరా చేసేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు. ఎరువులకు ఎవరూ కంగారు పడాల్సిన పని లేదని, రాష్ట్ర ముఖ్య మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు ఎరువులను అందుబాటులో ఉంచడం జరిగిందని, ఎవరికైనా ఎరువులకు సంబం ధించి ఇబ్బంది ఉంటే ప్రత్యేకంగా ఎరువుల పై జిల్లా కలెక్టర్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18004251442 కు ఫోన్ చేసి, ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఒకేసారి 30 లేదా 40 బస్తాల ఎరువులను తీసుకువెళ్లే వారి పై చర్య తీసుకుంటామన్నారు. ఎరువుల పర్యవేక్షణకు ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించడం జరిగిందని, తహసీల్దార్లు, మండల వ్యవసాయ అధికారులు ఎరువుల దుకాణాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ఆదేశించారు. మిర్యా లగూడ ఎరువుల గోదామును ఎప్పటికప్పుడు తాము సందర్శిస్తున్నామని, ఈ నెలాఖరులోగా జిల్లాకు 3000 మెట్రిక్ టన్నుల రానుం దని స్పష్టం చేశారు. ఎరువుల దుకాణం యజమానులు దుకాణం ముందు తప్పని సరిగా ఎరువుల నిల్వలపై బోర్డులను ఏర్పాటు చేయాలని, అందరికీ తెలిసే విధంగా ఎరువుల వివరాలు ప్రదర్శించాలని, ఏరోజు కారోజు ఎరువుల స్టాక్ వివరాలను ఆ బోర్డు పై నమోదు చేయాలని సూచించారు. ఎవరైనా ఎరువుల విషయంలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మిర్యాల గూడ సబ్ కలెక్టర్ నారాయణ , రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి కలెక్టర్ కార్యాలయ మోతిలాల్, పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సమస్యలు తీర్చాలి

- విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీధర్



**వనపర్తి,జూలై23 (జనంసాక్షి):** ప్రభుత్వ ప్రభుత్వేతర రంగాల్లో పని చేసిన విశ్రాంత ఉద్యోగుల పెండింగ్ సమస్యలను కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు వాకిటి శ్రీధర్ డిమాండ్ చేశారు. మంగళవారం వనపర్తిలోని బస్టాండు అవరణలో జరిగిన ఆర్టీసీ రిటైర్డు ఉద్యోగుల సంఘం సమావేశానిక శ్రీధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగుల తమ సమస్యల సాధనకు ఆగష్టు 25వ తేదీన ఢిల్లీకి వెళ్ళనున్నారని అన్నారు. రవాణా సంస్థ ఉద్యోగుల మినిమం పెన్షన్ రూ 7,500 తో పాటు డి ఎ, భార్యాభర్తలకు వైద్య సౌకర్యం తదితర వైసులుబాట్లు కల్పించాలని భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు గత నాలుగు సంవత్సరాల క్రితం ఆదేశించిందని వెల్లడించారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యమన్న ఆచారి మాట్లాడుతూ సంఘటిత అసంఘటిత కార్మికులకు రావాల్సిన అన్ని ప్రయోజనాలను కేంద్ర ప్రభుత్వమే చెల్లించాలని కోరారు. పార్లమెంటులో ప్రశ్నోత్తరాల సమయంలో అనేకమంది ఎంపీలు న్యాయమైన కార్మికుల సమస్యను పెన్షన్,వైద్య సమస్యను వెంటనే అమలు చేయండని మాట్లాడడం జరిగిందని, అయినా ఇంతవరకు కాల యాపన చేసుకుంటూ వస్తున్నారని ఆవేద వ్యక్తం చేశారు. ఈసారి పార్లమెంట్ సెషన్స్ లోనైనా పెన్షన్, వైద్య సదుపాయాన్ని 60 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్లో సమస్యను ప్రధానమంత్రి న్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. జూలై 31 లోపు దీనిపై ఒక నిర్ణయం తీసుకోకుంటే ఆగస్టు నెల మూడు నాలుగు ఐదు తేదీలలో రామ్ లీలా మైదాన్‌లో దేశవ్యాప్తంగా సంఘటిత సంఘటిత కార్మికులు ఢిల్లీ చేరుకొని అక్కడ ధర్నా చేయడం, జంతర్మంతర్లో రెండు రోజులు నిరాహార దీక్ష కూడా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రామచంద్ర రెడ్డి, లక్ష్మీనారాయణ, ఉపేందర్ ,గురువయ్య గౌడ్ పాల్గొన్నారు.

# రైతుల క్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ, జూలై 22 (జనంసాక్షి):** రైతులు బాగుంటేనే దేశం బాగుంటుందని అందుకే తమ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం తక్కెళ్ళపాడు గ్రామంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మంగళవారం తలకు కండువా చుట్టి సాధారణ రైతుల మారిపోయారు. పొలంలో ట్రాక్టర్ నడుపుతూ వరి నాట్లు వేస్తూ వ్యవసాయ కూలీలతో కలిసి పనుల్లో నిమగ్నమయ్యారు.రైతులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో వ్యవసాయం పండగలా మారిందని అన్నారు. ఈరోజు రైతులతో కలిసి వ్యవసాయ పనుల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని రైతుల కష్టాన్ని మనం రైతుగా మారినప్పుడే పూర్తిగా అర్థమవుతుందని అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అన్నపూర్ణగా పిలుస్తారు ఆ పేరు రావడానికి రైతన్నల పాత్ర ఎంతో కీలకం అన్నారు మన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి రైతు రుణమాఫీ, రైతు భరోసా సన్న బడ్లకు 500 బోనస్ ఇలా అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ రైతు ప్రభుత్వంగా రైతుల పక్షాన పని చేస్తుందని అన్నారు గత ప్రభుత్వం రైతులను పట్టించుకోకుండా కేవలం వందల ఎకరాల ఉన్న భూస్వాములను ప్రభుత్వ ధనంతో పోషించింది అని అన్నారు. కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిన్నర లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అందరూ ఏకాభిప్రాయంతో రాష్ట్రంలో రేషన్ కార్డులు సన్నబియ్యం ఇందిరమ్మ ఇల్లు బీసీ రిజర్వేషన్ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇలా అనేక సంక్షేమ పథకాలను పేదలకు అందించింది అన్నారు ప్రజా పాలన అందిస్తున్న మన ప్రజా ప్రభుత్వానికి మీ అందరి ఆశీర్వాదాలు ఉండాలని అన్నారు మనం చేసిన సంక్షేమాలను ప్రజలకు వివరిస్తూ ప్రతిపక్షాలు చేస్తున్న అబద్ధపు ప్రచారాలను తిప్పికొట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో రైతులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

# తొలకరి వాన జల్లులకు పులకరించిన పుడమి తల్లి

- పత్తిచేళ్ళకు మందు పెట్టడంలో రైతన్నలు బిజీ



**పి.ఏ.పల్లి,జూలై 22(జనంసాక్షి):** పి.ఏ.పల్లి మండల వ్యాప్తంగా సోమవారం నాడు కురిసిన భారీ వర్షానికి రైతుల కళ్ళలో ఆనందం చిగురించింది.నెల రోజుల నుండి వరుణ దేవుడు మోకం చాటేయడంతో పత్తి చేనులు వాడు పట్టాయి.సోమవారం నాడు కురిసి న భారీ వర్షానికి రైతులు పత్తి చేళ్ళకు మందు పెట్టే పనిలో నిమగ్నమైపోయారు. అదే విధంగా వానాకాలం సీజన్ కావడంతో వరి నారు పోసిన రైతులు భారీ వర్షం పడడంతో తమ పొలాలను త్వరగా నాటు వేయడానికి ట్రాక్టర్లతో దమ్ము చేసుకుం టున్నారు.భారీ వర్షం పడడంతో రైతన్నలకు నాటు వేసే కూలీలు చేదోడు వాదోడుగా ఉంటున్నారు.

# విధులలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**టేకులపల్లి, జూలై 22(జనంసాక్షి):** సీజనల్ వ్యాధుల పట్ల ప్రభుత్వ వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, వైద్య బృందం విధిగా విధులు నిర్వహించాలని, వైద్యశాల ప్రాంగణం ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, విధులలో వైద్య సిబ్బంది అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ హెచ్చరించారు.మంగళవారం ఆకస్మికంగా సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బయటి రోగుల వివరాలు,వారికి అందుతున్న సేవలు, సీజనల్ వ్యాధులను ఎదుర్కోవ డానికి కావలసిన మందుల నిల్వల వివరాలను, ఆస్పత్రిలో కాన్పుల సంఖ్యను తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సీజన్లో వచ్చే వ్యాధులను ఎదుర్కోవడానికి వ్యాధులు రాకుండా ఆ వ్యాధులపై క్షేత్రస్థాయిలో ప్రజలకు వైద్య సిబ్బంది ద్వారా అవగాహన కల్పించాలని ఆదేశించారు. వర్షాకాలం కాబట్టి కాన్పు తేదీ దగ్గర ఉన్న గర్భిణీ లందర్ని సకాలంలో సురక్షితంగా కాన్పు జరగడానికి లోతట్టు ప్రాంతాల నుండి మైదాన ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు జరుగు తున్న సికెల్ సెల్ అనిమియా పరీక్షల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆస్పత్రి ఆవరణలోఆరోగ్య ఉప కేంద్రాలలో ఇతర పిచ్చి చెట్లను తొలగించి మునగ, నేరేడు చెట్లను నాటించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.

# మైనర్ బాలికపై అత్యాచారం నిందితుడి అరెస్ట్



**రాజేంద్రనగర్, జూలై22 (జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ ఆర్.జి.ఐ పోలీస్ స్టేషన్ పరిధిలో పదేళ్ల మైనర్ బాలికపై అత్యాచారం కలకలం రేపింది. ఆర్.జి.ఐ ఇన్స్పెక్టర్ బాలరాజు తెలిపిన ప్రకారం గుజరాత్ రాష్ట్రానికి చెందిన సంజయ్ అలియాస్ ఇర్ఫాన్ హుస్సేన్ బతుకుదెరువు కోసం శంషాబాద్‌కు వలస వచ్చాడు. మంగళవారం తెల్లవారుజామున బెంగళూరు జాతీయ రహదారి బ్రిడ్జి కింద మద్యం మత్తులో బాలికపై లైంగిక దాడికి ఒడిగట్టాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఇన్స్పెక్టర్ బాలరాజు ఘటన స్థలానికి చేరుకొని నిందుతుని అరెస్టు చేశారు. బాధితురాలు కుటుంబ సభ్యులతో కలిసి యాచిస్తు గడుపుతుంది. బాలికను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించగా అత్యాచారం జరిగినట్లు వైద్యులు నిర్ధారించారు. నిందితునిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

## మొండి గౌరెల్లిలో

# బెల్టు షాపు పై పోలీసుల దాడి

- 8 బీర్లు, 15 మందు బాటిల్ స్వాధీనం



**యాచారం, జులై 22 (జనంసాక్షి):** యాచారం మండల పరిధిలో మొండి గౌరెల్లిలో బెల్ట్ షాపులు అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. సోమవారం రాత్రి సమయంలో బడే కుమార్ కిరాణా షాపులో యాచారం పోలీసులు సోదా చేయగా 8 బీర్లు, 15 మందు బాటిల్ స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఈ గ్రామంలో యువకులు మందుకు బానిస కావద్దని యువకులకు పోలీసులు అవగాహన కల్పించారు. కిరాణా షాపుల్లో ప్రజలకు ఉపయోగపడే సరుకులు అమ్మాలని తెలిపారు. కానీ చట్టానికి విరుద్ధంగా కిరాణా షాపు ముసుగులో బెల్ట్ షాపులు నడిపే వారిపై చట్టప రంగా చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. యువకులు చదువుకున్న వయ సులో మద్యం మత్తులో ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని సూచించారు.

# విపణి

# ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు

## • లాభాల్లో ప్రారంభమై...



ముంబయి: క్యూ1 ఫలితాల జోష్‌తో ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. చివరికి ఫ్లాట్‌గా ముగిశాయి. ఎటెర్నల్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లలో కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది. అయితే, అమెరికాతో ట్రేడ్ డీల్‌పై ఇంకా స్పష్టత రాకపోవడం, ట్రంప్ నిర్దేశించిన గడువు ఆగస్టు 1 దగ్గర పడుతుండడంతో మదుపర్లు అప్రమత్తత పాటించారు. దీంతో సూచీలు స్వల్ప నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 82,527.43 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,200.34) లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 82,110.63–82,538.17 మధ్య కదలాడిన సూచీ.. చివరికి 13.53 పాయింట్ల నష్టంతో 82,186.81 వద్ద ముగిసింది. నిఫ్టీ 29.80 పాయింట్ల నష్టంతో 25,060 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.36గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఎటెర్నల్, టైటాన్, బీఈఎల్, మారుతీ సుజుకీ, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టాటా మోటార్స్, అదానీ పోర్ట్స్, ఎస్‌బీఐ, రిలయన్స్, ఎల్అండ్‌టీ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 68.49 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3,396 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

# పేటీఎం పంట పండింది!

జనంసాక్షి డిజిటల్ చెల్లింపుల కంపెనీ పేటీఎం మాతృసంస్థ వన్ 97 కమ్యూనికేషన్స్ 2026 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో రూ.122.5 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. కొన్ని త్రైమాసికాల నుంచి నష్టాలను పోస్ట్ చేస్తోన్న సంస్థ చాలా రోజుల తర్వాత లాభాలను రిపోర్ట్ చేసింది. కంపెనీ ఎంప్లాయ్ స్టాక్ ఆపరేషన్ ప్లాన్(ఇఎస్ఓపీ)లో గణనీయమైన సర్దుబాట్ల వల్ల ఇది సాధ్యమైందని కంపెనీ తెలిపింది. కంపెనీ వార్షికంగా 28% ఆదాయ పెరుగుదలను నమోదు చేసింది. ఈ త్రైమాసికంలో రూ.1,917 కోట్లు సమకూరినట్లు చెప్పింది. ఇది దాని చెల్లింపులు, ఆర్థిక సేవల విభాగాల్లో స్థిరమైన వృద్ధిని ప్రతిబింబిస్తుంది. 2021లో పబ్లిక్ లిస్టింగ్ తర్వాత వన్ 97 కమ్యూనికేషన్స్‌కు ఇది మెరుగైన క్వార్టర్లలో ఒకటి. కొన్నేళ్లుగా వస్తున్న నష్టాల తర్వాత వ్యయ నియంత్రణ, ప్రధాన సర్వీసుల్లో పెరుగుతున్న మానిటైజేషన్‌తో కంపెనీ స్థిరపడుతున్నట్లు చెప్పింది. తక్కువ నిర్వహణ ఖర్చులు, మర్చంట్ సబ్‌స్క్రిప్షన్‌లు, డివైజ్ ఇన్‌స్టలేషన్ నిరంతర విస్తరణ లాభాలకు ఎంతో తోడ్పడిందని కంపెనీ తెలిపింది. పేటీఎం చెల్లింపుల మౌలిక సదుపాయాలు, ఆర్థిక సేవల పంపిణీ నుంచి బలమైన సహకారం లభించినట్లు చెప్పింది. ఎగ్జిక్యూటివ్ పరిహారం, ఈఎస్ఓపీ గవర్నెన్స్‌కు సంబంధించి సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) లేవనెత్తిన ఆందోళనలను పరిష్కరించడానికి వన్ 97 కమ్యూనికేషన్స్ ఇప్పటికే చర్యలు చేపట్టింది. కంపెనీ ఎండీ, సీఈఓ విజయ్ శేఖర్ శర్మకు ఇచ్చిన 21 మిలియన్ స్టాక్ ఆప్షన్లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది.


# ఎనిమిదో పే కమిషన్ ఏర్పాటుకు చర్చలు ప్రారంభం




జనంసాక్షి:కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల జీతభత్యాలు, పింఛన్లను సవరించే 8వ వేతన సంఘం (సీపీసీ) ఏర్పాటుకు ప్రభుత్వం ముందస్తు చర్చలు ప్రారంభించింది. 2026 జనవరి 1 నుంచి ఈ కమిషన్ అమల్లోకి రానుంది. పీటీఐ నివేదిక ప్రకారం ఆర్థిక మంత్రిత్వ శాఖ కేంద్రస్థాయిలోని కీలక శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలతో ఈమేరకు సంప్రదింపులు మొదలు పెట్టింది. వీటిలో రక్షణ మంత్రిత్వ శాఖ, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, సిబ్బంది, శిక్షణ శాఖ, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయి. ఈ సంప్రదింపుల్లో భాగంగా కేంద్రశాఖలతోపాటు రాష్ట్రాలతో సహా ప్రధాన భాగస్వాముల నుంచి అభిప్రాయాలను కోరినట్లు ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లోక్‌సభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో ధ్రువీకరించారు. కమిషన్‌ను అధికారికంగా నోటిఫై చేసిన తర్వాత ఛైర్‌పర్సన్, సభ్యులను నియమిస్తామని ఆయన పార్లమెంటుకు తెలిపారు. ఎనిమిదో వేతన సంఘం దేశవ్యాప్తంగా దాదాపు 50 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 65 లక్షల మంది పెన్షనర్లపై ప్రభావం చూపనుంది. ముఖ్యంగా క్లర్కులు, ప్యూన్లు, మల్టీ టాస్కింగ్ స్టాఫ్ (ఎంటీఎస్) వంటి లెవల్ 1 హోదాల్లో ఉన్న వారు ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తున్నారు. ప్రభుత్వం సాధారణంగా ప్రతి 10 సంవత్సరాలకు ఒక వేతన సంఘాన్ని నియమిస్తుంది. ప్రస్తుత 7వ సీపీసీ 31 డిసెంబర్ 2025తో ముగియనుంది. 2024 జనవరిలో 8వ సీపీసీని ప్రకటించినప్పటికీ, టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ (టీఓఆర్)ను ఇంకా నోటిఫై చేయలేదు. అది పూర్తయి సభ్యులను నియమించే వరకు జీతాలు, అలవెన్సులు, పింఛన్లపై అధికారిక సమీక్ష మొదలుకాదని గమనించాలి. కొత్త కమిషన్ కింద వేతన సవరణలో ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ కీలకమైన అంశంగా మారుతుంది. ఇది 8వ సీపీసీ కింద ప్రస్తుత మూల వేతనాన్ని రెట్టింపు చేస్తుంది. 7వ సీపీసీ 2.57 యూనిఫామ్ ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్(కొత్త బేసిక్‌పేలో ఇప్పటివరకు ఉన్న బేసిక్‌పేను 2.57తో హెచ్చు వేస్తారు)ను అవలంబించింది.

# ప్రభుత్వ సర్వీసులకు ఓపెన్‌ఏఐతో భాగస్వామ్యం

జనంసాక్షి:ప్రభుత్వ సేవల్లో ఉత్పాదకతను పెంచేందుకు కృత్రిమ మేధ (ఏఐ)ను ఉపయోగించేలా చాట్‌జీపీటీ మాతృ సంస్థ ఓపెన్ ఏఐతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు యూకే ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఒప్పందం ప్రకారం ఓపెన్‌ఏఐ ప్రభుత్వ డేటాను యాక్సెస్ చేసే అవకాశం ఏర్పడుతుంది. విద్య, రక్షణ, భద్రత, న్యాయ వ్యవస్థలో ఉపయోగించే ప్రభుత్వ సాఫ్ట్‌వేర్‌ల్లో ఏఐ ఆధారిత కీలక మార్పులు చోటుచేసుకోబోతున్నట్లు ఇరు వర్గాలు తెలిపాయి. యూకేలో మార్పు తీసుకురావడానికి, ఆర్థిక వృద్ధిని మెరుగుపరిచేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కీలకం కానుందని ప్రభుత్వ టెక్నాలజీ సెక్రటరీ పీటర్ కైల్ అన్నారు. ప్రభుత్వం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను స్వీకరించడం ద్వారా గతంలో స్థానిక సంగీతకారుల నుంచి తీవ్ర విమర్శలు వచ్చాయి. ఏఐ టూల్స్ తమ సంగీతాన్ని లైసెన్స్ లేకుండా ఉపయోగించడాన్ని వారు వ్యతిరేకించారు. ప్రస్తుతం ప్రాథమికంగా 100 మందికి పైగా ఉపాధి కల్పిస్తున్న లండన్ కార్యాలయంలో ఓపెన్ ఏఐ సర్వీసులను విస్తరించనుంది. క్రమంగా ఏఐ సేవలు ఇతర విభాగాలకు వ్యాపిస్తాయని ఇరువర్గాలు తెలిపాయి. ఓపెన్‌ఏఐ చీఫ్ ఎగ్జిక్యూటివ్ శామ్ ఆల్ట్‌మన్ మాట్లాడుతూ.. దీని ద్వారా అందరికీ మేలు జరుగుతుందన్నారు.




# టెక్ కంపెనీల్లో భారీగా కొలువుల కోతలు



టెక్నాలజీ అభివృద్ధి అనేది రెండు వైపులా పదనున్న కత్తిగా వ్యవహరిస్తోందనే వాదనలున్నాయి. ఆర్థికాభివృద్ధి, టెక్ వ్యవస్థలను ముందుకు నడిపేందుకు కొత్త ఆవిష్కరణలు ఎంతో ఉపయోగపడుతుంటే..దీనివల్ల లక్షల మంది ఉద్యోగాలు కోల్పోవడం ఆందోళన కలిగిస్తోంది. 2025 ప్రథమార్థం ముగిసిన నేపథ్యంలో అమెజాన్, మైక్రోసాఫ్ట్, గూగుల్, ఇతర టెక్ దిగ్గజాల్లోని వేలాది మంది ఉద్యోగులు తమ కొలువులు కోల్పోయినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఇందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం పెరగడమే ప్రధాన కారణమని నిపుణులు భావిస్తున్నారు. 2025 జనవరి–జులై మధ్య ప్రపంచవ్యాప్తంగా ప్రధాన టెక్ కంపెనీలు సుమారు 91,000 ఉద్యోగాలను తొలగించగా, అమెజాన్, మైక్రోసాఫ్ట్, గూగుల్ గణనీయంగా తమ సిబ్బందిని తగ్గించాయి. స్టార్టప్‌లు, యునికార్న్‌లతోపాటు ఆధునిక కంప్యూటింగ్‌కు మార్గదర్శకత్వం వహిస్తున్న, కృత్రిమ మేధ రేసులో ముందున్న సంస్థల నుంచి ఈ ఉద్యోగ కోతలు ఎక్కువయ్యాయి. లాజిస్టిక్స్, ఏడబ్ల్యూఎస్ సపోర్ట్, ఇంటర్నల్ ఆపరేషన్స్ విభాగాల్లో ఇప్పటివరకు అమెజాన్ సుమారు 23,000 ఉద్యోగాలను తగ్గించింది. సేల్స్, కస్టమర్ సపోర్ట్, నాన్ ఏఐ ఆర్ అండ్ డీ విభాగాల్లో 17,500 ఉద్యోగాలను మైక్రోసాఫ్ట్ తొలగించింది. సీఈఓ సత్య నాదెళ్ల ఈ చర్యను 'తదుపరి తరం ఉత్పాదకత దిశగా శ్రామిక శక్తిని పునర్వ్యవస్థీకరించడం'గా అభివర్ణించారు. అడ్వర్టైజింగ్, హెచ్ఆర్, లెగసీ ప్రొడక్ట్ ఇంజినీరింగ్ విభాగాల్లో మొత్తం టీమ్‌లతో సహా ప్రపంచవ్యాప్తంగా 21,000 ఉద్యోగాలను గూగుల్ తొలగించింది. 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫస్ట్' విధానంతో కంపెనీ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో భాగంగా ఈ తొలగింపులు జరిగాయని సుందర్ పిచాయ్ తెలిపారు. ఈ కోతల వల్ల కంపెనీలకు భారీగా వ్యయం మిగులుతుంది. రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ కోసం దీన్ని వెచ్చిస్తున్నాయి. ఈ మూడు సంస్థలు కలిసి 2026 నాటికి ఏఐ ఆర్ అండ్ డీ, మౌలిక సదుపాయాలకు 150 బిలియన్ డాలర్లకు పైగా ఖర్చు చేయబోతున్నట్లు కొన్ని నివేదికలు చెబుతున్నాయి. హెడ్ కౌంట్ పడిపోవడంతో కంపెనీల ఆపరేటింగ్ మార్జిన్లు పెరిగాయి. అమెజాన్, మైక్రోసాఫ్ట్, ఆల్ఫాబెట్ సంస్థల షేర్ల ధరలు ఇటీవల 18–27 శాతం మధ్య పెరిగాయి. ఏఐ పెరుగుతున్నా కొన్ని ఉద్యోగాలకు మాత్రం డిమాండ్ అధికమవుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. ప్రాంప్ట్ ఇంజినీర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎథిక్స్, మోడల్ ట్రైనర్లకు ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉంది. సరైన నైపుణ్యాలున్న వారికి కంపెనీలు ఎంతైన వెచ్చించేందుకు సిద్ధమవుతున్నట్లు ఇటీవల మెటా ప్యాకేజీల వల్ల తెలుస్తుంది. ఏఐ టెక్ నిపుణులకు సుమారు రూ.830 కోట్ల ప్యాకేజీలను సైతం ప్రకటిస్తోంది.

# ఆయన నన్ను అదోలా చూస్తూ ఉండిపోయాడు



అమెరికాను కుదిపేసిన లైంగిక కుంభకోణం ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో.. అమెరికా విజువల్ ఆర్టిస్ట్ మరియా ఫార్మర్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై సంచలన ఆరోపణలకు దిగారు. ఈ వ్యవహారంలో ట్రంప్ పాత్రపైనా ఎఫ్‌బీఐ దర్యాప్తు జరగాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారామె. 1996లో మరియా ఫార్మర్ ఫిర్యాదుతోనే జెఫ్రీ ఎప్‌స్టీన్ సెక్స్ ట్రాఫికింగ్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. దీంతో ప్రముఖ ఫైనాన్షియర్ ఎప్‌స్టీన్‌తో పాటు అతని సన్నిహితురాలైన గిస్లేన్ మాక్స్‌వెల్‌పై కేసులు నమోదు అయ్యాయి. అటుపై ఈ వ్యవహారంలో పలువురు ప్రముఖులు ఉన్నారన్న ఆరోపణల నడుమ.. అగ్రరాజ్యంలో ఈ కేసు సంచలనాత్మకంగా మారింది. తాజాగా.. న్యూయార్క్ టైమ్స్‌కి మరియా ఫార్మర్ ఇంటర్వ్యూ ఇచ్చారు. ట్రంప్‌నూ ఎఫ్‌బీఐ విచారించాలని కోరారామె. అది 1995లో ఓ అర్ధరాత్రి. నేను మాన్‌హట్టన్‌లోని ఎప్‌స్టీన్ ఆఫీస్‌లో ఉన్నా. కాస్త కురచైన దుస్తులే నేను వేసుకుని ఉన్నా. ఇంతలో సూట్‌లో ఓ వ్యక్తి వచ్చారు. నా కాళ్ల వంకే చూస్తూ ఉండిపోయారు. ఇంతలో ఎప్‌స్టీన్ లోపలికి నడుచుకుంటూ వచ్చారు. "లేదు.. లేదు.. ఆమె నీకోసం రాలేదు" అంటూ ఆయన్ని అక్కడి నుంచి తీసుకెళ్లారు. ఆ సమయంలో "ఆ పిల్లకి 16 ఏళ్లు ఉంటుందా?" అని ఆయన ఎప్‌స్టీన్‌ను అడగడం నేను విన్నాను అని ఫార్మర్ చెప్పుకొచ్చారు. ఆ వ్యక్తి ఎవరో కాదని.. డొనాల్డ్ ట్రంప్ అని ఆమె బాంబ్ పేల్చారు. అయితే ఎప్‌స్టీన్‌తో ఉండగా ట్రంప్ మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించినట్లు ఏనాడూ తాను చూడలేదని, కానీ, ఆరోజు జరిగింది మాత్రం తాను జీవితాంతం గుర్తు పెట్టుకున్నానని అన్నారామె. "ఎన్నో ఏళ్లు గడుస్తున్నా ఇది నాకు ఆశ్చర్యం కలిగిస్తోంది. ఇదే విషయాన్ని నేను 1996, 2006లో ఎఫ్‌బీఐ ముందు చెప్పాను. కానీ, ఇప్పటిదాకా ఆయన్ని దర్యాప్తు సంస్థ విచారించలేదు. ఎందుకు?" అని ప్రశ్నించారామె. అయితే..ఎప్‌స్టీన్ వ్యవహారంలో(ఫైల్స్‌లోనూ) ఇప్పటిదాకా ట్రంప్ పాత్ర ఉన్నట్లుగానీ, కనీసం అనుమానితుడిగానైనా ఆయన పేరు ఉన్నట్లుగానీ ఏ దర్యాప్తు సంస్థ చెప్పలేదు. ఇక మరియా ఫార్మర్ తాజా ఆరోపణలను వైట్‌హౌజ్ వర్గాలు కొట్టిపారేశాయి. "ఎప్‌స్టీన్ ఆఫీస్‌కు అధ్యక్షుడు ట్రంప్ ఏనాడూ వెళ్లింది లేదు. పైగా అతని(ఎప్‌స్టీన్)పై ఆరోపణలు రాగానే తన క్లబ్ నుంచి ట్రంప్ బయటకు పంపించేశారు కూడా" అని కమ్యూనికేషన్ డైరెక్టర్ స్టీవెన్ షెవుంగ్ మీడియాకు తెలిపారు. ప్రెస్ సెక్రటరీ కరోలీన్ లీవిట్ న్యూయార్క్ టైమ్స్ కథనాలను తీవ్రంగా తప్పుబట్టారు. జెఫ్రీ ఎప్‌స్టీన్‌కు ట్రంప్ నడుమ మధ్య సంబంధాలు ఉన్నాయని చెప్పేందుకు.. తిరగదోడి మరీ చెత్తను ప్రచురిస్తున్నారంటూ మండిపడ్డారు. ట్రంప్–ఎప్‌స్టీన్ మధ్య సంబంధాల గురించి చర్చ దశాబ్దాలుగా నడుస్తోంది. ఈ ఇద్దరూ కలిసి పలు పార్టీల్లో పాల్గొన్న ఫొటోలు తరచూ వైరల్ అవుతుంటాయి. ఈ విషయంలో ట్రంప్ మద్దతుదారులే తరచూ ఆయన్ని తరచూ విమర్శిస్తుండడం గమనార్హం. అయితే ట్రంప్ మాత్రం ఆ ఆరోపణలను ఖండిస్తూ వస్తున్నారు. లైంగిక ఆరోపణల తర్వాత అతనికి(ఎప్‌స్టీన్) దూరంగా ఉంటున్నట్లు చెబుతున్నారు. 2003లో ఎప్‌స్టీన్‌కు ట్రంప్ బర్త్‌డే విషెస్.. అది కూడా విచిత్రంగా చెప్పారంటూ వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం ఇచ్చింది. ఈ కథనంపై భగ్గుమన్న ట్రంప్.. సదరు వార్తా సంస్థపై 10 బిలియన్ డాలర్ల పరువు నష్టం దావా వేశారు. ఇప్పుడు న్యూయార్క్ టైమ్స్ మరియా ఫార్మర్ ఇంటర్వ్యూను ప్రచురించడంపై ట్రంప్ ఎలా స్పందిస్తారో చూడాలి. అమెరికాలో సంచలనం సృష్టించింది జెఫ్రీ ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణం. ఈ కేసులో ప్రముఖ రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, సెలబ్రిటీలు ఉన్నారని ఆరోపణలూ ఉన్నాయి. ఎప్‌స్టీన్ ఫైల్స్ అనేది ఈ స్కామ్‌కు సంబంధించిన కీలక పత్రాల వ్యవహారం. ఈ ఫైల్స్‌లో ఎప్‌స్టీన్ కాంటాక్ట్ లిస్ట్, ఫ్లైట్ లాగ్‌లు, అతనికి వ్యతిరేకంగా సేకరించిన ఆధారాలు ఉన్నాయని గతంలో దర్యాప్తు సంస్థలు ప్రకటించాయి. ప్రముఖ ఇన్వెస్టర్ అయిన ఎప్‌స్టీన్ లైంగిక వేధింపుల ఆరోపణలతో మీటూ ఉద్యమ సమయంలో అరెస్ట్ అయ్యాడు. ఆపై 2019లో జైల్లో అనుమానాస్పద స్థితిలో మరణించగా.. ఆత్మహత్య చేసుకున్నాడని అధికారులు ప్రకటించారు. ఇదే కేసులో అరెస్టైన ఎప్‌స్టీన్ సన్నిహితురాలు గిస్లేన్ మాక్స్‌వెల్‌పై.. అమ్మాయిలను, బాలికలను సరఫరా చేసిందన్న ఆరోపణలు ఉన్నాయి. చైల్డ్‌సెక్స్ ట్రాఫికింగ్ కేసులో 2021లో ఆమెకు 20 ఏళ్ల జైలు శిక్ష పడింది.

### బిల్లులను పెండింగ్‌పై

# గవర్నర్, రాష్ట్రపతికి కోర్టులు గడువు విధించవచ్చా..?

నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ విచారణను చేపట్టింది. వచ్చే మంగళవారం నాటికి దీనిపై స్పందన తెలియజేయాలని ఆదేశించింది. ఇది ఒక రాష్ట్రానికి సంబంధించిన విషయం మాత్రమే కాదని, మొత్తం దేశానికి సంబంధించిన విషయమని గమనించాలని ఈసందర్భంగా వ్యాఖ్యానించింది. శాసనసభలు ఆమోదించిన బిల్లులపై ఆయా రాష్ట్రాల గవర్నర్లు, రాష్ట్రపతి ఒక కాల వ్యవధిలోగా చర్యలు తీసుకోవాలని గత ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు పేర్కొంది. దీనిపై స్పందించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తనకు రాజ్యాంగంలోని 143(1) అధికరణం ద్వారా సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకొని 14 కీలక ప్రశ్నలను అత్యున్నత న్యాయస్థానం ముందుంచారు. ప్రజా ప్రయోజనంతో ముడిపడివున్న చట్టపరమైన అంశాలపై రాష్ట్రపతి సుప్రీంకోర్టు అభిప్రాయం తెలుసుకునేందుకు ఆ కోర్టు ముందు తన ప్రశ్నను ఉంచవచ్చని, సుప్రీంకోర్టు దానిపై విచారణ జరిపి తన అభిప్రాయాన్ని రాష్ట్రపతికి తెలియజేయవచ్చని 143(1) అధికరణం తెలియజేస్తోంది.



# సంస్థ సారథులు.. పెరుగుతున్న వేతనాలు



జనంసాక్షి:కార్పొరేట్ సంస్థల్లో సాధారణ ఉద్యోగుల జీతాల కంటే ఎగ్జిక్యూటివ్ స్థాయిలో పనిచేసే వారి వేతనాలు అధికంగా ఉంటాయి. దానికితోడు ఏటా వారి వేతన పెరుగుదల శాతం ఎక్కువగానే ఉంటోంది. ఇదే విషయాన్ని తాజాగా ఆక్స్‌ఫామ్ నివేదిక వెల్లడించింది. భారత్‌లో సగటు సీఈవో వేతనం రూ.17.2 కోట్లకు (సుమారు 2 మిలియన్ డాలర్లు) చేరిందని, ప్రపంచవ్యాప్తంగా ఎగ్జిక్యూటివ్ జీతాలు 2019 నుంచి 50 శాతం పెరిగాయని ఆక్స్‌ఫామ్ తెలిపింది. అదే సమయంలో కిందిస్థాయి ఉద్యోగుల వేతనాలు 1 శాతం మాత్రమే పెరిగాయని నివేదికలో పేర్కొంది. భారత ఆటోమొబైల్‌లో రంగంలోనూ ఇదే తంతు కొనసాగుతోంది. హీరో మోటోకార్ప్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పవన్ ముంజాల్ 2025 ఆర్థిక సంవత్సరంలో అత్యధిక వేతనం పొందిన ఆటో సెక్టార్ సీఈఓగా నిలిచారు. 2024 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఆయన మొత్తం వేతనం రూ.109.41 కోట్లుగా ఉంది. అమర రాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గల్లా జయదేవ్ 2025 ఆర్థిక సంవత్సరంలో రూ.67.29 కోట్లు పారితోషికం తీసుకున్నారు. అంతక్రితం ఏడాదితో పోలిస్తే ఇది 6 శాతం అధికం. గల్లా వేతనం ఆ కంపెనీలోని ఉద్యోగుల సగటు వేతనం కంటే 2,232 రెట్లు అధికం. ఇదే సమయంలో సగటు ఉద్యోగి వేతనాలు 2.44 శాతం పెరిగాయి. బజాజ్ ఆటో మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ బజాజ్ 2025 ఆర్థిక సంవత్సరంలో 9 శాతం వృద్ధితో రూ.58.58 కోట్లు పొందారు. దీంతో కంపెనీ లాభాల్లో వృద్ధి కూడా 9 శాతం పెరిగింది. 2025 ఏప్రిల్ నుంచి మరో ఐదేళ్ల కాలానికి ఆయన పదవికాలం పొడిగించాలని బజాజ్ ఆటో షేర్ హోల్డర్లను కోరింది. మహీంద్రా గ్రూప్ సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ అనీష్ షా తొలిసారి టాప్ పెయిడ్ ఆటో సీఈవోల జాబితాలో చోటు దక్కించుకున్నారు. 2025 ఆర్థిక సంవత్సరంలో అతని మొత్తం సంపాదన రూ .47.33 కోట్లకు చేరుకోవడంతో అతని వేతనంలో 95% పెరుగుదల నమోదైంది. షా నాయకత్వంలో మహీంద్రా అండ్ మహీంద్రా భారతదేశ ప్యాసింజర్ వాహన మార్కెట్లో నాలుగో స్థానం నుంచి రెండో స్థానానికి చేరుకుంది. స్కార్పియో, థార్, కొత్తగా లాంచ్ చేసిన ఎక్స్‌యూవీ 3ఎక్స్‌ఓ వంటి మోడళ్ల విజయం సహాయపడింది. ఎగుమతి ఆధారిత టైర్ల తయారీ సంస్థ బాలకృష్ణ ఇండస్ట్రీస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అరవింద్ పొద్దార్‌కు కంపెనీ రూ.47.54 కోట్లు చెల్లించింది. జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఆయన కుమారుడు రాజీవ్ పొద్దార్‌కు రూ.46.42 కోట్లు పారితోషికం చెల్లించారు.

### టెక్ పరధ్యానం వదిలించుకోవాలంటే..?

రోజురోజుకూ టెక్నాలజీ కొత్త పుంతలు తొక్కుతోంది. సరికొత్త ఫీచర్లతో సోషల్ మీడియా యువతను తన వల నుంచి బయటపడనివ్వడం లేదు. మరోపక్క నోటిఫికేషన్ల జడివాన. ఇవన్నీ నెటిజన్లను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఏదైనా ఒక అంశంపై శ్రద్ధపెట్టనివ్వకుండా టైమ్ తినేస్తున్నాయి. మరి దీనినుంచి ఎలా బయటపడాలి..? ఇదే విషయంపై సలహా ఇచ్చారు గూగుల్ మాజీ సీఈఓ ఎరిక్ ష్మిత్ డిజిటల్ ప్రపంచంలో ఏ విషయంపై కూడా ఎక్కువగా శ్రద్ధ పెట్టలేకపోతున్న విషయం వాస్తవమని ఎరిక్ అంగీకరించారు. "20 నుంచి 29 ఏళ్ల మధ్యలో ఉన్న కొందరు యువతతో నేను పనిచేస్తున్నాను. మైండ్‌ను పక్కదారి పట్టించే ఇన్ని అంశాల మధ్య పనిచేయడం ఎలా అని వారు నన్ను ప్రశ్నించారు. దానికి నేను చెప్పే సమాధానం ఒక్కటే. మీ ఫోన్‌ను ఆఫ్ చేయండి" అని సలహా ఇచ్చారు. ప్రకటనలు, వినోదం, సబ్‌స్క్రిప్షన్ ఇవన్నీ మనుషుల దృష్టిని మరల్చేలా రూపొందించినవేనని వెల్లడించారు.


# పసిడి ప్రియుల నడ్డి విరిగినట్టే!


## పెరిగిన తులం ధర

ఇటీవల కాలంలో స్థిర ఆదాయం సమకూర్చే కమోడిటీ మార్కెట్లపైపు పెట్టుబడిదారులు మొగ్గు చూపుతున్నారు. అందులో భాగంగా బంగారం ధరల్లో మార్పులు వస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. గత కొన్ని రోజులుగా భారీగా పెరిగిన బంగారం ధరలు ఊగిసలాడుతున్నాయి. సోమవారంతో పోలిస్తే మంగళవారం పసిడి ధరలు భారీగా పెరిగాయి.



# టెస్లా డైనర్ రెస్టారెంట్లు.. అదిరిపోయే ప్రత్యేకతలు





జనంసాక్షి: టెస్లా లాస్ ఏంజిల్స్‌లో టెక్నాలజీని మిళితం చేస్తూ వినియోగదారులకు సరికొత్త డైనర్, డ్రైవ్–ఇన్ అనుభవాన్ని అందించాలని కొత్త అవుట్‌లెట్‌ను ఆవిష్కరించింది. శాంటా మోనికా బౌలేవార్డ్‌లో టెస్లా టెక్ ఔత్సాహికులతోపాటు సాధారణ ప్రజలకు సాంకేతికత సాయంతో ఫుడ్ సర్వీసులు ప్రారంభించింది. క్లాసిక్ కంఫర్ట్ ఫుడ్‌ను ఈ అవుట్‌లెట్‌లో అందుబాటులో ఉంచుతున్నట్లు టెస్లా తెలిపింది. టెక్ కంటెంట్ సృష్టికర్త జాక్లిన్ డల్లాస్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ డైనర్ కేవలం ఒక హోటల్‌గా మాత్రమే కాకుండా 45 అడుగుల స్క్రీన్ అమర్చిన డ్రైవ్ ఇన్ థియేటర్ అనుభవాన్ని ఇస్తుందని చెప్పారు. ఇందులో బర్గర్లు, హాట్ డాగ్స్, చికెన్ వింగ్స్ హ్యాండ్ స్పిన్డ్ మిల్క్ షేక్స్ లభిస్తాయన్నారు. అయితే కస్టమర్లు చేసే ఆర్డర్లు అన్నీ టెస్లా సైబర్ ట్రక్ థీమ్ బాక్స్?ల్లో అందిస్తారని తెలిపారు. ఈ టెస్లా డైనర్‌లో భోజనం చేయాలనుకునే కస్టమర్లు కార్లలోని టెస్లా స్క్రీన్ల నుంచి ఆర్డర్ పెట్టుకోవచ్చు. లేదా ఆడియో సింక్ చేయడం ద్వారా అయినా ఆర్డర్ బుక్ చేయవచ్చు. ఇందులో సర్వీసు చేసేందుకు టెస్లా ఆప్టిమస్ రోబోట్‌లను వినియోగిస్తున్నట్లు డల్లాస్ చెప్పారు. దాంతోపాటు టెస్లా కార్లు ఛార్జింగ్ పెట్టుకునేందుకు వీలుగా ఛార్జింగ్ స్టేషన్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం 2023 చివరిలో ప్రారంభమైంది.



## అడుగంటి పోతున్న భూగర్భ జలాలు

### వర్షాలు లేక తల్లడిల్లి పోతున్న రైతులు

**కథలాపూర్, (జనం సాక్షి) :** కథలాపూర్ మండలంలోని పలు గ్రామాలనుండి వరద కాలువ ఉండడంతో ఈ సంవత్సరం వర్షాలు లేక వరద కాలువ నీటిమట్టం అడుగంటిపోయి రైతులకు వరి నారు వేసుకునే అవకాశం లేకపోయింది ఈ సంవత్సరము కాలంలో నెల ముందుగా వర్షాలు కొద్దిరోజులు పడగానే రైతుల్లో సంబరం అనిపించింది కానీ జూన్ లో పడే వర్షాలు జూలైలో కూడా లేకపోవడంతో రైతులు చాల ఆందోళనతో ఉన్నారు. అధికారులు చొరవ తీసుకొని వర్ధకాలువలో నీళ్లు వచ్చేలా చూసి ప్రజా ప్రభుత్వం అధికారులు రైతులను ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.





ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇసుక, సిమెంట్, ఇటుకల ధరలు ఆకాశాన్నంటడంతో పాటు కూలీల కొరత వేధిస్తోంది. ప్రభుత్వం రూ.5 లక్షలు మంజూరు చేసినప్పటికీ, నిర్మాణ ఖర్చు రెట్టింపు కావడంతో లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని గ్రామాల్లో 20 నుంచి 100 ఇళ్లు మంజూరయ్యాయి, కానీ కూలీల కొరతతో ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, బీహార్ నుంచి మేస్త్రీలు, కూలీలు వస్తున్నారు. ఇసుక ట్రాక్టర్ ట్రిప్పు రూ.2,000 నుంచి రూ.10,000 వరకు పలుకుతోంది. బేస్‌మెంట్ పూర్తయితే రూ.1 లక్ష, గోడలు, స్లాబ్ పూర్తయిన తర్వాత విడతల వారీగా చెల్లింపులు జరుగుతున్నాయి. అయితే, ప్రొసీడింగ్ పత్రాల ప్రకారం నిర్మాణం లేకుంటే బిల్లులు చెల్లించడం లేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధరల నియంత్రణకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

- ఇందిరమ్మ ఇళ్ల పథకంలో లబ్ధిదారుల ఆవేదన
- ధరల పెరుగుదల, కూలీల కొరతతో నిర్మాణంలో అడ్డంకులు
- ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి వెనుకాడుతున్న పేదలు
- చేతిలో చిల్లిగవ్వ లేదంటూ వాపోతున్న వైనం

# అంతా పిరమే...
# నిర్మాణం సాగేదెట్లా!



**ముస్తాబాద్, జూలై 22 (జనం సాక్షి):**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కూలీ ఖర్చులతో పాటు ఇసుక, సిమెంట్, ఇటుకల ధరలు బాగా పెరగడంతో ప్రభుత్వం నిర్దేశించిన రూ.5 లక్షల బడ్జెట్‌లో ఇంటి నిర్మాణం పూర్తి చేయడం కష్టమని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మొత్తం కంటే రెట్టింపు ఖర్చు అవుతుందని వారు చెబుతున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయి. ఒక్కో గ్రామానికి 20 నుంచి 40 ఇళ్లు మంజూరు కాగా, మేజర్ గ్రామ పంచాయతీలలో 100కు పైగా ఇళ్లు మంజూరయ్యాయి. అయితే, కూలీల కొరత, ఇసుక సరఫరా సమస్యలు, పెరిగిన నిర్మాణ సామగ్రి ధరలు లబ్ధిదా రులను కలవరపరుస్తున్నాయి. స్థానిక కూలీలు లేకపోవడంతో ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, బీహార్ నుంచి మేస్త్రీలు, కూలీలు వచ్చి పని చేస్తున్నారు. ఒక్కో మేస్త్రీ 10 నుంచి 15 ఇళ్ల నిర్మాణ బాధ్యత తీసుకుంటున్నారు, కానీ కూలీల కొరతతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.
లబ్ధిదారులు సొంత డబ్బులతో బేస్‌మెంట్ నిర్మాణం పూర్తి చేస్తే, ప్రభుత్వం తొలి విడతగా రూ.1 లక్ష జమ చేస్తోంది. గోడల నిర్మాణం తర్వాత మరో రూ.1 లక్ష, స్లాబ్ పూర్తయిన తర్వాత రూ.2 లక్షలు, ఇల్లు పూర్తయిన తర్వాత మిగిలిన మొత్తం చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే, ప్రొసీడింగ్ పత్రాల ప్రకారం నిర్మాణం జరగకపోతే బిల్లులు చెల్లించడం లేదని, సరిచేసి యాప్‌లో అప్‌లోడ్ చేస్తేనే చెల్లింపులు జరుగుతాయని అధికారులు సూచిస్తున్నారు. ఇసుక వ్యాపారులకు ఈ పథకం ద్వారా మంచి లాభాలు వస్తున్నాయి. ఒక ట్రాక్టర్ ఇసుక ధర దూరాన్ని బట్టి రూ.2,000 నుంచి రూ.6,000 వరకు ఉండగా, కాళేశ్వరం ఇసుక రూ.8,000 నుంచి రూ.10,000 వరకు పలుకుతోంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామాల్లో ట్రాక్టర్లు ఇసుక సరఫరా చేస్తున్నాయి. ఇసుక లేకుండా నిర్మాణం మొదలు కావడం లేదు, దీంతో వ్యాపారం జోరుగా సాగుతోంది.మండల కేంద్రంలో ఛత్తీస్‌గఢ్, బీహార్ నుంచి వచ్చిన మేస్త్రీలు, కూలీలతో ఉదయం జాతరలా కనిపిస్తోంది. ఒక్కో మేస్త్రీ 10 నుంచి 20 ఇళ్ల నిర్మాణం చేపడుతున్నాడు, కానీ రోజుకు ఇద్దరు కూలీలు అవసరమవుతున్నారు. కూలీల కొరతతో మేస్త్రీలు ఇబ్బంది పడుతున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.7 నుంచి రూ.8 లక్షల వరకు ఖర్చవుతుందని, దీంతో కొందరు లబ్ధిదారులు నిర్మాణం చేపట్టేందుకు వెనుకాడుతున్నారు.
అధికారులు మేస్త్రీలు, వ్యాపారులతో సమావేశాలు నిర్వహించి ధరలు తగ్గించాలని కోరారు. 12 ఎంఎం స్టీల్ రాడ్లు కిలో రూ.54, సిమెంట్ బస్తా రూ.250-300, ఇసుక ట్రిప్పు రూ.3,000, మేస్త్రీలు చదరపు అడుగుకు రూ.350 లోపు, ఇటుకలు వెయ్యికి రూ.8,000 ధర నిర్ణయించారు. ఈ ధరలు అమలవుతున్నాయా లేదా అని అధికారులు తనిఖీ చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

## ఇందిరమ్మ ఇళ్లలో ఇసుక సమస్యలు, భూ సమస్యలపై సమీక్ష





- మంత్రుల ఆదేశంతో కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్స్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జులై 22 (జనం సాక్షి):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించా రు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్ష నిర్వహించగా, గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లలో పరిశుభ్రత, శుద్ధ తాగునీరు, స్వచ్ఛమైన ఆహారం అందించేందుకు ఏర్పాట్లు చేయాలని, పరిసరాల్లో పిచ్చి మొక్కలు, గడ్డి పెరగకుండా పాముకాటు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆరోగ్య శిబిరాలు, పరిశుభ్రత చర్యలు, శుద్ధ తాగునీటి సరఫ రాకు జిల్లా, మండల స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలని, శానిటేషన్, వంటగది సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్, జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు చేయాలని, ఒక అధికారిని నామినేట్ చేయాలని ఆదేశించారు. రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో శిక్షణ తరగతులు నిర్వహించి పరిశుభ్రత, ఆహారం, నీటి సరఫరా గురించి అవగాహన కల్పించాలని తెలిపారు.
మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, హాస్టళ్లలో ఆహార నాణ్యత, కోడిగుడ్ల కొనుగోలు, స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రల వినియోగం, ఆరోగ్య పరీక్షలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటుపై తనిఖీలు చేయాలని సూచించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూ సమస్యలపై సమీక్షించి, 8 లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, కోర్టు కేసులు మినహా మిగిలినవి త్వరగా పరిష్కరించాలని, అసైన్మెంట్ భూములను వ్యవసాయ అవసరాలకు మాత్రమే పంపిణీ చేయాలని, నెలాఖరులోపు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. భూ సమస్యల విషయంలో అధికారులు రైతులను ఇబ్బంది పెడితే సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంపై సమీక్షలో, ఇసుక సేకరణలో సమస్యలు ఉన్నాయ ని, సమీప జిల్లా కలెక్టర్లతో సమన్వయంతో ఇసుక సరఫరా చేయాలని, బ్యాంక్ లావాదేవీల సమస్యలను త్వరగా పరిష్కరించాలని మంత్రులు ఆదేశిం చారు. పట్టణ ప్రాంతాల్లో 57,000 ఇళ్లు, గ్రామీణ ప్రాంతాల్లో 40,000, పట్టణాల్లో 60,000 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని సూచిం చారు. అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ వనమహోత్సవంపై సమీక్షించి, మొక్కలు నాటడం సామాజిక బాధ్యత అని, విద్యా సంస్థలు, ఇతర శాఖలు పాల్గొనాలని, గౌడ సంఘాలతో ఈత చెట్ల నాటడంపై దృష్టి పెట్టాలని, గతేడాది 85% ప్రగతి సాధించినా ఈ ఏడాది 100% పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్ ఐటీఐ, ఏటీసీ సంస్థల అప్‌గ్రే డేషన్, ప్రవేశాల పెంపుపై చర్యలు తీసుకోవాలని, దివ్యాంగులకు రూ.50 కోట్ల విలువైన పరికరాల సరఫరాకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంఘ్వాన్ అధికారులతో సమీక్ష నిర్వహించి, హాస్టళ్లు, గురుకులాల్లో ఆహార నాణ్యత, పరిశుభ్రత, పాముకాటు నివారణకు చర్యలు తీసుకోవాలని, వనమహోత్సవ నివేదికలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, ఇందిరమ్మ ఇళ్లు, భూ సమస్యల పరిష్కారంపై లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ విక్టర్, చందర్, డీఎఫ్ఓ నిఖిత, ఆర్డీఓలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆర్మూర్ నియోజకవర్గంపై వరాల జల్లు కురిపించాలి





### ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

**ఆర్మూర్, జూలై 22 (జనంసాక్షి) :**
ఆర్మూర్ నియోజకవర్గానికి సీఎం రేవంత్ రెడ్డి జిల్లా పర్యటన అభివృద్ధి పనులకు వరాల జల్లు కురిపించాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు.ఆర్మూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ చీకటి మొర్రం వ్యాపారాన్ని అభ్యంతరం చెప్పారని నాపై రాజకీయ కుట్రలు, సన్యాసి రాజకీయాలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు 10 శాతం స్థలంలో బోర్డులు పెట్టడం జరిగిందన్నారు. కొందరు కుల సంఘాల పేరా ప్రజలను పక్కదారి పట్టించి ఆందోళనకు గురి చేస్తున్నారని విమర్శించారు. పచ్చని పల్లెల్లో అల్లకల్లోలం చేయాలని చూస్తున్నారన్నారు.
ఉన్నతాధికారులతో కలిసి ఆర్మూర్ పట్టణంలో కార్యాలయాలు, స్థలాలను పరిశీలించామని వివరించారు. ఆర్మూర్‌లో ఆర్డీఓ, మున్సిపల్, ట్రాఫిక్, మహిళా పోలీస్ స్టేషన్, పంచాయతీరాజ్ భవనం లేదని దాని గురించి అధికారులతో సమీక్ష జరిపినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డుల పై సమీక్ష నిర్వహించానన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క రేషన్ కార్డుల పంపిణీకి ఆర్మూర్ కు వచ్చే అవకాశం ఉందని సమీక్ష జరిపినట్లు తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు ఆకుల రాజు, పాన్ శ్రీనివాస్, దొండి ప్రకాష్, జాగిర్దర్ శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి సభ్యుడు సాందన్న,మాజీ ఎంపీటీసీ సభ్యుడు కేసి ముత్తన్న, రాజేశ్వర్ పాల్గొన్నారు.

**స్థలాలను పరిశీలించిన ఎమ్మెల్యే**

ఆర్మూర్ పట్టణంలో నూతన కార్యాలయ భవనాల స్థలాల పరిశీలనకు ఆర్డిఓ కార్యాలయాన్ని ఎమ్మెల్యే సందర్శించారు.పట్టణంలో ఆర్డిఓ, మున్సిపల్, పంచాయతీరాజ్, ట్రాఫిక్, మహిళా పోలీస్ స్టేషన్ కార్యాలయాలకు భవనాలు లేనందున నిజామాబాద్ జిల్లా పర్యటనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చే అవకాశం ఉన్నందున వినతి పత్రాన్ని అందించి నిధులు మంజూ రు చేయాలని కోరుతానన్నారు.ఇందుకు అనుగుణంగా కార్యాలయాలకు పక్కన ఉన్న ఖాళీ స్థలాలను పరిశీలించారు.ఆయన వెంట పంచాయతీరాజ్ ఈఈ రాజేశ్వర్,డిఈ కిషన్, నీటిపారుదల శాఖ డిఈ కృష్ణమూర్తి, వ్యవసాయ అధికారి హరికృష్ణ, నాయబ్ తహసిల్దార్ సుజాత, మండల సర్వేయర్ రత్నాకర్, ఆర్ఐలు దశరథ్, ప్రమోద్, అరవింద్, టిపిఓలు సోహన్, వినోద్, బిజెపి నాయకులు మందుల బాలు, కలిగోట గంగాధర్,పాన్ శ్రీనివాస్, డమాంకర్ శ్రీనివాస్, దొండి ప్రకాష్, ఉన్నారు.



## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన గడ్డం ఇందుప్రియ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర రవాణా, మరియు బీసీ సంక్షేమ శాఖ, మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ తాజా మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో తెలంగాణ రాష్ట్ర రవాణా, మరియు బీసీ సంక్షేమ శాఖ, మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్, మాట్లాడుతూ కాంగ్రెస్ బలో పేతానికి కృషిచేయాలని ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పొన్నం ప్రభాకర్ కోరినట్లు మాజీ తాజా మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ తెలిపారు. ఈ కార్యక్రమంలో, కామారెడ్డి పట్టణ మాజీ కౌన్సిలర్లు, పంపరి లత శ్రీనివాస్, చాట్ల వంశీకృష్ణ, పిడుగు మమత సాయిబాబా, తాయాబ సుల్తానా, సలీం,రంగ రమేష్ పాల్గొన్నారు.

## ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సిరాజ్ హుస్సేన్

**కరీంనగర్ జిల్లా బ్యూరో, జులై 22 (జనంసాక్షి) :**
ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు కరీంనగర్ డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ హుస్సేన్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీలోని రాజాజీ మార్గ్‌లో ఉన్న ఆయన నివాసానికి వెళ్లి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. మల్లికార్జున ఖర్గే ఆయురారోగ్యాలతో ఉండాలని, రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవుల్లో కొనసాగాలని కోరుకున్నారు. ఖర్గే ఆధ్వర్యంలో వచ్చే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలోకి వచ్చి తీరుతుందని, రాహుల్ గాంధీ ప్రధాని అవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. దళిత నేతను ఏఐసీసీ అధ్యక్షుడిగా నియమించడం అంటే ఎస్సీలకు కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదని ఆయన తెలిపారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నిరంతం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఖర్గే ప్రజల్లో ఉంటూ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేస్తున్నారని వారు దీర్ఘాయుష్షుతో, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఖర్గే మంచి విజనరి లీడర్ అని, దేశ ప్రజలకు మరింత సేవ చేసేందుకు ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ సందర్భంగా సిరాజ్ హుస్సేన్ కోరారు. ఖర్గేను స్వయంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని సిరాజ్ హుస్సేన్ పేర్కొన్నారు.



## మెప్మా ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో ఫుడ్ ఫెస్టివల్

**నిజాంపేట్ జూలై 22 (జనం సాక్షి) :**
దుండిగల్ మున్సిపాలిటీ, మెప్మా ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మంగళ వారం స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ , మల్లారెడ్డి హాస్పిటల్ వారి సహకారంతో కంటి ఆరోగ్య పరీక్షల ఉచిత హెల్త్ క్యాంప్, స్వయం సహాయక సంఘాల వారు తయారుచేసిన ఎస్ హెచ్ జి ఉత్పత్తులు నీ మెప్మా విభాగం వారు నిర్వహించినారు, ఇందులో భాగంగా మల్లారెడ్డి హాస్పిటల్ వారు స్వయం సహాయక మహిళా గ్రూపు సభ్యులకు , మున్సిపల్ సిబ్బందికి, కంటి పరీక్షలు మరియు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించినారు, అదేవిధంగా మహిళ సంఘాలసభ్యులు స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమానికి మహిళ సంఘాల వారు తయారు చేసిన జ్యూట్ బ్యాగ్స్, మహిళలకు కావలసిన వస్తువులు, స్ట్రీట్ వెండర్స్ తయారుచేసిన తినుబండరాల ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలను చేయడం జరిగింది, సందర్భంగా మెప్మా మెప్మా సీఓ మంజుల మాట్లాడుతూ మహిళలు ప్రభుత్వ సహకారంతో వ్యాపారాలలో సైతం రాణిస్తూ మరొకరికి ఉపాధి కల్పించే విధంగా ఉండాలని ప్రభుత్వం మహిళ సంఘాలకు అనేక విధాలుగా తోడ్పాటు అందిస్తుందని, మెప్మా సి ఓ మంజుల అన్నారు, కావున మహిళలు ఇంటి పనులతోనే కాకుండా ఉద్యోగ, ఉపాధి మార్గాలను ఎంచుకుని మరొకరికి ఉపాధి కల్పించే విధంగా ఆదర్శంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా విభాగం వారు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సాత్విక్, ఆర్పిలు, రాణి, మల్లేశ్వరి, అరుణ, నాగమణి, అది లక్ష్మి, మౌలా బి, మెప్మా సం ఘాల సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



మెహదీపట్నం: పాత కక్షల నేపథ్యంలో యువ కుడిని బండరాయితో మోదీ దారుణ హత్య చేసిన కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. ఈ మేరకు ఆసిఫ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ కిషన్ కుమార్ ఇన్‌స్పెక్టర్ ఆనంద్‌తో కలిసి వివరాలను వెల్లడిం చారు. వివరాల్లోకి వెళ్తే.. ఆసిఫ్ నగర్ జిర్రా ప్రాంతంలో నివసించే మహ్మద్ కబూలా అలి యాస్ అడ్డు(27)ను ఆదివారం అర్ధరాత్రి ఇద్దరు స్నేహితులు బండరాయితో మోది దారుణంగా హత్య చేసి పారిపోయారు.

## రైతుల కొరకు కొంత నీటిని విడుదల చేయండి

### మాజీ మంత్రి ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి

**కమ్మర్పల్లి 22 జులై (జనంసాక్షి) :**
రైతుల కొరకు కొంత నీటిని లక్ష్మీ కాలువ, కాకతీయ, వరద కాలువలకు కొంత నీటిని విడుదల చేయాలని ఎస్సారెస్పీ ఎస్ఈ శ్రీనివాస్ రావు గుప్తతో బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఫోన్ ద్వారా కోరారు. ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి మంగళవారం రోజున బాల్కొండ నియోజకవర్గ రైతాంగం కోసమని ఎస్సారెస్పీ ఎస్ ఈ శ్రీనివాస్ రావు గుప్త కు ఫోన్ చేసి వర్షాలు కురవక పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని రైతులు తమ పంటలను కాపాడుకోవడం కోసమని ఒక తడి నీళ్లు ఇవ్వాలని ఆయకట్టు రైతులు కోరుతు న్నారు. వర్షాలు పడితే వెంటనే నీటిని ఆపివే యాలని సూచించారు. లక్ష్మీ కాలువ ద్వారా నీటిని విడుదల చేయాలి. కాకతీయ కాలువ ద్వారా నీటిని కొంత విడుదల చేస్తే ఉప్లూర్ గ్రామం వద్ద గేట్లు వేసుకుంటారని ఆ నీటిని పంట పొలాలకు మళ్లించే అవకాశం ఉందని.వరద కాలువలో కొంత నీటిని కూడా వదిలితే గేట్లు వేసి ఆపుకొని పంటలకు నీరు అందిస్తారని. పవర్ హౌస్ నుండి వెళ్లే వృథా నీటిని గోదావరి నదిలోకి దిగువనకు వదిలితే పశువులకు తాగడానికి నీరు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఆయకట్టు రైతుల విజ్ఞప్తిని అధికారులు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరగా నీటిని విడుదల చేయాలని వర్షాలు లేక క్లిష్ట పరిస్థితుల్లో పంటలు ఉన్నాయని ఈ పరిస్థితిని గమనించి ప్రభుత్వం వెంటనే నీటిని విడుదల చేయాలని ఎమ్మెల్యే కోరారు.





## నూతన కానిస్టేబుళ్లకు టెక్నాలజీపై శిక్షణ

### కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

**కరీంనగర్ జిల్లా బ్యూరో, జులై 22 (జనంసాక్షి) :**
కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో కొత్తగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు టెక్నాలజీ వినియోగంపై దశలవారీగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. కమీషనరేట్ కేంద్రంలోని ఐటీ కోర్ కార్యాలయంలో పోలీసులు ఉపయోగించే వివిధ సాఫ్ట్‌వేర్‌లు, అప్లికేషన్‌లు, సాంకేతిక పరిజ్ఞానంపై ఈ శిక్షణ కొనసాగుతుందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ, కమీషనరేట్ వ్యాప్తంగా నూతన కానిస్టేబుళ్లకు ప్రాథమిక శిక్షణతో పాటు, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి టెక్నాలజీపై పట్టు సాధించేలా ఈ ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. ఈ వారం రోజుల శిక్షణలో భాగంగా, పిటిషన్ డ్రాఫ్టింగ్ నుండి ఛార్జిషీట్ దాఖలు వరకు గల విధానాలు, సీసీటీఎన్ఎస్ - 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ లో ఈ - సమన్ల జారీ, అమలు, టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్‌డాటం, ఐరాడ్ దర్పణ్ సీఈఐఆర్, సైబర్ క్రైమ్‌లో ఆర్థిక, ఆర్థికేతర నేరాల గురించి, సీడీఆర్ వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్, అప్లికేషన్‌లపై సమగ్ర శిక్షణ ఉంటుందని ఆయన వివరించారు.
నేరాల ఛేదనలో సాంకేతికతను సమర్థ వంతంగా ఉపయోగించడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు జి. విజయ కుమార్, వేణుగోపాల్, ఐటీ కోర్ కార్యాలయ ఇన్‌స్పెక్టర్ జె.సరిలాల్, అధికారులు పాల్గొన్నారు.







మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో భారత్, ఇంగ్లండ్ మధ్య నాలుగో టెస్టు బుధవారం ప్రారంభం కానుంది. ఇంగ్లండ్ 2-1 ఆధిక్యంతో ఉండగా, సిరీస్ కీలక దశలో ఉంది. కానీ, టీమిండియా ఆశలపై గాయాలు మేఘాల్లా కమ్ముకున్నాయి. ఆకాష్ దీప్, అర్షదీప్ సింగ్ గాయాలతో జట్టుకు దూరమవగా, రిషబ్ పంత్ ఫిట్‌నెస్ సమస్యలతో సతమతమవుతున్నాడు. ట్రిపుల్ సెంచరీ వీరుడు కరుణ్ నాయర్ విఫలమవుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ పరిస్థితుల్లో శుభ్‌మన్ గిల్ నాయకత్వంలో యువ జట్టు గత విజయాల స్ఫూర్తిని గుండెలో నింపుకుని, అసాధ్యాన్ని సాధ్యం చేయాలని కలలు కంటోంది. ఒకవైపు ఓటమి భయం, మరోవైపు డ్రా సాధించాలన్న ఆశతో భారత్ బరిలోకి దిగుతుంది. అన్షుల్ కంబోజ్ అరంగేట్రంతో కొత్త ఆశలు రేకెత్తుతున్నాయి.

# టెస్టు క్రికెట్‌లో.. సంచలనం

## ఐసీసీ కొత్త మార్పులకు సన్నాహం

- 12 జట్లతో రెండు గ్రూపులుగా టెస్టు క్రికెట్
- 2027-29 డబ్ల్యూటీసీ నుంచి అమలు అవకాశం
- ఈ సంవత్సరం చివరలోపు అంతిమ నిర్ణయం

టెస్టు క్రికెట్ చరిత్రలో సంచలన మార్పులకు ఐసీసీ సిద్ధమైంది. 12 జట్లను రెండు గ్రూపులుగా విభజించి, డివిజన్-1, డివిజన్-2లో టెస్టు మ్యాచ్‌లు నిర్వహించే ప్రతిపాదనపై సింగపూర్ సమావేశంలో చర్చించారు. జై షా, సంజోగ్ గుప్తా నేతృత్వంలోని వర్కింగ్ గ్రూప్ ఈ ఏడాది చివరలోపు సిఫార్సులు సమర్పించనుంది. భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ డివిజన్-1లో ఉండగా, 2027-29 డబ్ల్యూటీసీ సైకిల్ నుంచి ఈ విధానం అమలయ్యే అవకాశం ఉంది.

టెస్టు క్రికెట్ చరిత్రలో అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) సంచలన మార్పులకు సిద్ధమైంది. 12 జట్లను రెండు గ్రూపులుగా విభజించి టెస్టు మ్యాచ్‌లు నిర్వహించే ప్రతిపాదనపై దృష్టి సారించింది. జై షా నేతృత్వంలో సింగపూర్‌లో జరిగిన సమావేశంలో ఈ అంశంపై చర్చించారు. సంజోగ్ గుప్తా నేతృత్వంలోని వర్కింగ్ గ్రూప్ ఈ ఏడాది చివరి నాటికి సిఫార్సులు సమర్పించనుంది. భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ జట్లు డివిజన్-1లో, పాకిస్తాన్, వెస్టిండీస్, బంగ్లాదేశ్, ఐర్లాండ్, అఫ్గానిస్తాన్, జింబాబ్వే జట్లు డివిజన్-2లో ఉండే అవకాశం ఉంది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) 2027-29 సైకిల్ నుంచి ఈ రెండు గ్రూపుల విధానం అమలయ్యే సూచనలున్నాయి. ప్రస్తుతం డబ్ల్యూటీసీలో తొమ్మిది జట్లు పాల్గొంటున్నాయి. ఈ ప్రతిపాదనకు 12 ఐసీసీ ఫుల్ మెంబర్‌లలో మూడింట రెండు వంతుల మద్దతు అవసరం. ఈ సమావేశంలో రానున్న మూడు డబ్ల్యూటీసీ ఫైనల్స్‌కు ఇంగ్లండ్ ఆతిథ్యం ఇవ్వనున్నట్లు నిర్ణయించారు. భారత్‌లో ఫైనల్ నిర్వహించాలన్న ఆలోచన నెరవేరలేదు. ఎనిమిది మంది సభ్యులతో కూడిన వర్కింగ్ గ్రూప్‌కు సంజోగ్ గుప్తా ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు, ఇందులో ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు సీఈఓ రిచర్డ్ గోల్డ్, ఆస్ట్రేలియా క్రికెట్ సీఈఓ టాడ్ గ్రీన్బర్గ్ సభ్యులుగా ఉన్నారు. ఆస్ట్రేలియా ఈ కొత్త ఫార్మాట్‌పై ఎక్కువ ఆసక్తి చూపుతోంది. భారత్, ఇంగ్లండ్, ఆస్ట్రేలియా జట్లతో మూడేళ్లకు రెండుసార్లు ట్రై సిరీస్ ఆడేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్ ప్రకారం దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, శ్రీలంక జట్లు కూడా డివిజన్-1లో ఉండవచ్చు. సమావేశంలో టీ20 ఛాంపియన్స్ లీగ్/వరల్డ్ క్లబ్ ఛాంపియన్‌షిప్‌పై చర్చ జరిగినప్పటికీ, ఇంకా అధికారిక ప్రతిపాదన రాలేదు.

# గిల్ సేనకు.. గాయంభయం

## కీలక ఆటగాళ్ల గాయాలతో భారత జట్టుకు ఎదురుదెబ్బ

- ఆకాష్ దీప్, అర్షదీప్ సింగ్ గాయాలతో ఔట్
- రిషబ్ పంత్ ఫిట్‌నెస్‌పై సందేహాలు
- కరుణ్ నాయర్ వరుస వైఫల్యాలు
- డ్రా సాధించడం భారత్‌కు సవాల్
- మాంచెస్టర్‌లో నేటి నుంచి నాలుగో టెస్టు ఆరంభం



భారత్, ఇంగ్లండ్ మధ్య నాలుగో టెస్ట్ మ్యాచ్ బుధవారం మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో ప్రారంభం కానుంది. ఇప్పటివరకు జరిగిన మూడు టెస్టుల్లో ఇంగ్లండ్ రెండింటిలో, భారత్ ఒక్క మ్యాచ్‌లో విజయం సాధించాయి. అయితే, ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో భారత్ ఇంతవరకు ఒక్క టెస్ట్ కూడా గెలవలేదు. రెండో టెస్టులో యువ ఆటగాళ్లతో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అద్భుత విజయాన్ని అందించినప్పటికీ, నాలుగో టెస్టు ఓడితే సిరీస్ చేజారిపోయే ప్రమాదం ఉంది. గాయాల సమస్యలు జట్టును వేధిస్తున్నాయి. ఆకాష్ దీప్, అర్షదీప్ సింగ్ గాయాలతో ఈ టెస్టుకు దూరమయ్యారు. రిషబ్ పంత్ ఫిట్‌నెస్ సమస్యతో బాధపడుతున్నాడు, ఆడినా కేవలం బ్యాటర్‌గా మాత్రమే బరిలోకి దిగే అవకాశం ఉంది. ధ్రువ్ జురెల్ వికెట్ కీపింగ్ బాధ్యతలు తీసుకోవచ్చు. ట్రిపుల్ సెంచరీ వీరుడు కరుణ్ నాయర్ వరుసగా విఫలమవుతుండటంతో జట్టు కనీసం డ్రా సాధించడం కూడా కష్టమని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ ఓపెనింగ్‌లో మంచి స్కోర్లు అందిస్తున్నారు, సాయి సుదర్శన్ నెం.3లో ఆడనున్నాడు. శార్దూల్ ఠాకూర్, వాషింగ్టన్ సుందర్‌లలో ఒకరికి చోటు దక్కే అవకాశం ఉంది. పిచ్ ఫాస్ట్ బౌలర్లకు అనుకూలంగా ఉన్నప్పటికీ, మూడో టెస్టులో రాణించిన సుందర్‌కు అవకాశం లభించవచ్చు.

ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ఒక ఇన్నింగ్స్‌లో 10 వికెట్లు తీసిన అన్షుల్ కంబోజ్‌కు ఈ టెస్టులో అరంగేట్రం చేసే అవకాశం ఉంది. ఆకాష్ దీప్ ఫిట్‌నెస్ సమస్యతో ఉంటే కంబోజ్ ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కించుకోవచ్చు. నితీశ్ రెడ్డి కూడా గాయంతో సిరీస్‌కు దూరమయ్యాడు. అన్షుల్ కంబోజ్ శనివారం జట్టుతో చేరి, ఆదివారం, సోమవారం శిక్షణ సెషన్లలో తీవ్రంగా సాధన చేసాడు. హెడ్ కోచ్ గౌతం గంభీర్, సెలెక్టర్ అజిత్ అగార్కర్, బుమ్రా, సిరాజ్, శార్దూల్‌లతో చర్చలు జరిపాడు. జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్‌తో పాటు అన్షుల్ కంబోజ్ బౌలింగ్ దళంలో ఉండే అవకాశం ఉంది. పిచ్ పరిస్థితులను బట్టి కుల్దీప్ యాదవ్ లేదా శార్దూల్ ఠాకూర్‌ను ఎంచుకోవచ్చు. ఇంగ్లండ్ 2-1తో ఆధిక్యంలో ఉండగా, ఈ టెస్టులో భారత్ విజయం సాధిస్తే సిరీస్ సమం అవుతుంది.

అంచనా ప్లేయింగ్ ఎలెవన్: యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), సాయి సుదర్శన్, కరుణ్ నాయర్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), జడేజా, శార్దూల్ ఠాకూర్/వాషింగ్టన్ సుందర్, సిరాజ్, జస్ప్రీత్ బుమ్రా, అన్షుల్ కంబోజ్/ఆకాష్ దీప్.

## మాంచెస్టర్‌లో టెస్ట్‌లో బుమ్రా ఆడతాడా?

బుధవారం భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య నాలుగో టెస్ట్ ప్రారంభం కానుంది. అయితే కీలక ఆటగాళ్లు గాయపడటంతో టీమిండియా తుది జట్టు ఎంపికపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. బుమ్రా ఆడతాడా లేదా? ఆకాశ్ దీప్ గాయం నుంచి కోలుకున్నాడా? తుది జట్టు ఎలా ఉండబోతుంది? అనే ప్రశ్నలు అభిమానులకు తలెత్తుతున్నాయి. అయితే మాంచెస్టర్ టెస్ట్‌కు ముందు మాట్లాడిన భారత పేసర్ మహమ్మద్ సిరాజ్ .. ఈ ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చాడు. ఈ టెస్టులో బుమ్రా ఆడతాడా లేదా అన్న ప్రశ్నపై అటు టీమ్ మేనేజ్‌మెంట్ గానీ, కెప్టెన్, కోచ్ ఎవరూ స్పందించలేదు. కానీ మీడియాతో మాట్లాడుతూ సిరాజ్ తనకు తెలియకుండానే అప్‌డేట్ ఇచ్చేశాడు. బుమ్రా మాంచెస్టర్ టెస్టులో తప్పకుండా ఆడతాడని చెప్పుకొచ్చాడు. ఈ విషయంలో ఎలాంటి అనుమానం అవసరం లేదని స్పష్టం చేశాడు. ఇదే సమయంలో గాయపడ్డ ఆకాశ్ దీప్ పూర్తిగా కోలుకున్నాడా? లేదా అన్న ప్రశ్నకు సైతం సిరాజ్ బదులిచ్చాడు. అతడు ఇప్పుడిప్పుడే మళ్లీ బౌలింగ్ చేస్తున్నాడని.. ఫిజియోలు పరీక్షించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని చెప్పాడు. పిచ్, జట్టు అవసరాల దృష్ట్యా మాంచెస్టర్ టెస్ట్‌కు తుది జట్టు ఎంపిక ఉంటుందని సిరాజ్ అన్నాడు. కాగా నితీశ్ కుమార్ రెడ్డి గాయంతో దూరం కాగా.. అతడి ప్లేసులో శార్దూల్ ఠాకూర్ తుది జట్టులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇదే సమయంలో ఆకాశ్ దీప్ ప్లేసులో అన్షుల్ కాంబోజ్‌ను ప్లేయింగ్ లెవెన్‌లోకి తీసుకుంటారనే ప్రచారం జరుగుతోంది. కరుణ్, సాయి సుదర్శన్‌లలో ఒకరు తుది జట్టులో ఉండనున్నారు. జులై 23న మధ్యాహ్నం 3.30 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది.

“ భారత్, ఇంగ్లండ్ మధ్య నాలుగో టెస్టు మ్యాచ్ మాంచెస్టర్‌లో బుధవారం ప్రారంభం కానుంది. 2-1 ఆధిక్యంతో ఉన్న ఇంగ్లండ్ జట్టు ఆటగాడు హ్యారీ బ్రూక్ రెచ్చగొట్టే వ్యాఖ్యలతో భారత అభిమానుల ఆగ్రహాన్ని రేకెత్తించాడు. “భారత్ మమ్మల్ని చూసి భయపడుతోంది” అని విలేకరుల సమావేశంలో పేర్కొన్న బ్రూక్, భారత ఆటగాళ్లు తమ జట్టును టార్గెట్ చేసినా, తాము దూకుడుగా స్పందించి ఒత్తిడి సృష్టించామని, దీనివల్ల భారత్ వికెట్లు కోల్పోయిందని అన్నాడు. ఈ సిరీస్‌లో మ్యాచ్‌లు చివరి రోజు వరకు ఉత్కంఠగా సాగుతున్నాయని, లార్డ్స్ మ్యాచ్ అత్యుత్తమమని అభిమానులు అభినందించారని చెప్పాడు. రెండో టెస్టులో భారత్ పెద్ద లక్ష్యం నిర్దేశించడం తమ ఆత్మవిశ్వాసాన్ని పెంచిందని, మిగిలిన రెండు టెస్టుల కోసం ఎదురుచూస్తున్నామని బ్రూక్ వ్యాఖ్యానించాడు.

## తుది జట్టులోకి లియామ్ డాసన్

ఇంగ్లండ్, భారత్ జట్ల మధ్య ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా నాల్గో టెస్టు ఈనెల 23న (బుధవారం) మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో ప్రారంభం కానుంది. ఇప్పటికే సిరీస్‌లో 2-1 ఆధిక్యంలో ఉన్న ఇంగ్లండ్, ఈ మ్యాచ్‌లో విజయం సాధించి సిరీస్‌ను సంపాదించుకోవాలని ఆశిస్తోంది. ఈ లక్ష్యంతోనే తన తుది జట్టులో కీలక మార్పులు చేసింది. గత మ్యాచ్‌లో గాయపడిన స్పిన్నర్ షోయబ్ బషీర్ స్థానంలో లియామ్ డాసన్‌ను ఎంపిక చేసింది. ఎనిమిదేళ్ల విరామం అనంతరం డాసన్ టెస్టు జట్టులోకి రీ ఎంట్రీ ఇవ్వడం గమనార్హం. అతను చివరిసారిగా 2017లో నాటింగ్‌హామ్ వేదికగా దక్షిణాఫ్రికాతో టెస్టు ఆడగా, 2016లో భారత్‌కి వ్యతిరేకంగా చెన్నైలో తన టెస్టు అరంగేట్రం చేశాడు. ఇప్పటి వరకు మొత్తం మూడు టెస్టులు ఆడిన డాసన్, 7 వికెట్లు తీశాడు. బ్యాటింగ్ లో 66 పరుగులు చేశాడు. గత కొన్నేళ్లుగా టీ20 లీగ్‌ల్లో రాణిస్తున్న అతడు, ఇప్పుడు టెస్టు వేదికపై భారత్ బ్యాటర్లను ఎంతవరకు బెంబేలెత్తిస్తాడో చూడాలి.

**ఇక ఫోర్త్ టెస్టు కోసం ఇంగ్లండ్ ప్రకటించిన తుది జట్టు:**
జాక్ క్రాలే, బెన్ డకెట్, ఓలీ పోప్, జో రూట్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్ (కెప్టెన్), జేమీ స్మిత్ (వికెట్ కీపర్), లియమ్ డాసన్, క్రిస్‌వోక్స్, బ్రైడాన్ కార్సే, జోఫ్రా ఆర్చర్.



టీమిండియా యువ ఆల్‌రౌండర్ వాష్టింగన్ సుందర్‌ను మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి ప్రశంసించాడు. భవిష్యత్‌లో సుందర్ భారత జట్టు అత్యుత్తమ ఆల్‌రౌండర్‌గా మారుతాడని ఆశాభావం వ్యక్తం చేశారు. పరిస్థితులను బట్టి బౌలింగ్ చేయడంతో పాటు సహజంగానే బ్యాటింగ్ చేయగల ప్రతిభ ఉన్న ఆటగాడని తెలిపాడు. ఓర్పు, సాంకేతిక నైపుణ్యం అద్భుతమని.. దాంతో సుదీర్ఘ ఫార్మాట్‌లో విజయం సాధించగలడంటూ ప్రశంసలు కురిపించారు రవిశాస్త్రి. 2021లో బ్రిస్బేన్‌లో ఆస్ట్రేలియతో జరిగిన టెస్టులతో అరంగేట్రం చేసిన ఆఫ్ స్పిన్నర్ వాషింగ్టన్ సుందర్‌కు అప్పటి నుంచి ఈ ఫార్మాట్‌లో పెద్దగా అవకాశాలు రాలేదు. ఇప్పటి వరకు 11 టెస్టులు ఆడి 545 పరుగులు చేయడంతో పాటు 30 వికెట్లు పడగొట్టాడు. సుందర్ రెడ్‌బాల్ మ్యాచులు మరిన్ని ఆడాల్సిందని.. ముఖ్యంగా భారత్‌లోని టర్నింగ్ పిచ్‌లపై ఆడించాల్సిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఐసీసీ రివ్యూలో రవిశాస్త్రి మాట్లాడుతూ తనకు సుందర్ ఆట నచ్చుతుందని.. తొలిసారి అతన్ని చూసినప్పుడు అద్భుతమైన ఆటగాడని అనిపించింది, చాలా సంవత్సరాలు అత్యుత్తమ ఆల్‌రౌండ్‌గా మారే అవకాశం ఉందని తాను చెప్పానని గుర్తు చేశారు. ప్రస్తుతం అతని వయసు 25 సంవత్సరాలేనని.. భవిష్యత్ మరింత టెస్ట్ క్రికెట్ ఆడాల్సిందని తాను అనుకుంటున్నానన్నారు.

## హాకీ ప్లేయర్‌పై సామూహిక అత్యాచారం

ఒడిశాలోని సుందర్‌గఢ్ జిల్లాలో 15 ఏళ్ల హాకీ క్రీడాకారిణిపై ఆమెకు శిక్షణ ఇచ్చే నలుగురు కోచ్‌లు సామూహిక అత్యాచారానికి పాల్పడిన దారుణ ఘటన రూర్కెలాలోని సాయ్ (స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా) కేంద్రంలో చోటుచేసుకుంది. గత రెండేళ్లుగా హాకీ శిక్షణ పొందుతున్న బాధితురాలు, జూలై 3 సాయంత్రం కోచింగ్ సెషన్ ముగిసిన తర్వాత, నలుగురు కోచ్‌లు తనను లాడ్జికి తీసుకెళ్లి లైంగిక దాడి చేశారని, ఈ విషయం బయటపెడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటావని బెదిరించారని ఫిర్యాదులో పేర్కొంది. జూలై 21 రాత్రి బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది.




# లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

- అర్హత లేని వారు హాస్పిటల్స్, డయాగ్నస్టిక్ సెంటర్లు నిర్వహించరాదు
- ప్రైవేట్ హాస్పిటళ్లలో జన్మించిన వారి వివరాలను.. హెచ్ఎంఐఎస్ పోర్టల్‌లో నమోదు చేయాలి

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** లింగ నిర్ధారణ చేయటం చట్ట రీత్యా నేరమని, అది ఎవరు చేసిన ఎవరు సహకరించిన చట్టరీత్యా తీవ్ర పరిణామాలకి గురి కావాల్సి వస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.మంగళవారం కలెక్టర్ ఛాంబర్ నందు నిర్వహించిన డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ ఆధారిటి కమిటీలో జిల్లా జడ్జి లక్ష్మి శారద, జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిసిపిఎన్ డిటి చట్టం, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం అర్హత లేని వారు హాస్పిటల్స్, దయాగ్నస్టిక్ సెంటర్లు నిర్వహించరాదని ఆదేశించారు.వైద్య అధికారులు తనిఖీలు చేసినప్పుడు అర్హత లేని వారు నిర్వహిస్తే ఆ సెంటర్ అనుమతి రద్దు,ఎక్విప్మెంట్ సీజ్ చేయాలని సూచించారు.జిల్లాలో 44 స్కాన్ సెంటర్లు పని చేస్తున్నాయని, అర్హత లేకుండా నిర్వహిస్తున్న మూడు స్కాన్ సెంటర్లను సీజ్ చేయటం జరిగిందని తెలిపారు.వారిని చట్టం ప్రకారం కోర్ట్ కి అప్పగించాలని ఆదేశాలు ఇవ్వటం జరిగిందన్నారు.క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ ప్రకారం బిల్డింగ్ అనుమతులు, ఫైర్ డిపార్ట్మెంట్ అనుమతులు ఉన్న వాటికే హాస్పిటల్ కి అనుమతి ఇవ్వాలని, ధరల పట్టిక ప్రతి హాస్పిటల్ లో, డయాగ్నస్టిక్ కేంద్రాలలో ప్రదర్శించాలని సూచించారు.ప్రైవేట్ హాస్పిటల్ లో జన్మించిన వివరాలు హెచ్ఎంఐఎస్ పోర్టల్ లో ప్రతి ఒక్కరి వివరాలు నమోదు చేయాలని సూచించారు.జిల్లా జడ్జి లక్ష్మి శారద మాట్లాడుతూ గర్భస్రావం చేస్తున్న హాస్పిటల్స్ ను, లింగ నిర్ధారణ చేస్తున్న స్కానింగ్ సెంటర్లను అధికారులు గుర్తించి వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని అన్నారు.పిసిపిఎన్ డిటి యాక్ట్ పై ప్రజలకి లీగల్ అవెర్నెస్ కల్పిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ చంద్రశేఖర్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చంద్రశేఖర్, పిఓపిసిపిఎన్ డిటి నాజియా, ఐఎంఎ మెంబర్ ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాప్రతినిధుల మధ్య సయోధ్య కుదిర్చిన

# మైనంపల్లిపైనే అనుచిత వ్యాఖ్యలా?

### మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి

**నిజాంపేట్ జూలై 21(జనంసాక్షి) :** పార్టీ మనుగడ కోసం కష్టించి పనిచేసే మైనంపల్లి హనుమంతరావు బిఆర్ఎస్ పార్టీలో గతంలో ఎమ్మెల్యే కె.పి వివేకానంద, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజుల ఇరువురి మధ్య పచ్చ గడ్డి వేస్తే బగ్గుమన్న చందంగా విరోధం ఏర్పడినప్పుడు ఇరువురి మధ్య సమన్వయంతో సయోధ్య కుదిర్చిన మైనంపల్లి హనుమంతరావు పైనే ఇష్టానుసారంగా అదే ప్రజాప్రతినిధులు ఎమ్మెల్సీ ఎమ్మెల్యే ఆయనపై అనుచిత వాక్యలు చేయడం సిగ్గు చేటని మాజీ జెడ్పీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొంగునూరి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి నియోజకవర్గ ఇంచార్జ్ మైనంపల్లి హనుమంతరావు, అలాగే రేవంత్ రెడ్డి పైన వీరిద్దరూ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. . ఈ మేరకు దుండిగల్ మున్సిపాలిటీ గండి మైసమ్మ చౌరస్తా సమీపంలోని బొంగునూరి ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొంగునూరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ లో గతంలో మైనంపల్లి హనుమంతరావు బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం అలాగే ఎన్నికల సమయంలో ఇప్పుడు అనుచితి వ్యాఖ్యలు చేసిన ప్రజా ప్రతినిధులు టికెట్ల కోసం ఎమ్మెల్సీ ఎమ్మెల్యేల కు ఆయన చేసిన సేవలను విస్మరించి, పార్టీ మారాక ఒడ్డెక్కినాక ఏదో సామెతగా ఆయన పైనే నిందలు వేస్తూ వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని తెలిపారు. అలాగే

నిత్యం ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మైనంపల్లి హన్మంత్ రావు ల పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని, పదేపదే హ్యాట్రిక్ ఎమ్మెల్యే నని చెప్పుకుంటున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో 10 సంవత్సరాల బిఆర్ఎస్ హయాంలో డబుల్ బెడ్ రూమ్ల లో పేద ప్రజలకు,స్థానికులకు కల్పించిన గృహాలపై, అలాగే ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు ప్రజలకు చేసిన అభివృద్ధి పై శ్వేత పత్రం విడుదల చేసి ప్రజలందరికీ తెలుపాలని, అదేవిధంగా అటవీ శాఖ అనుమతుల నేపం వేస్తూ దూలపల్లి నుంచి కొంపల్లి , బహదూర్ పల్లి బౌరంపేట్ ల రహదారి ఇప్పటికీ సమస్య నెరవేర్చలేని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కేవలం 19 నెలల పాలనలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు కాకుండా వాగ్దానాలు ఇవ్వలేని వాటిపై కూడా దృష్టి సారించి ప్రజల అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. నిజంగానే ప్రజలకు మేలు చేసేవైఖరి మీకుంటే ప్రజలతో మమేకమై ప్రభుత్వ ప్రభుత్వానికి సహకారం అందిస్తూ భాగస్వామ్యం కావాలని, కేవలం అధినాయకత్వం మెప్పు పొందడం కోసమని స్థాయిని మరిచి అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తమందరం ఖండిస్తున్నామని, భవిష్యత్తులో మా నాయకులపై ఇలాంటి చౌకబారు విమర్శలకు పాల్పడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కాంగ్రెస్ అభివృద్ధి లో భాగంగా ఓవైపు ప్రజలు అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకుంటూ కాంగ్రెస్ పాలనలో భాగస్వామ్యం అవుతూ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తుండగా, . బిఆర్ఎస్ నాయకులు పదేళ్ల కాలంలో ఉద్యమ కారులను మరిచి వారి కుటుంబ సభ్యులకు పదవులు ఇప్పించుకున్న ఘనత శంబిపూర్ రాజుది కాదా అని, హ్యాట్రిక్ ఎమ్మెల్యే నని చెప్పుకునే వివేకానంద కుతుబుల్లాపూర్ లో బిఆర్ఎస్ నాయకులు భూదందా ల పై ఎంతమంది పై కేసులు కొనసాగాయో ప్రజలందరికీ తెలుసని, మీకు రాజకీయ భిక్ష పెట్టిన వ్యక్తి మైనంపల్లి హనుమంత్ రావుని విమర్శించడం మీ స్థాయికి తగదన్నారు,ఏ పార్టీ లో ఉన్న ప్రజాశ్రేయస్సు కోసం పాటుపడే వ్యక్తి మైనంపల్లి హనుమంత్ రావు అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ డిపోచంపల్లి సర్పంచ్. యాదగిరి, బౌరంపేట్ మాజీ సర్పంచ్ యాదిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు తులసి రెడ్డి, కొత్తగూడెం యాదగిరి, శంబిపూర్ శంకర్, గాదిల్లాపూర్ పి .కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కోటక్ లైఫ్ సిగ్నేచర్ టర్మ్ ప్లాన్

- సంపన్న నిపుణుల కోసం కోటక్ లైఫ్ కొత్త టర్మ్ ప్లాన్
- సరసమైన ప్రీమియంతో సమగ్ర వారసత్వ రక్షణ
- డిస్కౌంట్లు, అదనపు ప్రయోజనాలతో ఆర్థిక భవిష్యత్తు రక్షణ

**ముంబై, జులై 21 (జనంసాక్షి) :** కోటక్ మహీంద్రా లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (కోటక్ లైఫ్) సమగ్ర వారసత్వ రక్షణ లక్ష్యంగా 'కోటక్ సిగ్నేచర్ టర్మ్ ప్లాన్'ను ప్రారంభించినట్లు ప్రకటించింది. సంపన్న జీతం పొందే నిపుణులు, వ్యవస్థాపకుల కోసం రూపొందిన ఈ స్వచ్ఛమైన రక్షణ టర్మ్ ఇన్సూరెన్స్ పథకం సరసమైన ప్రీమియంలతో అధిక జీవిత బీమా కవరేజీని అందిస్తుంది. జీతం పొందే నిపుణులు, మహిళలు, ఆన్‌లైన్ ఖాతాదారులకు ప్రత్యేక డిస్కౌంట్లు, చెల్లించిన ప్రీమియంలను పూర్తిగా తిరిగి పొందే నిష్క్రమణ ఎంపిక, అదనపు ప్రయోజనాలైన కోటక్ యాక్సిడెంటల్ డెత్ బెనిఫిట్, కోటక్ పర్మనెంట్ డిసేబిలిటీ బెనిఫిట్, కోటక్ క్రిటికల్ ఇల్నెస్ ప్లస్ బెనిఫిట్‌లు ఈ పథకంలో ఉన్నాయి. మహేష్ బాలసుబ్రమణియన్, ఎండీ, సీఈఓ, కోటక్ లైఫ్ మాట్లాడుతూ, “వినియోగదారుల అవసరాలను అర్థం చేసుకుని, ఆవిష్కరణలతో భవిష్యత్ దృష్టితో కూడిన పరిష్కారాలను అందించడం మా లక్ష్యం. సంపన్న నిపుణులు, వ్యవస్థాపకుల అవసరాలకు అనుగుణంగా రూపొందిన ఈ పథకం వారి లక్ష్యాలను ప్రతిబింబిస్తూ, ఆర్థిక రక్షణతో ఆత్మవిశ్వాసంతో భవిష్యత్తును నిర్మించేలా చేస్తుంది” అన్నారు. భారతదేశంలో కొత్త తరం వ్యక్తులు సంపాదనతో పాటు కుటుంబ భవిష్యత్తు కోసం పొదుపు, పెట్టుబడులు, వారసత్వ నిర్మాణంపై దృష్టి సారిస్తున్నారు. ఈ ఆకాంక్షలతో కూడిన వ్యక్తుల ఆర్థిక భవిష్యత్తును రూపొందించేందుకు తగిన రక్షణ పథకం అవసరం. ఈ అంతరాన్ని తగ్గించేందుకు కోటక్ లైఫ్ సమగ్ర టర్మ్ ఇన్సూరెన్స్ పరిష్కారాలను అందిస్తోంది. కోటక్ సిగ్నేచర్ టర్మ్ ప్లాన్ వ్యక్తిగతీకరించిన ప్రయోజనాలతో వారసత్వాన్ని భద్రపరిచే మెరుగైన ఆర్థిక రక్షణను అందిస్తూ, కోటక్ లైఫ్ టర్మ్ ప్లాన్‌ల పోర్ట్‌ఫోలియోను బలోపేతం చేస్తుంది.

# అర్హులందరికీ రేషన్ కార్డులు

### సంక్షేమ పథకాలు అమలు.. కాంగ్రెస్ పార్టీకే సాధ్యం : ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి




**తాండూరు జులై 22(జనంసాక్షి) :** సంక్షేమ పథకాలు అమలు చేయడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం యాలాల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలానికి సంబంధించిన దాదాపు 877 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం 54 మంది లబ్ధిదారులకు 54,06,264/- కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేషన్ కార్డుల కోసం ఎన్నో రోజుల నుండి ఎదురుచూశారు.మన ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా మీ దగ్గరకే వచ్చి రేషన్ కార్డుల మంజూరు పత్రాలను అందిస్తున్నా మన్నారు. రేషన్ కార్డుల జారీ నిరంతరం ప్రక్రియ, అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.సంక్షేమ పథకాలు అమలు చేయడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమన్నారు. రాష్ట్రంలో పేదోడు సన్నబువ్వ తినాలనే సంకల్పంతో, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం అందిస్తున్నా మన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు.ఈ కార్యక్రమం లో తాండూర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బాల్ రెడ్డి, యాలాల మండల పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, అక్బర్ బాబ, యాలాల మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల, గ్రామ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
23 జూలై 2025

# మహాలక్ష్మితో మహిళా సాధికారత

- మరో మైలురాయి దాటిన తెలంగాణ ఆర్టీసీ
- ఇప్పటి వరకు ఆర్టీసీ లో 200 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం
- మహిళలు ఉచిత ప్రయాణ విలువ రూ.6700 కోట్లను తెలంగాణ ఆర్టీసీకి ఎప్పటికప్పుడు విడుదల చేస్తున్న ప్రభుత్వం..
- నేడు డిపోల్లో, బస్‌స్టేషన్లలో సంబరాలకు మంత్రి పొన్నం పిలుపు






**హైదరాబాద్ (జనంసాక్షి) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజా పాలన ప్రభుత్వంలో అమలు చేసిన మొట్టమొదటి మహా లక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 9 డిసెంబర్ 2023 నుండి విజయవంతంగా అమలవుతున్నది. ఆర్టీసీలో ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు. 6700 కోట్ల రూపాయల విలువైన ప్రయాణాన్ని మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు.తెలంగాణ ఆర్టీసీకి మహిళా ప్రయాణికుల రీయింబర్స్‌మెంట్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లిస్తోంది.

ఆర్టీసీలో ఎలాంటి ఆటంకాలు లేకుండా నూతన బస్సుల కొనుగోలు చేస్తూ మహాలక్ష్మి పథకం విజయవంతం కోసం కృషి చేస్తున్న ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్‌లు, శ్రామిక్‌లు, ఇతర సిబ్బంది అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ,ప్రయాణికుల భద్రత, ఉద్యోగుల సంక్షేమం ప్రథమ కర్తవ్యంగా ముందుకు పోతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఉచిత ప్రయాణం ద్వారా ద్వారా మహిళా సాధికారత దిశగా అడుగులు పడుతున్నాయని దూరపు ప్రాంత ప్రజలు కూడా నిత్యం నగరానికి వచ్చి ఉద్యోగాలు చేస్తూ ఆర్టీసీ వృద్ధి సాధించడం అభినందనీయమని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ప్రతి మహిళా నెలకు 4-5 వేల రూపాయల వరకు ఉచిత ప్రయాణం ద్వారా ఆదా చేసుకుంటున్నారు. ఆర్టీసీ లో 200 కోట్ల ఉచిత బస్సు ప్రయాణం పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా 97 బస్సు డిపో లు ,341 బస్ స్టేషన్ బుధవారం జరిగే కార్యక్రమాలు బస్ స్టేషన్లు, డిపోలు మొదలైన వాటిలో బ్యానర్ల ప్రదర్శన చేయాలని సూచించారు. అన్ని డిపోలలో ముఖ్యమైన బస్ స్టేషన్లలో సమావేశాలు నిర్వహించాలని, ఈ సంబరాల కార్యక్రమాల్లో స్థానిక ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, మేయర్లు, వీఐపీలను సమావేశానికి ఆహ్వానించాలని, మహిళా ప్రయాణికుల ప్రసంగాలను ఏర్పాటు చేయడం కూరగాయల విక్రేతలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వ్యాపార మహిళలు, పట్టణ ఆసుపత్రులకు మెరుగైన చికిత్స కోసం వెళ్లే మహిళలు, యాత్రికులు వంటి వివిధ వర్గాలకు చెందిన వారు తమ ప్రసంగాలలో తమ ప్రయాణ అనుభవాలను పంచుకోవాలని సూచించారు.

డిపోలు, ముఖ్యమైన బస్ స్టేషన్లలో మహిళా ప్రయాణికులను శాలువా, బహుమతితో సత్కరించనున్నారు. మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకం, మహిళా సాధికారత మొదలైన అంశాలపై పాఠశాల మరియు కళాశాల విద్యార్థులకు వ్యాస రచన, రంగోలి, చిత్రలేఖనం నిర్వహించాలని, పుస్తకాలు, వాటర్ బాటిళ్లు, పెన్ సెట్లు మొదలైన బహుమతులతో 5 మంది బహుమతి గ్రహీతలను సత్కరించాలి.ఈ పథకం విజయవంతానికి దోహదపడిన ప్రతి డిపోలోని 5 మంది ఉత్తమ డ్రైవర్లు, 5 మంది ఉత్తమ కండక్టర్లతో పాటు ట్రాఫిక్ గైడ్‌లు/భద్రతా సిబ్బందిని సత్కరించాలని సూచించారు.

### 200 కోట్లకు చేరిన జీరో టిక్కెట్ల జారీ

తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం.. మహాలక్ష్మి పథకంలో భాగంగా మంగళవారం వరకు 199.60 కోట్ల జీరో టికెట్లు- జారీ చేశారు. రేపటితో అంటే.. జులై 23వ తేదీతో 200 కోట్లకు ఈ జీరో టికెట్ల జారీ చేరనుంది. దీంతో ఏడాదిన్నర రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో మహిళల సంక్షేమంతోపాటు- వారి సాధికారతకు పెద్ద పీట వేసినట్లు- అయింది. ఎన్నికల సందర్భంగా మహిళలకు ఇచ్చిన హామీని ఈ ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంది. తద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ పథకాన్ని విజయవంతంగా అమలు చేసినట్లు- అయింది. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం కొలువు తీరిన జస్ట్ 48 గంటల్లోనే అంటే.. డిసెంబర్ 9వ తేదీన ఈ మహాలక్ష్మీ పథకాన్ని అమలు చేశారు. ఈ పథకం దేశప్రజలందరిని ఆకర్షించిన సంగతి తెలిసిందే.

### ఆనందంగా ఉంది
### సీఎం రేవంత్‌రెడ్డి ట్వీట్



18 నెలల ప్రజా పాలనలో 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటి ఆడబిడ్డల ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతంగా కొనసాగుతుండటం ఆనందంగా ఉందని సీఎం రేవంత్‌రెడ్డి తన అధికారిక ఖాతా ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ పథకంలో లబ్ధిదారులైన ప్రతి ఆడబిడ్డకు అభినందనలు తెలిపారు. ఈ పథకాన్ని దిగ్విజయంగా అమలు చేయడంలో భాగస్వాములైన ఆర్టీసీ కార్మికులు, సిబ్బంది, యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## బీసీ రిజర్వేషన్లకు కాంగ్రెస్, బిజెపిల మోకాలడ్డు

- ఎమ్మెల్సీ కవిత విమర్శలు

**హైదరాబాద్, జులై 22 (జనంసాక్షి) :** బీసీల రిజర్వేషన్లు అమలు కాకుండా కాంగ్రెస్, బీజేపీ రెండు జాతీయ పార్టీలు కుట్ర చేస్తున్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. మంగళవారం కవిత మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును శాసనసభ, మండలిలో ఆమోదించి రాష్ట్ర ప్రభుత్వం పంపిందని.. కానీ రిజర్వేషన్‌లకు మతం రంగు పులిమి రాష్ట్రపతి వద్దకు కేంద్ర ప్రభుత్వం పంపలేదని ఎమ్మెల్సీ కవిత అన్నారు . తెలంగాణలో బీజేపీకి ఓట్లు రావని తెలిసే, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు రిజర్వేషన్ల బిల్లు తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చలేమని మాట్లాడారని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. ఉత్తరాది రాష్ట్రాల్లో50 శాతానికి పైగా రిజర్వేషన్లు అమలు చేస్తూ, దక్షిణాది రాష్ట్రాల్లో న్యాయపరమైన సమస్యలు అంటూ దాటవేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికి 50 సార్లకు పైగా ఢిల్లీ వెళ్లారని.. కానీ రిజర్వేషన్లపై ప్రధానమంత్రి నరేంద్రమోదీపై ఒత్తిడి ఎందుకు తీసుకురావడం లేదని ప్రశ్నించారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి, 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో కెవిట్ పిటీ-షన్ వేసి, రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొచ్చి, చట్టబద్ధత కల్పించాలని కోరారు.

## మరో ఎయిరిండియా విమానానికి అగ్నిప్రమాదం

**న్యూఢిల్లీ, జులై 22 (జనంసాక్షి) :** ఎయిర్ ఇండియా ఫ్లయిట్.. ఈ మాట వింటే చాలు అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన గుర్తుకొస్తుంది. అంతే కాదు ఇటీ-వల వరసగా జరుగుతున్న విమాన ప్రమాదాలు సైతం భయాన్ని పుట్టిస్తున్నాయి. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం ఢిల్లీ ఎయిర్ పోర్టులో జరిగిన ఘటన అందర్నీ భయాందోళనలకు గురి చేసింది. పరుగులు పెట్టించింది. ఏఐ 317 నెంబర్ ఎయిర్ ఇండియా విమానం హాంగ్ కాంగ్ నుంచి ఢిల్లీకి వచ్చింది. సాయంత్రం 6 గంటల సమయంలో ఢిల్లీలో సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. విమానంలో ప్యాసింజర్లు కిందకు దిగారు. ఆ తర్వాత విమాన సిబ్బంది కూడా బయటకు వచ్చారు. ప్యాసింజర్లు, సిబ్బంది అలా విమానం ఖాళీ చేసి బయటకు వచ్చారో లేదో.. విమానంలో మంటలు చెలరేగాయి. విమానంలోని పవర్ బాక్సులు, పవర్ సప్లయ్ ఉండే భాగం నుంచి మంటలు వచ్చాయి. ఈ విషయాన్ని గుర్తించిన ఎయిర్ పోర్ట్ సెక్యూరిటీ, భద్రతా అధికారులు.. వెంటనే విమానంలోని మంటలను అదుపులోకి తెచ్చారు.

# ధన్‌ఖడ్ స్థానంలో ఎవరు?


- రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్‌పై దృష్టి
- బీహార్ ఎన్నికల నేపథ్యంలో కలిసివచ్చే ఛాన్స్



**న్యూఢిల్లీ, జూలై22 (జనంసాక్షి) :** ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేశారు. మరో రెండేండ్ల పదవీ కాలం ఉన్నప్పటికీ ఆయన కుర్చీని ఖాళీచేశారు. ఆరోగ్య కారణాలను పేర్కొంటూ రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపించారు. ఈనేపథ్యంలో తదుపరి ఉపరాష్ట్రపతి ఎవరనే అంశంపై విస్తృతంగా చర్చ జరుగుతున్నది. అధికార పార్టీ పలువురి పేర్లను పరిశీలిస్తున్నట్లు- తెలుస్తున్నది. బీజేపీతోపాటు- ఎన్డీయే పక్షాలకు చెందిన నేతనూ ఈ పదవి దక్కనుందని సమాచారం. ఈ నేపథ్యంలో జనతాదళ్ (యునై-టెడ్) ఎంపీ, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ పేరు ప్రముఖంగా వినిపిస్తున్నది. త్వరలో బీహార్ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో అదే రాష్ట్రానికి చెందిన హరివంశ్‌ను ఇందుకు ఎంపిక చేసే అవకాశం ఉందని అంటున్నారు. రాజకీయంగా అ అవకాశాన్ని మోడీ ఉపయోగించుకునే తీరుతారని అంటున్నారు. బీహార్‌కు చెందిన హరివంశ్‌కు రాజకీయాలలో అనుభవజ్ఞునిగా పేరున్నది. ఉన్నత విద్యావంతుడిగా పేరుపొందారు. ఆయన తొలిసారి 2014లో రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఆర్థికశాస్త్రంలో పీజీ చేసియన ఆయన జర్నలిజ్యంలో డిప్లొమా అందుకున్నారు. రాజకీయాల్లోకి రాకముందు చాలా ఏండ్లు జర్నలిస్టుగా పనిచేశారు. ప్రభుత్వ బ్యాంకులో ఉద్యోగం వచ్చినప్పటికీ జర్నలిజంపై మక్కువతో 'ధర్మయుగ్'లో సబ్ ఎడిటర్‌గా కెరీర్ ప్రారంభించారు. రవివర్, ప్రభాత్ ఖబర్ వంటి ప్రముఖ ప్రింట్ మీడియా సంస్థల్లో పనిచేశారు. ప్రభాత్ ఖబర్‌కు చీఫ్ ఎడిటర్‌గానూ వ్యవహరించారు. మాజీ ప్రధాని చంద్రశేఖర్‌కు సలహాదారుగా పనిచేసిన ఆయన.. ఆ ప్రభుత్వం కూలిపోవడంతో మళ్లీ జర్నలిజంలోకి వచ్చేశారు. నితీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీ(యూ) నుంచి తొలిసారి ఎంపీగా ఎన్నికయ్యారు. 2020 నుంచి రాజ్యసభ డిప్యూటీ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. త్వరలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు కూడా ఉండనుండటంతో హరివంశ్‌నే ఉపరాష్ట్రపతిగా ఎన్డీయే ప్రభుత్వం నియమించే అవకాశాలు అధికంగా ఉన్నాయి.

# కేరళ కాంగ్రెస్‌లో థరూర్ వివాదం

- ఆయనను దూరం పెట్టామన్న మురళీధరన్
- ఏ అధికారంతో ఈ ప్రకటన చేశారంటూ థశిథరూర్ ఎదురుదాడి



**తిరువనంతపురం, జులై 22 (జనంసాక్షి) :** కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ కు సొంత పార్టీ నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఓ రకంగా ఆయనను దూరం పెట్టే ప్రయత్నాలు సాగుతున్నాయి. కాంగ్రెస్ వైఖరికి భిన్నంగా వెళ్తున్న తిరువనంతపురం ఎంపీ శశథరూర్‌కు, కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ- మాజీ అధ్యక్షుడు కె.మురళీధరన్ కు మధ్య మాటలు తూటాలు పేలుతున్నాయి. జాతీయభద్రత విషయంలో పార్టీలకు అతీతంగా స్పందించాలంటూ శశిథరూర్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై మురళీధరన్ గత ఆదివారంనాడు ఘాటుగా స్పందించారు. అతన్ని పార్టీ కార్యకలాపాలకు దూరం పెడుతున్నామంటూ కాంగ్రెస్ కు చెందిన మరోనేత మురళీధరన్ తీవ్ర వ్యాఖ్యలు చేసిన క్రమంలో తాజాగా థరూర్ స్పందిస్తూ.. అలా చెప్పడానికి ఆయనకు పార్టీలో ఏ అధికారం ఉందని ప్రశ్నించారు. మురళీధరన్ వ్యాఖ్యలపై విలేకరులు ప్రశ్నించగా.. థరూర్ స్పందిస్తూ.. ఇలాంటి వాదనలు చేయడానికి వారి వద్ద ఎలాంటి ఆధారం ఉందని ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలు చేస్తున్నవారికి పార్టీలో ఏ అధికారం లేదంటూ మురళీధరన్‌ను ఉద్దేశించి పేర్కొన్నారు. పలువురు ఎలాంటి ఆధారాలు లేకుండా మాట్లాడుతున్నారని, వాటిన్నింటికీ స్పందించాల్సిన అవసరం తనకు లేదన్నారు. వేరేవాళ్ల ప్రవర్తన గురించి తనను అడగొద్దని. తన గురించి మాత్రమే మాట్లాడతానని వ్యాఖ్యానించారు. పార్టీ ప్రయోజనాల కంటే దేశానికే ప్రాధాన్యం ఇవ్వాలని థరూర్ పలుమార్లు ఉద్ఘాటించారు. దీనిపై మురళీధరన్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. శశిథరూర్ తన తీరు మార్చుకునే వరకు తిరువనంతపురంలో నిర్వహించే పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానించబోమన్నారు. మాతో కలిసి లేరు కాబట్టి.. ఆయన్ను బహిష్కరించే ప్రశ్నే ఉత్పన్నం కాదన్నారు. ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో పార్టీ అధిష్ఠానం నిర్ణయిస్తుందని తెలిపారు. కేరళలోని యూడీఎఫ్ నేతల్లో సీఎం అభ్యర్థిగా శశిథరూర్ వైపే మొగ్గు ఉందంటూ ఓ సర్వేకు సంబంధించిన పోస్టుపైన మురళీధరన్ గతంలోనూ విరుచుకుపడ్డారు. కొచ్చిలో ఓ హైస్కూలు విద్యార్థి అడిగిన ఒక ప్రశ్నకు శశిథరూర్ సమాధానమిస్తూ, మన సాయుధ దళాలకు, మన ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడం సరైనదేనని తాను నమ్మడం వల్ల అనేక మంది తనను విమర్శించారని, అయితే తన వైఖరి సరైనదేనని నమ్మి దానిపై నిలబడ్డానని చెప్పారు. రాజకీయాలు అంటేనే పోటీ- అని, తనలాంటి వాళ్లు పార్టీని గౌరవిస్తారని, అయితే జాతీయ భద్రత విషయానికి వచ్చేసరికి మనం ఇతర పార్టీలతో కలిసి పనిచేయాల్సిన అవసరం వస్తుందని అన్నారు. అలాంటి సందర్భాల్లో ఒక్కోసారి పార్టీలు దానిని అవిధేయతగా భావిస్తుంటాయని, అదే పెద్ద సమస్య అని అన్నారు. జాతీయ భద్రతకు తాను ఎప్పుడూ తొలి ప్రాధాన్యతనిస్తానని, ఏ రాజకీయ పార్టీ అయినా దేశాన్ని మెరుగుపరచాలనే కోరుకుంటు-ందని చెప్పారు. సిద్ధాంతాల పరంగా పార్టీల మధ్య వైరుధ్యాలు ఉన్నా సురక్షితైన భారత్‌కు అవన్నీ కట్టుబడి ఉండాలన్నారు. జాతీయ ఐక్యతకు రాజకీయాలు అడ్డుకారాదని అన్నారు.

# ఆదివాసీ గూడాల్లో ఆనందం

- జీవో 49పై వెనక్కి తగ్గిన ప్రభుత్వం
- తమ పోరాటం ఫలించిందని సంబరం



**ఆదిలాబాద్, జూలై22 (జనంసాక్షి) :** ఎక్కడో ఒకచోట పులి జాడలుకనిపిస్తేనే వణికిపోయిన గిరజనం ఇప్పుడు..కవ్వాల్ టైగర్ ఫారెస్ట్ జోన్ ప్రకటనతో చలించిపోయింది. తాము ఉన్న ఊళ్లు వదలాల్సి వస్తుందని ఆందోళన చెందారు. అందుకు జీవో 49కి వ్యతిరేకంగా ఉద్యమించారు. జిల్లా బంద్ చేపట్టారు. జీవో 49ని రద్దు చేయాలని ఆదివాసీ, తుడుందెబ్బ సంఘాల ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ జిల్లాలో సోమవారం నిర్వహించిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఆసిఫాబాద్‌లో ఆదివాసీ, ఇతర సంఘాల నాయకులు ఆర్టీసీ బస్టాండ్ ఎదుట ధర్నా చేశారు. కాగజ్‌నగర్‌లో ర్యాలీ తీశారు. మిగతా మండలాల్లో ఆదివాసీ, తుడుందెబ్బ నాయకులు నిరసనలు చేపట్టారు. మంచిర్యాల జిల్లా దండేపల్లిలో ఆదివాసీ, గిరిజన సంఘాలు రాస్తారోకో చేపట్టాయి. అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో నెన్నెలలో జీవో ప్రతులను దహనం చేశారు. కాసిపేట మండలంలో బంద్ నడిచింది. ఆదిలాబాద్‌లో ప్రధాన వీధుల గుండా ఆదివాసీ నేతలు ర్యాలీలు నిర్వహించి దుకాణాలను మూసి వేయించారు. బస్టాండ్, బస్ డిపో ఎదుట ఆందోళన చేపట్టారు. గుడిహత్నూర్, ఉట్నూర్ మండల కేంద్రాల్లో వాణిజ్య సంస్థలు మూతబడ్డాయి. ఈ క్రమంలో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. చివరకు జివోను రద్దు చేసేలా చేశారు. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఏర్పాటు చేయాలనుకున్న టైగర్ కన్జర్వేషన్ జోన్ విషయంలో సర్కారు వెనక్కి తగ్గింది. సుమారు 330 గ్రామాలను ప్రభావితం చేయనున్న ఈ పులుల సంరక్షణ కేంద్రంపై ఆదివాసీల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవడంతో ప్రభుత్వం పునరాలోచనలో పడింది. టైగర్ రిజర్వ్ ఏర్పాటు కోసం తీసుకువచ్చిన జీవో 49ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు సోమవారం ప్రకటించింది. జీవో 49 విషయంలో ఇటీవల జరిగిన పరిణామాల నేపథ్యంలో కలెక్టర్ నుంచి సేకరించిన తాజా నివేదిక మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్, కెరమెరి, రెబ్బెన, తిర్యాణి, కాగజ్‌నగర్, సిర్పూర్, కర్జెల్లి, బెజ్జూర్, పెంచికల్‌పేట్ రేంజ్‌లో లక్షా 49 వేల హెక్టార్లను -టైగర్ రిజర్వ్‌లోకి మారుస్తూ గత నెల 30న ప్రభుత్వం జీవో 49ని ఇచ్చింది. దీనిని వ్యతిరేకిస్తూ స్థానికులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. దీంతో 330 ప్రభావిత గ్రామాల్లో నెలకొన్న పరిస్థితులపై అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ఆదిలాబాద్ ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సమగ్ర వివరాలను సేకరించారు. వాస్తవ పరిస్థితులను సీఎం రేవంత్‌రెడ్డికి వివరించారు. దీంతో జీవో 49ని తాత్కాలికంగా నిలిపివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కాగా, జీవో 49 నిలుపుదలపై హర్షం వ్యక్తం చేస్తూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజాప్రతినిధులు సీఎం రేవంత్‌రెడ్డిని సోమవారం కలిసి కృతజ్ఞతలు తెలపడంతో పాటు సన్మానించారు. సహకరించిన మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, కొండాసురేఖ, అడ్లూరి లక్ష్మణ్‌కు.. ఎమ్మెల్సీ దండె విఠల్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, మాజీ ఎంపీ సోయం బాపూరావు, మాజీ ఎమ్మెల్యే అత్రం సక్కు కృతజ్ఞతలు తెలిపారు.

## పెద్దధన్వాడ ఘటనపై 28న ఎన్‌హెచ్‌ఆర్‌సీ బహిరంగ విచారణ

- బాధిత రైతులందరూ హాజరుకావాలన్న నోడల్ అధికారి ఎం శ్రీనివాసులు ఐపీఎస్
- వెల్లడించిన న్యాయవాది రామారావు ఇమ్మనేని





**హైదరాబాద్ (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్దధన్వాడ గ్రామంలో ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా జరిగిన ఘటనలపై జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) ఆధ్వర్యంలో ఈ నెల 28న ఉదయం 10 గంటలకు విచారణ జరగనుంది. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ ప్రాంతంలోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్ నందు రూమ్ నెం. 216, 219, రెండో ఫ్లోర్‌లో ఉదయం 10 గంటలకు ఈ విచారణ ప్రారంభం కానుందని, ఈ మేరకు నోడల్ అధికారి ఎం శ్రీనివాసులు ఐపీఎస్ బాధిత రైతులందరూ హాజరుకావాల్సిందిగా సూచించారని రైతుల పక్షాన ఎన్‌హెచ్‌ఆర్‌సీకి పిటిషన్ దాఖలు చేసిన న్యాయవాది రామారావు ఇమ్మనేని తెలిపారు. ఈ సందర్భంగా రైతులపై బనాయించిన అక్రమ కేసులు, చేతులకు బేడీలు వేసి తరలించడం, పంచాయతీ అనుమతు ల్లేకుండా ఫ్యాక్టరీ యాజమాన్యం పనులకు పూనుకోవడం, గుట్టుచప్పుడు కాకుండా రాత్రికిరాత్రి ప్రైవేటు సైన్యాన్ని మోహరించడం, బౌన్సర్ల చేత స్థానిక మహిళలపై దాడి చేయడం, దాడిచేసిన బౌన్సర్లపై, వారిని ఉసిగొల్పిన ఫ్యాక్టరీ యాజ మాన్యంపై ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి కేసులు నమోదుకాక పోవడం తదితర అంశాలపై ఎన్‌హెచ్‌ఆర్‌సీకి ఆయా గ్రామాల రైతులు ఫిర్యాదు చేయనున్నారు. పబ్లిక్ హియరింగ్ కోసం తగిన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వా నికి ఇటీవలే ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఆదేశాలు జారీచేసిన విషయం విదితమే.

## జాతీయ పతాకం రూపకల్పనలో సూరయ్యా బద్రుద్దీన్ తయ్యాబ్ కృషి



**హైదరాబాద్ (జనంసాక్షి) :** పింగళి వెంకయ్య రూపొందించిన "భారత జాతీయ కాంగ్రెస్" పతాకం లోని "రాట్నం" బదులుగా అశోకుడి "ధర్మచక్రం' తో రీప్లేస్ చేసి "భారత జాతీయ పతాకం" రూపకల్పనలో సూరయ్యా బద్రుద్దీన్ తయ్యాబ్ (హైదరాబాద్) ప్రధాన పాత్ర వహించారు. అశోక్ "ధర్మచక్రం"తో ఆమె రూపొందించిన పతాకం 1947 జూలై 22న "జాతీయ పతాకం కమిటీ" ఆమోదం పొందింది.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370